

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

27-9-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 238, పేజీలు : 12 వెల : 6.50


**గత 30 రోజుల్లో 85 మంది ప్రపంచ నేతలను కలిశా: మోడీ** 5లో

**అయోధ్య రామమందిరం డిసెంబర్‌లో పూర్తి**

# ఇక గేర్ మార్చి జనంలోకి



## ● వచ్చే రెండు నెలలు జగనన్న సురక్ష, 'వై ఏపి నీడ్స్ జగన్' కార్యక్రమాలు ● మనల్ని ఎదుర్కొనే శక్తి విపక్షాలకు లేదు.. ● టిక్కెట్ రానివారికి ప్రత్యామ్నాయం చూపిస్తాం ● ఎన్నికల్లో ఘనవిజయం మనదే: సిఎం జగన్

**విజయవాడ,సెప్టెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో మనమే ఘన విజయం సాధిస్తామని సిఎం దీమా వ్యక్తం చేసారు.మనం నిరంతరం జనంలో ఉండాలన్నారు.రాష్ట్రంలో వచ్చే రెండు నెలలు జగనన్న సురక్ష కార్యక్రమం, వై ఏపి నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని పార్టీ నుంచి చేపడుతున్నామన్నారు.రాష్ట్రంలో ఇక మనం గేర్ మార్చాల్సి వచ్చిందన్నారు,ఇప్పటి వరకు మనం చేసిన కార్యక్రమాలు ఒక ఎత్తు,ఇకపై చేసే కార్యాక్రమాలు మరొక ఎత్తు అంటూ కీలక వ్యాఖ్యలు చేసారు.

మంగళవారం సాయంత్రం సిఎం జగన్ తన క్యాంపు కార్యాలయంలో వైకాంగ్రెస్ పార్టీ రీజినల్ కో- ఆర్డినేటర్లు, ఎమ్మెల్యేలు,నియోజకవర్గ ఇన్‌చార్జీలు, ఎమ్మెల్సీలతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. గడప గడపకు. జగనన్నకుచెబుదాం. జగనన్న సురక్ష కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష, ఎందుకు ఆంధ్రాకు జగనే (వై ఎపి నీడ్స్ జగన్) పేరుతో ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై నెలరోజుల పాటు ప్రచారంపై చర్చించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఆరునెలలు ఎలా పనిచేసామన్నదే ముఖ్యమైన విషయం అన్నారు. 175కి 175 వైనాట్ అనేదిశలోనే మనంఎన్నికలు రణక్షేత్రంలోకి అడుగు పెడుతున్నామన్నారు. మనంఅనుకుంటున్న లక్ష్యం సాధ్యం (పాజిబుల్) కాబట్టే క్షేత్రస్థాయిలో సానుకూల పరిస్థితులున్నాయన్నారు. గడప.గడప కార్యక్రమంలో మనం ప్రజల దగ్గరకు నేరుగా వెళ్లా డం,వారు అడిగిన కార్యక్రమాలు చేసామన్నారు.మనం చేసిన ఈ పనికి జనంలో అత్యధిక స్పందన వచ్చిందన్నారు. వచ్చే ఎన్నికల్లో మనల్ని ఎదుర్కొనే మద్దతు లేనందుకే ఒంటిరిగా పోటీకి రాకుండా ప్రతిపక్ష పార్టీలు పొత్తులకు వెళ్తున్నాయన్నారు.పార్టీ పట్ల, ప్రభుత్వం పట్ల సానుకూల స్పందన చూసారు.ఇదే ఆత్మవిశ్వాసం,ఇదే ధైర్యం,ఇదు ముందస్తు ప్రణాళికతో అందరు అడుగులు ముందుకు వేయాలని ఆదేశాలు జారీ చేసారు. ప్రజలతో నిరంతరం సంబంధాల నెరుపుతూ ఉండడం ముఖ్యమైన విషయం మన్నారు.

ఆర్గనైజెషన్, ప్లానింగ్, వ్యూహాలు మరొక ముఖ్యమైన అంశం అన్నారు. శాసనసభ నియోజకవర్గాల్లో విబేధాలు లేకుండా మానుకోవాలన్నారు. విబేధాలను పరిష్కరించుకోవాలన్నారు. వచ్చే ఆరు నెలల్లో వీటిపై దృష్టి పెట్టాలని స్పష్టం చేసారు. మనం అంతా ఒక కుటుంబంలో సభ్యులమేఅన్నారు. చాలామందికి టిక్కెట్లు రావొచ్చు, మరి కొంత మందికి ఇవ్వలేకపోవచ్చు అన్నారు. ≫2



# 'ఫాల్కే' వహీదా

## నాటి మేటి నటి వహీదా రెహ్మాన్‌కు దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు

### భారతీయ సినిమాకు అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా అత్యున్నత పురస్కారం

### 'పద్మ భూషణ్' అందుకున్న జాతీయ నటి

### మహిళా బిల్లు ఆమోదించిన తరుణంలో మహిళకు ఫాల్కే అవార్డు విశేషం: కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** ప్రముఖ నటి వహీదారెహ్మాన్ 2021 సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మక దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుకు ఎంపిక అయ్యారు. కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ ఈ విషయాన్ని ప్రకటించారు. భారతీయ సినిమాకు చేసిన విశిష్ట సేవలకు గాను వహీదారెహ్మాన్‌ను ఈ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుకు ఎంపిక చేసినట్లుచెప్పారు. చారిత్రక మహిళా బిల్లును పార్లమెం ≫2

### ఇన్నర్ రింగ్‌రోడ్ కేసు

# లోకేష్‌ను ఎ-14గా చేర్చిన సిఐడి

**విజయవాడ, సెప్టెంబరు 26, ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డులో మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను సిఐడి నిందితునిగా నిర్ధారించింది.ఈ కేసులో ఆయన ప్రమేయాన్ని,అధికార దుర్వినియోగాన్ని ఉటంకిస్తూ సంబంధిత విచారణ పరిధిలో 14వ నిందితుడిగా చేర్చింది.ఇందుకు సంబంధించిన పిటిషన్‌ను సిఐడి కోర్టులో అధికారులు మొమోగా ఫైల్ చేస్తున్నారు.ఈ కేసులో ఇప్పటికే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నిందితునిగా ఉన్నారు.అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో నిబంధనలకు విరుద్ధంగా అప్పటి మంత్రి పి.నారాయణతో కలిసి చంద్రబాబు అవినీతికి పాల్పడ్డారని సిఐడి ఆరోపణ. ఆయనపై పిటి వారెంట్ ఎసిబి కోర్టులో పెండింగ్‌లో ఉంది.ఈ కేసులో నిందితునిగా ఉన్న నారాయణ హైకోర్టు క్వాష్ పిటిషన్ వేసారు.విచారణను అక్టోబరు3కు హైకోర్టు వాయిదా వేసింది.ఈ క్రమంలో ఇన్నర్‌రింగ్‌లో అక్రమాల పరిధిలో విచారణ చేస్తున్నట్లు సిఐడి ప్రకటించారు.ఇప్పుడు ఆయనను నిందితునిగా ఈ కేసులో చేరుస్తూ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ప్రస్తుతం లోకేష్ తన తండ్రి కేసు విషయమై న్యాయవాదులతో ≫2



మంగళవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ముతో ఎంపీలతో కలిసి భేటీ అయిన టిడిపి నేత లోకేష్

### రాష్ట్రపతిని కోరిన టిడిపినేత లోకేష్

### కేశినేని, గల్లా జయదేవ్, మరికొందరు ఎంపీలతో కలిసి రాష్ట్రపతి ముర్ముతో భేటీ అయిన లోకేష్

### అధికారపార్టీకి త్వరలో రిటర్న్ గిఫ్ట్ ఇస్తానని హెచ్చరిక

# ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

**విజయవాడ,సెప్టెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు విజ్ఞప్తి చేసారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ ఎంపీలు కేశినేని శ్రీనివాస్(నాని), గల్లా జయదేవ్, కింజరపు రామ్మోహన్‌నాయుడు, కనకమేడల రవీంద్ర కుమార్‌లతో కలిసి రాష్ట్రపతిని కలిసారు.ఆమెకు ఏపి ప్రభుత్వ విధానాలపై వినతి పత్రం అందజేసారు, స్కిల్ డెవలప్‌మెంట్ కేసుపెట్టి, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుపై ఎపి ప్రభుత్వం వేధింపు చర్యలకు పాల్పడిందన్నారు. ఆయన అరెస్ట్ విషయాన్ని ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు దృష్టికి తీసుకుని వెళ్లారు.

జగన్ పాలన, ప్రతి పక్షాల అణచివేతపై రాష్ట్రపతికి వివరించారు. రాష్ట్రపతితో భేటీ అనంతరం లోకేశ్ మీడియాతో మాట్లాడుతూ 2019 నుంచి ఎపిలో ప్రతిపక్షాలపై జరుగుతున్న అరాచకాలను రాష్ట్రపతికి వివరించామన్నారు. తెలుగుదేశం పార్టీ నేతలపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిన అంశాలను వివరించినట్లు తెలిపారు.మా వద్ద ఉన్న ఆధారాలన్నింటిని రాష్ట్రపతికి అందజేసామన్నారు.సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడితే కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారన్నారు. యువగళం పాదయాత్ర తిరిగి ప్రారంభిస్తానని నిన్న తాను ప్రకటించిన తరువాతనే తనను ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో ఇరికించారన్నారు.ఇన్నర్ రింగ్ రోడ్డు,ఫైబర్‌గ్రిడ్, స్కిల్ డెవలప్‌మెంట్‌తో నాకేంటి సంబంధమన్నారు.ఇన్నర్ రింగ్ రోడ్డు లేకపోయినా కేసు ఎలా పెట్టారో అర్థం కావట్లేదన్నారు.ఢిల్లీలో ప్రతిపక్షపార్టీల నేతలను కలిసి ఎపిలో అరాచకాలపై ≫2

# సిఎం జగన్ పగటి కలలు

## లోకేష్‌ను అడ్డుకుంటే ప్రజలు గోరీ కడతారు

### టిడిపి సీనియర్ నేత అయ్యన్నపాత్రుడు



**అమరావతి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపిలో 40ఏళ్ల నుంచి నాలాంటి వారెందరమో రాజకీయాలుచేస్తున్నామని, మేం ఎపుడూ ప్రభుత్వ విధానాలపై విమర్శలుచేస్తామేకానీ,.. బరితెగించి వ్యక్తిగత ఆరోపణలు చేసింది లేదని టిడిపి సీనియర్ నేత, పొలిట్‌బ్యూరో సభ్యుడు సిహెచ్ అయ్యన్నపాత్రుడు అన్నారు. మంగళవారం ఆయన ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో మీడియాతోమాట్లాడారు. జైలుపక్షి జగన్‌రెడ్డి వచ్చాక రాజకీయాలు మొత్తం దారుణంగా తయారయ్యాయని అన్నారు.. చంద్రబాబుపై ఆయన కుటుంబ సభ్యులపై వ్యక్తిగత విమర్శలుచేయటం తప్ప, వైకాపా చేస్తున్నదేమిటని ప్రశ్నించారు. మంత్రి తన అధికారం ఉపయోగించుకుని డబ్బులు సంపాదించుకోవటం తెలినంతగా కొడాలినానికి ప్రజల గురించి రాష్ట్రం గురించి తెలియదని అన్నారు. సంస్కారం ఉన్న వారెవరూకూడ నానిలా దిగజారి మాట్లాడరు అని అన్నారు. ఎన్టీఆర్ కుటుంబసభ్యుల మోచేతినీళ్లుతాగి నాని బతికాడనే విషయం ≫2



మంగళవారంమీడియాతో మాట్లాడుతున్న టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

## త్వరలో టిడిపి-జనసేన

# యాక్షన్ కమిటీ

### శుక్రవారం నుంచి మళ్లీ లోకేష్ 'యువగళం' పాదయాత్ర

### పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**అమరావతి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి పొలిటికల్ యాక్షన్ కమిటీ మంగళవారం భేటీ అయ్యింది. ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో తొలి సమావేశమైన భవిష్యత్ వ్యూహాలపై చర్చించిందని ఎపి టిడిపి అధ్యక్షుడు అచెన్నాయుడు తెలిపారు. ప్రధానంగా టిడిపి-జనసేన కలిసి ఈ ప్రభుత్వ దుర్మార్గాలు, దుశ్చర్యలపై పోరాడాలనే నిర్ణయానికి వచ్చినట్టు తెలిపారు. ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులు, కక్షసాధింపు విధానాలతోపాటు పాలకుల అవినీతిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించినట్టు తెలిపారు. అలాగే త్వరలో రెండుపార్టీలసభ్యులతో ఉమ్మడి జాయింట్ యాక్షన్ కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయం జరిగినట్టు పేర్కొన్నారు. ఎక్కడా చిన్న ఆధారం లేని కేసులో అన్యాయంగా తమ అధినేత చంద్ర బాబును జైలులో పెట్టిన వైనంపై ప్రజలపక్షాన పోరాడుతూ ప్రశ్నించేవారిపై పెడుతున్న అక్రమ కేసులపై, టిడిపి యువనేత లోకేష్‌పై పెట్టిన ఇన్నర్ రింగ్‌రోడ్ కేసులోని వాస్తవాలను కూడ ప్రజలకు తెలియజేయాలని నిర్ణయించినట్టు తెలిపారు.

ఏకేసు లేదా మరే విషయంలో అయిన దొంగతనం, అవినీతి జరిగినట్టు తేల్చాలంటే కనీసంగా కొన్ని ఆధారాలు ఉంటాయని, స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో అన్యాయంగా ≫2

### చంద్రబాబు 'క్వాష్'పై

# నేడు 'సుప్రీం' విచారణ

**విజయవాడ,సెప్టెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో నిందితునిగా ఉన్న టిడిపి అధినేత చంద్రబాబు నాయుడి క్వాష్ పిటిషన్ భారత అత్యున్నత న్యాయస్థానం నేడు విచారిస్తుంది.చంద్రబాబు తరపు న్యాయవాదులు దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్‌పీ)ని బుధవారం విచారించడానికి అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నిర్ణయం తీసుకున్నారు. ఎస్ఎల్‌పీని వాస్తవానికి నిన్న మెన్షన్ చేసేందుకు అనుమతినివ్వాలని సుప్రీం కోర్టును చంద్రబాబు న్యాయమూర్తి ≫2

### ఎసిబి కోర్టు విచారణ

# నేటికి వాయిదా

**విజయవాడ,సెప్టెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బెయిల్,కస్టడీ పిటిషన్లపై విచారణకు విజయవాడ ఎసిబి కోర్టు బుధవారానికి వాయిదా వేసింది.ఈ కేసును ఇప్పటి వరకు విచారిస్తున్న న్యాయవాది ఒక రోజు సెలవుపై వెళ్లారు. దాంతో ఆమె స్థానంలో మె ట్రోపాలిటన్ సెషన్స్‌కోర్టు న్యాయమూర్తి ఇన్‌చార్జ్ బాధ్యతలు తీసుకున్నారు.మంగళవారం ఈ కేసు విచారణకు వచ్చిన సందర్భంలో ఇన్‌చార్జ్ జడ్జి రేపటికి వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. బెయిల్ పిటిషన్‌పై ఈ రోజు తమవాదనలనువినాలని బాబు తరపు ≫2

# సంక్షేమమే సర్కార్ లక్ష్యం

### గ్రామీణ పాలనలోనూ అద్భుతమైన మార్పులు

### జగనన్న ఆరోగ్య సురక్ష వినూత్న పథకం

### అసెంబ్లీలో జవాబిచ్చిన వివిధ శాఖల మంత్రులు



**విజయవాడ,సెప్టెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** సచివాలయ వ్యవస్థతో గ్రామీణ పరిపాలనలో అద్భుతమైన మార్పులు తీసుకుని వచ్చినట్లు ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు స్పష్టం చేస్తే,దూపదీప నైవేద్యాల స్కీమ్‌కు ఎప్పటికప్పుడు నిధులు విడుదల చేస్తున్నామని మరో ఉపముఖ్య మంత్రి కొట్టు సత్యనారాయణ, వైద్య ఆరోగ్య రంగంలో ఆరోగ్యశ్రీ విప్లవాత్మక చర్యని,జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి దీర్ఘకాల వ్యాధి గ్రస్తులను గుర్తించి ప్రత్యేక ఆరోగ్యశిబిరాల అందిస్తున్నామని వైద్యఆరోగ్యశాఖా మంత్రి విడదల రజని తెలిపారు. అసెంబ్లీ సమావేశాలు నాలుగవ రోజు ప్రారంభమయ్యాయి.ఉదయం తొమ్మిది గంటలకు స్పీకర్ తమ్మినేని సీతారామ్ సభ ప్రారంభం కాగానే ప్రశ్నోత్తరాలకు అనుమతించారు.విపక్ష సభ్యులు సమావేశంలో లేనప్పటికి,సభలో అధికార పార్టీ సభ్యులు నిష్కర్షగా, నిర్మోహమాటంగా అడిగారు. ప్రశ్నోత్తరాల సమయంలో ఆయా మంత్రులు వివరణఇస్తూ పలుచలోక్తులు విసిరారు. ముఖ్యంగా ఆయన తామంతా ప్రసాదం భక్తులమంటూ ఒక సందర్భంలో చేసిన వ్యాఖ్య సభలో నవ్వులు పూయించింది.

సభలో టిడిపి ఎంఎల్ఎల ప్రశ్నలకు సంబంధించి చర్చకు వచ్చినప్పుడు వారు సభలో లేనందున వాటిని వాయిదా వేస్తున్నట్లు స్పీకరు తమ్మినేని సీతారామ్ తెలిపారు. దేవాదాయశాఖపై శాసన సభలో ఎంఎల్ఎలు బియ్యపు మధుసూధన్‌రెడ్డి, మల్లాది విష్ణు,బ్రహ్మానాయుడు తదితరులు అడిగిన ప్రశ్నలకు ఆ శాఖను నిర్వహిస్తున్న ఉపముఖ్య మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ హిందు ధర్మం ఒక మతం కాదని,మన జీవనశైలి అని అన్నారు. సనాతన సంప్రదాయాలు,హిందు ధర్మాన్ని భావితరాలకు అందించాలనే మహోన్నత ఆశయంతో పెద్దఎత్తున ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. దేవదాయశాఖ పరిధిలో ఉన్న 23,001 దేవాలయాలు, 1742 ధార్మిక సంస్థలు, 133మఠాలు పవిత్రతను కాపాడేందుకు, ఆస్తులను పరిరక్షించేందుకు సిఎం జగన్ ≫2

# పరిటాల సునీత ఆమరణ దీక్ష భగ్నం 3లో



మంగళవారం ముంబయిలోని ఎండిఎల్ షిప్‌యార్డ్‌ను సందర్శించిన రక్షణ కార్యదర్శి గిరిధర్ అరమనె

# ఇక గేర్ మార్చి జనంలోకి

>> ప్రజల్లో ఎవ్వరి ఇస్తే కొంక్కు అనే ప్రతిపాదికన నిర్ణయాలు తీసుకోవచ్చునన్నారు. టిక్కెట్టు ఇవ్వనంత మాత్రాన,ఆ వ్యక్తి మన మనిషి కాకుండా పోతారా? అని ప్రశ్నించారు. టిక్కెట్టు ఇవ్వనంత మాత్రాన నా వాళ్ళు కాకుండా పోరు అంటూ కీలక వ్యాఖ్యలు సీఎం జగన్ చేసారు. జట్టు ఉంటే, మాడేసుకోవచ్చు అని ఇది వరకే చెప్పానన్నారు. టిక్కెట్టు ఇచ్చే విషయంలో ప్రతి ఒక్కరు నా నిర్ణయాలను పెద్ద మనస్సుతో స్వాగతించాలి అన్నారు. టిక్కెట్టు ఇవ్వని వక్తంలో వారికి మరోకటి ఇస్తామన్నారు. లీడర్ మీద, పార్టీ మీద నమ్మకం ఉంచాలన్నారు. సర్వేలు కూడా తుది దశలోకి వస్తున్నాయన్నారు. చివరి దశ సర్వేలు కూడా జరుగుతుంటాయి. ఎంత ఎక్కువ ప్రజల్లో ఉంటే, అంత మంచి ఫలితాలు మీ వద్ద వస్తాయన్నారు.. అందుకనే ప్రజల్లో మమేకమయ్యేలా ఉండాలని సూచించానన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం, వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని పార్టీ నుంచి చేపడుతున్నామన్నారు. వచ్చే రెండు కార్యక్రమాలు చేపడతామన్నారు. గతంలో చేసిన జగనన్న సురక్ష కార్యక్రమం వల్ల చాలా పాజిటివ్ వచ్చిందన్నారు. దాదాపు 98 లక్ష సర్టిఫికెట్లు ఇచ్చామన్నారు. అర్హులైనవారికి అవసర మైన ధ్రువ పత్రాలను జారీ చేసామన్నారు. దీని లానే ఆరోగ్య సురక్షను చేపడుతున్నాం అన్నారు. ఆరోగ్యపరంగా ప్రతి ఇంటిని జల్లెడపడతామన్నారు. ఉచితంగా మందులు, పరీక్షలు చేస్తామన్నారు. గుర్తించిన వారికి చేయూతనిచ్చి వారికి మెరుగైన చికిత్సలు అందిస్తామన్నారు. నయం అయ్యేంత వరకు విలేజ్ క్లినిక్, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌తో వారికిచేయూతనిస్తామన్నారు. ఇందులో ప్రజాప్రతినిధులను, పార్టీ శ్రేణులను మమేకం చేస్తామన్నారు, మొత్తం 5 దశల్లో జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతుందన్నారు. మొదటి దశలో వాలంటీర్లు, గృహ సారథులు ప్రతి ఇంటికీ వెళ్లి ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురించి వివరిస్తారు. రెండో దశలో ఎఎన్ఎంలు, సీహెచ్‌వోలు, ఆశా వర్కర్లు ప్రతి ఇంటికి వెళ్లి పరీక్షలు చేయడానికి వెళ్తారు. ఆరోగ్యశ్రీపైన అవగాహన కల్పిస్తారన్నారు. మూడో దశలో వాలంటీర్లు, గృహ సారథులు, ప్రజా ప్రతినిధులు క్యాంపు ఏర్పాట్లు, తేదీ, వివరాలు తెలియ చేస్తారన్నారు. నాలుగో దశలో క్యాంపులను ఏర్పాటు చేస్తారు. ఐదో దశలో అనారోగ్యంతో ఉన్న వారిని గుర్తించి వారికి నయం అయ్యేంత వరకు చేయూత నిస్తారని వివరించారు. ఏఎన్ఎం/సిహెచ్‌ఓలు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న నేపథ్యంలో అవసరమైన శిక్షణను, ప్రచార సామాగ్రిని టెస్టింగ్ కిట్లను, ఔషధాలను, అవసరమైన ఇతర సామాగ్రిని ముందుగానే వారికి అందజేయాలని సూచించారు. ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించే సమయంలో సాధారణ వ్యాధులతో పాటు దీర్ఘకాలిక వ్యాధులు, గర్భిణిలు, బాలింతలు తగిన బరువులేని పిల్లలు, క్షయ, కుష్టు సంక్రమించని, సంక్రమించే వ్యాధులతో బాధపడేవారిపై ప్రత్యేక దృష్టి సారించేలా చూడాలన్నారు. ప్రత్యేకించి గిరిజన ప్రాంతాల్లో సికిల్‌సెల్ అనీమియా, మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పట్టణ ప్రాంతాల్లోని మురికివాడ ప్రజలకు పూర్తిస్థాయిలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి అన్నారు. వారిలో ఎటువంటి ఆరోగ్య సమస్యలున్నా వెంటనే తగిన వైద్యసేవలు అందజేయాలని ఆదేశించారు.



మంగళవారం సూరత్‌లోని స్వామి నారాయణ్ గురుకుల్‌లో పుణ్య స్నానాలు ఆచరిస్తున్న సాధువులు

## నేటికి వాయిదా

>> న్యాయవాదులు జడ్జిని అభ్యర్థించారు. బెయిల్ విషయంలో విచారణలో తాత్సర్యంపై వారు ఆందోళన వ్యక్తం చేసారు. రిమాండ్‌లో ఉన్న చంద్రబాబు ఆరోగ్యపరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకోవాలని చంద్రబాబు న్యాయవాదులు ఎసిబి కోర్టు న్యాయమూర్తిని కోరారు. ఒక్క రోజు వాదనలు విని ఉత్తర్వులు ఇవ్వడం కష్టమని ఎసిబి కోర్టు జడ్జి అభిప్రాయపడ్డారు. బుధవారం నుంచి తాను సెలవులపై వెళ్తున్నట్లు తెలిపారు. బుధవారం రెగ్యులర్ కోర్టులో వాదనలు వినిపించాలని ఏసీబీ కోర్టు ఇన్‌ఛార్జ్ జడ్జి సూచించారు. సిఐడి చంద్రబాబును మరో ఐదు రోజులకు కస్టడీ కోరుతూ వేసిన పిటిషన్‌పై నిర్ణయం కూడా బుధవారం తీసుకుంటారు. ఇన్నర్ రింగ్‌రోడ్డు, ఫైబర్‌నెట్ స్కామ్‌పై సిఐడి పీటీ వారెంట్లపై పిటిషన్లను ఎసిబి కోర్టులో దాఖలు చేసింది. వీటిపై విచారణ రేపు జరిగే అవకాశం ఉంది. సోమవారం బెయిల్ పిటిషన్ విషయంలో ఎసిబి కోర్టు న్యాయమూర్తి చంద్రబాబు న్యాయవాదులకు ఒక స్పష్టతను ఇచ్చారు. కస్టడీ పిటిషన్ విచారణ తర్వాత మాత్రమే తాను బెయిల్ పిటిషన్ విచారిస్తామని, ఈరెండు పిటిషన్లను మంగళవారానికి వాయిదా వేస్తున్నామని వివరించారు. బెయిల్‌పై పలు పిటిషన్లు దాఖలు చేసిన అంశంపై ఏసీబీ కోర్టు న్యాయమూర్తి తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. నేడు కొందరు న్యాయవాదులు చంద్రబాబు బెయిల్‌పై పిటిషన్లు వేసినట్లు సమాచారం. ఈ క్రమంలో బెయిల్, కస్టడీ పిటిషన్లపై నిర్ణయాన్ని ఇన్‌ఛార్జ్ న్యాయమూర్తి వాయిదా ఒక రోజు వాయిదా వేసారు.

## పగటి కలలు

>> తెలుగువారందరికీ తెలుసు అని అన్నారు. దివంగత హరికృష్ణకు టీడు అందించి ఆయన ఆశీర్వాదంతో చంద్రబాబు దయతో నాని ఇప్పుడు ఈస్థితిలో ఉన్నారని అన్నారు. నాని లాంటి వ్యక్తిని తరిమేసి మంచి వ్యక్తిని ఎన్నుకోవాలని గుడివాడ నియోజకవర్గవాసులను కోరుతున్నానని అన్నారు. ప్రజాస్వామ్యంలోఎవరైనా మాట్లాడుకోవచ్చుని, కానీ నాని నువ్వు నోరు అదుపులో పెట్టుకోకుండా మాట్లాడితే మహిళలు చెప్పులతో కొట్టే రోజు వస్తుందన్నారు. వచ్చేవారం నుంచి లోకేష్ పాదయాత్ర ప్రారంభిస్తున్నట్లు చెప్పి, అనుమతులకు దరఖాస్తు చేస్తే, వెంటనే రాజమహేంద్రవరం వంతెన మరమ్మతులు గుర్తొస్తాయన్నారు.. యువగళం పాదయాత్ర రాజమహేంద్రవరం వంతెనపై నుంచివెళ్లకూడదని అలాచేస్తారా? అని ప్రశ్నించారు. లోకేష్ దెబ్బకు ఎందుకు భయపడుతున్నారని అన్నారు. ఇలాంటి పిచ్చిపనులు మానుకోకుంటే ప్రజలు మీకు శాశ్వతంగా గోరీ కడతారని తెలుసుకోవాలన్నారు. ప్రజల కోసం ప్రజామద్దతుతో జరిగే యువగళంను ఆపితే ఈ ప్రభుత్వం తన గొయ్యి తానుతవ్వుకున్నట్టే ..అని అయ్యన్న పాత్రుడు పేర్కొన్నారు.

## 'ఫాల్కే' వహీదా

>> టులో ఆమోదించిన తరుణంలోనే ఫాల్కే అవార్డుకు వహీదా రెహమాన్ ఎంపిక కావడం గర్వ కారణమని ఒక ట్వీట్‌లో అభినందనలు తెలిపారు. మహిళాశక్తికీ దాదాసాహెబ్ ఫాల్కే లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు ప్రకటించడం చాలా సంతోషంగా ఉంది. భారతీయ సినిమాకు ఆమె చేసిన సేవలకు గుర్తింపుగా ఈఅవార్డులభించింది. ప్యాసా, కాగజ్‌కాఫూల్, చాందినీ కా చాంద్, సాహెబ్ బీబీ ఔర్ గులామ్, గైడ్, ఖామోష్ వంటి పలు హిందీ చిత్రాలు చేశారు. అయిదు దశాబ్దాల నట చరిత్రలో ఎన్నో గొప్ప పాత్రలు చేశారు. ఆమె నటించిన రేష్మా ఔర్ షెర చిత్రానికి జాతీయ ఉత్తమ చిత్రం అవార్డు వచ్చింది. పద్మశ్రీ, పద్మభూషణ్ అవార్డులు ఆమెను వరించాయి. కఠోర పరిశ్రమ, వృత్తి నిబద్ధతతో భారతీయ మహిళా శక్తిని వహీదా చాటు కున్నారు. నారీ శక్తి వందన్ బిల్లును పార్లమెంటు ఆమోదించిన తరుణంలోనే ఆమెకు జీవిత సాఫల్య పురస్కారం రావడం అందరూ గర్వించదగిన విషయం. సినిమాలు, ఫొటోగ్రఫీ, సమాజసేవ వంటిరంగాలలోనూ వహీదా తమ ప్రతిభను, సేవా భావాన్ని చాటుకున్నారు. భారతీయ చలన చిత్ర పరిశ్రమకు వీరు ప్రకృష్ణ సేవలను అందించారు. మహిళా రెహ్మాన్‌ను మనస్పూర్తిగా అభినందనలను తెలియచేసుకుంటున్నాను అని అనురాగ్ ఠాకూర్ తన ట్వీట్‌లో తెలిపారు. వహీదా రెహ్మాన్‌కు ఈ ఏడాది చివర్లో దాదాసాహెబ్ ఫాల్కే జీవిత సాఫల్య పురస్కారాన్ని ప్రదానం చేయనున్నారు. ఆమెకు ముందు భారత చలనచిత్ర పరిశ్రమ నుంచి ఆశాపరేఖ్ ఈ అవార్డును అందుకున్నారు.

## యాక్షన్ కమిటీ

>> చంద్రబాబును జైలులో పెట్టారన్నారు. ఆధారాలు చూపమంటే విచారించి చెబుతామంటున్నారని, ఇవాళ ఫైబర్ గ్రిడ్ నెట్ ప్రాజెక్టును తెరపైకి తీసుకొచ్చారన్నారు.. దానికి కొనసాగింపుగా ఇన్నర్‌రింగ్‌రోడ్ వ్యవహారంలోతప్పు జరిగిందని అంటున్నారని అన్నారు. నిర్మాణమే జరగని ఇన్నర్ రింగ్‌రోడ్‌లో అవినీతి జరిగిందని చెప్పటం ఈ పరిశీలనకు ప్రభుత్వానికే చెల్లిందన్నారు. ఈ విధంగా ప్రభుత్వం కక్షసాధింపులే ధ్యేయంగా రోజుకొకటి తెరపైకి తెస్తున్న అంశాలపై ప్రజల్లోనే తేల్చుకోవాలని టిడిపి పొలిటికల్ యాక్షన్ కమిటీ నిర్ణయం తీసుకుందన్నారు.. అలానే నారా లోకేష్ యువగళం పాదయాత్రను అడ్డుకోవాలని చూస్తున్నారనిఅన్నారు. దీనిపైకూడా సమావేశంలో చర్చించామని, చంద్రబాబు అక్రమ అరెస్టుతో నిలిచిపోయిన పాదయాత్రను తిరిగి శుక్రవారం రాత్రి 8.15 గంటలనుంచి రాజోలు నుంచే ప్రారంభించాలని లోకేష్‌తోపాటు తామంతా ఉమ్మడిగా నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. పాదయాత్ర కొనసాగింపునకు అన్ని అనుమతులు తీసుకున్నామని తెలిపారు. ఇవన్నీ ఒకఎత్తయితే, మమ్మల్ని జైలులో పెట్టిన ఈ ప్రభుత్వం మరోపక్క ఓటర్ల జాబితాలో అవకతవకలు, దొంగ ఓట్లు చేర్చటంపై దృష్టిసారించి అనుకున్న పనిని పక్కా ప్రణాళికతో చేసుకుంటూ పోతోందన్నారు. ఓటరు జాబితాను పరిశీలించి తొలగించిన అర్హుల ఓట్లు తిరిగి చేర్పించటంపై దృష్టిపెట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు అధికారుల దృష్టికి సమస్యలు తీసుకెళ్లి అవి పరిష్కారమయ్యేలా చూస్తామన్నారు.. ప్రభుత్వం నుంచి ప్రతిఘటనవ వస్తే ఈ వ్యవహారంపై కూడ పోరాడతామన్నారు.

## కాపాడండి

>> వివరించామన్నారు. రోజుకో వదంతి, రోజుకో కేసుతో వేధిస్తున్నారన్నారు. తప్పకుండా రిటర్న్‌గిఫ్ట్ ఇచ్చే బాధ్యతను తీసుకుంటానన్నారు. జగన్ ప్రభుత్వం దొంగ కేసులు పెట్టి మమ్మల్ని వేధిస్తోందన్నారు. కేసులకు సంబంధించి ప్రభుత్వం వద్ద ఎలాంటి ఆధారాలు లేవన్నారు. కేసు పెట్టాక ఆధారాలు ఇవ్వాలని సీఐడీ అధికారులను కోరుతున్నారు. చంద్రబాబుపై కక్ష సాధించడానికి తప్పింది ఆయనపై పెట్టిన ఒక్క కేసులోను చంద్రబాబు పాత్రలేదన్నారు. తనకు, తన కుటుంబ సభ్యులకు పైసా రాలేదన్నారు. ఆయా కంపెనీల వద్ద ఒక కప్పు టీ కూడా తాగలేదన్నారు.

## చేర్చిన సిఐడి

>>సమాలోచనలు చేస్తూ ఢిల్లీలో ఉన్నారు. లోకేష్ తాను వారం రోజుల తరువాత ఆపేసిన యువగళం పాదయాత్రను ప్రారంభిస్తానని ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఆయనపై ఇన్నర్ రింగ్‌రోడ్డు అక్రమాల వ్యవహారంలో నిందితునిగా చేరుస్తూ కోర్టులో పిటిషన్ నమోదు చేసింది. ఈ అంశంపై ఎపి హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేసేందుకు లోకేష్ తరపు న్యాయవాదులు ప్రయత్నిస్తున్నారు.

### SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:26/09/23

DAY - SINGAM SERIES Dr No:206
1st Prize Rs.100000/- 923418
2nd Prize Rs.7000/- 88391
3rd Prize Rs.3500/-
01598 12584 13448 26383 32745
38320 57258 64608 74276 85278
4th Prize Rs.200/-
2585 2866 3648 4309 6279 6721 6939
7294 8253 9380
5th Prize Rs.100/-
0744 1918 2191 4219 4483 4808 4840
4915 5222 7422
6th Prize Rs.50/-
0076 1469 3095 4025 5328 6964 8713
0294 1530 3105 4067 5499 7038 8894
0356 1646 3113 4074 5571 7729 8959
0413 1875 3196 4256 5729 7770 9106
0693 2030 3203 4272 5761 7785 9298
0704 2251 3214 4436 5952 7873 9536
0733 2253 3225 4699 6062 7989 9572
0763 2349 3284 4747 6083 8030 9575
0854 2473 3313 4827 6233 8133 9595
0894 2484 3335 4905 6262 8193 9708
0961 2701 3387 4944 6348 8302
1089 2847 3411 4949 6473 8471
1168 2868 3620 5039 6783 8505
1265 2931 3632 5063 6784 8526
1276 3074 3912 5095 6875 8642

DAY - KUIL SERIES Dr No:206
1st Prize Rs.100000/- 829240
2nd Prize Rs.7000/- 24018
3rd Prize Rs.3500/-
16803 21893 42721 54498 56021
60807 67208 77426 83200 95796
4th Prize Rs.200/-
0040 1311 1318 1751 2230 2533 3393
5758 6011 6338
5th Prize Rs.100/-
0519 0773 1508 2625 6373 6697 6985
7627 8512 8583
6th Prize Rs.50/-
0130 1471 3243 5443 6933 8011 9416
0324 1557 3308 5471 6951 8042 9430
0373 1802 3435 5636 7074 8129 9450
0388 1975 3480 5690 7114 8511 9545
0430 2064 3690 5751 7181 8532 9625
0435 2080 3791 6053 7205 8688 9628
0483 2183 3819 6063 7235 8769 9735
0486 2194 3869 6079 7254 8797 9838
0524 2408 4085 6193 7267 8874 9858
0596 2413 4141 6212 7612 9023 9954
0602 2874 4243 6245 7700 9130
0955 2917 5192 6470 7777 9163
1297 2923 5233 6610 7791 9317
1347 3005 5344 6704 7838 9344
1373 3036 5421 6862 7956 9375

### ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:26/09/23

DAY - ROSA SERIES Dr No:206
1st Prize Rs.100000/- 557583
2nd Prize Rs.7000/- 00427
3rd Prize Rs.3500/-
03111 03942 25985 48240 49466
49846 63147 72301 88007 95604
4th Prize Rs.200/-
0044 0406 1111 3251 3882 5047 5787
6683 6978 7175
5th Prize Rs.100/-
1214 2822 3054 4413 6983 8500 9107
9182 9229 9747
6th Prize Rs.50/-
0035 0688 2601 4128 5851 7008 8548
0038 0722 2703 4194 5889 7147 8571
0057 0861 2746 4201 6076 7215 8914
0130 1125 2867 4209 6173 7260 8933
0174 1223 2897 4331 6293 7420 8999
0182 1434 3120 4402 6348 7426 9093
0191 1442 3158 4547 6403 7468 9460
0275 1605 3289 4835 6419 7686 9575
0355 1635 3506 4957 6528 7779 9780
0429 1706 3859 5092 6535 8043 9806
0563 1891 3887 5150 6580 8113
0574 2085 3941 5212 6764 8128
0578 2203 4002 5284 6863 8153
0615 2223 4046 5695 6881 8355
0661 2288 4079 5696 6966 8409

DAY - DEAR SERIES Dr No:206
1st Prize Rs.100000/- 483834
2nd Prize Rs.7000/- 22619
3rd Prize Rs.3500/-
11217 16083 24864 34374 61659
63951 67811 76341 78051 81939
4th Prize Rs.200/-
0595 0759 2238 3092 3940 5491 7389
7527 7661 7998
5th Prize Rs.100/-
3376 3444 3604 4025 5630 5965 6431
7161 7881 9125
6th Prize Rs.50/-
0036 1155 2664 4362 5356 6593 7904
0149 1495 2685 4478 5365 6596 8193
0153 1799 2697 4520 5372 6606 8877
0279 1843 2830 4527 5439 6639 9048
0289 1975 2909 4563 5502 6851 9089
0499 2065 3094 4614 5549 6892 9406
0581 2066 3166 4636 5732 6933 9567
0618 2174 3267 4718 5748 6956 9661
0636 2219 3290 4849 5827 7008 9879
0704 2253 3327 4929 5830 7058 9896
0847 2254 3703 4991 5890 7088
0848 2423 3832 5138 5977 7131
0982 2513 3933 5149 6004 7375
0992 2534 3974 5166 6054 7689
1150 2554 4177 5320 6217 7748

### THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:26/09/23

DAY - THANGAM SERIES Dr No:206
1st Prize Rs.100000/- 923100
2nd Prize Rs.7000/- 94883
3rd Prize Rs.3500/-
03985 04006 09543 13617 14020
17768 41407 45098 76809 82257
4th Prize Rs.200/-
0306 0394 0904 1063 1721 2353 5511
7403 7480 9796
5th Prize Rs.100/-
0005 1180 3589 3702 4110 6065 7604
7676 8544 9896
6th Prize Rs.50/-
0084 0982 2143 3539 4485 6779 8981
0138 1067 2151 3662 4597 6884 9096
0197 1174 2291 3693 5000 7083 9195
0247 1284 2514 3877 5172 7247 9204
0353 1293 2640 3885 5457 7852 9242
0494 1299 2663 3928 5665 7890 9427
0608 1365 2791 4095 6151 8058 9666
0613 1396 2814 4096 6174 8280 9692
0622 1416 3023 4115 6178 8297 9854
0641 1512 3168 4117 6246 8307 9929
0711 1573 3237 4137 6282 8474
0814 1634 3362 4241 6411 8673
0850 1933 3374 4282 6529 8685
0930 1992 3496 4306 6630 8884
0933 2102 3510 4382 6639 8947

DAY - VAIRAM SERIES Dr No:65
1st Prize Rs.50000/- 139294
2nd Prize Rs.7000/- 51048
3rd Prize Rs.3500/-
10405 20764 60415 64834 66693
68196 81106 82713 84828 90470
4th Prize Rs.200/-
0381 0497 0664 3268 3715 3756 5467
7700 8101 9858
5th Prize Rs.100/-
2750 3794 4223 4790 5221 6305 7341
8050 9372 9419
6th Prize Rs.50/-
0011 2328 3558 4324 5596 7752 8945
0223 2349 3601 4458 5697 7762 8976
0249 2403 3666 4521 5812 7987 9148
1045 2597 3742 4553 6104 8041 9210
1210 2619 3792 4691 6152 8090 9228
1285 2641 3838 4906 6198 8122 9477
1397 2801 3872 4943 6504 8134 9491
1442 2876 3878 4997 6692 8198 9513
1604 2933 3899 5030 6935 8413 9778
1613 3150 3912 5222 7051 8415 9891
1698 3152 3973 5364 7057 8545
1770 3170 3990 5388 7080 8609
1831 3307 4294 5480 7093 8617
1889 3373 4295 5499 7337 8791
2046 3459 4322 5518 7439 8836

### NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:26/09/23

DAY - NALLANERAM SERIES Dr No:206
1st Prize Rs.50000/- 837238
2nd Prize Rs.7000/- 78362
3rd Prize Rs.3500/-
08270 26361 37679 39488 39869
61487 70401 86814 87849 95218
4th Prize Rs.200/-
2160 3405 7370 7530 8710 9526 9762
9801 9923 9924
5th Prize Rs.100/-
1268 1579 4062 4853 5378 7281 8131
8245 8492 9932
6th Prize Rs.50/-
0195 1424 3358 4607 6069 7486 8726
0205 1453 3372 4830 6124 7563 8891
0267 1468 3522 4859 6240 7675 8949
0426 1758 3609 5245 6252 7777 9321
0560 1856 3759 5344 6393 7815 9328
0586 1877 3783 5349 6436 7921 9399
0759 2308 3828 5366 6611 8006 9431
0947 2394 3937 5464 6629 8185 9816
0999 2415 3952 5519 6991 8230 9908
1014 2558 4146 5644 7123 8265 9977
1178 2983 4149 5775 7195 8447
1258 3037 4164 5817 7256 8455
1278 3132 4271 5932 7312 8486
1331 3318 4343 5982 7473 8668
1381 3344 4438 5991 7484 8669

DAY - MANI SERIES Dr No:65
1st Prize Rs.50000/- 685775
2nd Prize Rs.7000/- 34913
3rd Prize Rs.3500/-
14686 26217 32378 41819 42259
42944 53595 54620 66840 75460
4th Prize Rs.200/-
0030 2720 3112 5282 5629 5720 6019
7800 9199 9627
5th Prize Rs.100/-
0246 0796 5047 6051 7376 7401 7649
7965 9405 9871
6th Prize Rs.50/-
0040 1479 2194 3482 5184 6433 8085
0139 1611 2200 3791 5246 6515 8496
0181 1632 2316 3831 5427 6564 8498
0207 1697 2325 3856 5450 6779 8579
0211 1714 2365 3862 5539 6787 8702
0262 1723 2367 4054 5541 7102 9192
0424 1768 2374 4215 5696 7134 9711
0435 1814 2625 4217 5718 7464 9865
0691 1815 2637 4342 5742 7478 9932
0802 1923 2717 4460 5852 7578 9983
0846 1997 2757 4485 6150 7605
0863 2022 2851 4502 6164 7717
0886 2038 3139 4906 6264 7932
1260 2112 3389 4970 6329 8043
1290 2182 3470 5001 6342 8045

### KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:26/09/23

DAY - KUMARAN SERIES Dr No:206
1st Prize Rs.50000/- 172701
2nd Prize Rs.7000/- 66665
3rd Prize Rs.3500/-
16025 20529 40008 67025 71454
72498 83630 86691 89715 98161
4th Prize Rs.200/-
2346 2406 3573 4760 4926 5979 6224
8530 8689 9587
5th Prize Rs.100/-
1807 1864 2169 3343 4670 5278 7669
8072 8273 9762
6th Prize Rs.50/-
0081 1620 3807 5018 6098 7161 9259
0139 1978 3837 5022 6173 7315 9364
0192 2000 3925 5060 6185 7472 9381
0389 2299 3972 5221 6240 7481 9426
0609 2348 4169 5551 6474 7651 9498
0693 2424 4273 5560 6593 7677 9536
0750 2459 4326 5613 6605 7892 9542
0819 2473 4347 5631 6682 7900 9593
0884 2839 4451 5659 6734 8003 9701
0887 2854 4566 5834 6866 8024 9766
0890 3301 4642 5907 6954 8203
1047 3433 4647 5981 7029 8205
1418 3541 4888 6004 7086 8473
1468 3633 4940 6038 7119 8498
1474 3763 4964 6061 7151 8592

DAY - VISHNU SERIES Dr No:206
1st Prize Rs.50000/- 758632
2nd Prize Rs.7000/- 38720
3rd Prize Rs.3500/-
01927 17401 22873 28726 28927
65232 69798 71953 80900 99009
4th Prize Rs.200/-
2270 4316 4321 5091 5488 7333 9357
9406 9473 9741
5th Prize Rs.100/-
0138 0831 1284 3763 4214 4353 5278
7343 7469 8411
6th Prize Rs.50/-
0029 1627 3189 4780 6909 7952 9296
0045 2122 3220 4958 7021 8211 9301
0174 2352 3287 5023 7022 8264 9377
0334 2505 3800 5071 7073 8301 9487
0344 2523 3988 5186 7154 8410 9554
0359 2531 4252 5258 7159 8480 9634
0482 2617 4267 5308 7161 8545 9737
0491 2702 4277 5703 7254 8594 9814
0543 2722 4288 5728 7310 8608 9818
0796 2834 4363 5861 7525 8752 9903
0856 3016 4373 6101 7678 8775
0892 3019 4516 6176 7742 8786
1019 3025 4530 6516 7836 8889
1344 3088 4714 6618 7859 8925
1573 3159 4767 6717 7897 9096

### SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:26/09/23

SWARNALAXMI SERIES Dr No:206
1st Prize Rs.50000/- 564203
2nd Prize Rs.7000/- 97206
3rd Prize Rs.3500/-
18627 29511 31632 42646 53637
64804 75446 75736 86386 86945
4th Prize Rs.200/-
0338 3313 5447 6131 6607 6881 8252
9064 9338 9807
5th Prize Rs.100/-
0628 1164 2644 3889 5243 5375 6149
6277 6508 7930
6th Prize Rs.50/-
0008 1299 2782 4505 5848 7198 9247
0064 1498 3102 4528 5961 7400 9323
0065 1597 3182 4547 5979 7592 9380
0099 1624 3184 4655 5993 7748 9428
0146 1704 3188 4716 6092 7802 9433
0169 1725 3233 4817 6279 8005 9599
0196 1911 3238 4854 6338 8076 9622
0204 2024 3468 4919 6369 8166 9802
0349 2039 4086 5018 6373 8282 9924
0566 2096 4119 5175 6535 8501 9972
0765 2351 4207 5216 6575 8579
0844 2354 4246 5502 6617 8829
0995 2560 4381 5815 6715 8919
1082 2671 4395 5818 6908 8923
1169 2772 4433 5839 7001 9174

DAY - LION SERIES Dr No:65
1st Prize Rs.50000/- 728961
2nd Prize Rs.7000/- 41338
3rd Prize Rs.3500/-
17562 28335 39680 39904 41781
52494 63384 74883 85344 96607
4th Prize Rs.200/-
0744 0931 1015 1171 2858 3890 4119
4862 6334 9280
5th Prize Rs.100/-
1068 1370 1966 3119 5622 5814 7378
7519 8166 8403
6th Prize Rs.50/-
0102 1618 3071 4740 6382 7859 9232
0214 1705 3114 4776 6399 8278 9335
0336 1750 3158 4903 6510 8308 9554
0425 1783 3223 5011 6609 8364 9571
0563 1897 3381 5047 6626 8457 9768
0615 1901 3473 5102 6865 8546 9862
0756 2322 3601 5318 6886 8556 9902
0832 2362 3681 5348 7035 8583 9915
0947 2405 3819 5388 7066 8649 9960
1008 2435 4131 5673 7196 8766 9975
1173 2444 4148 5782 7210 8874
1267 2485 4330 5894 7271 8920
1369 2512 4443 6195 7402 9059
1471 2673 4671 6232 7484 9107
1484 2929 4716 6271 7659 9180

# చంద్రబాబు 'క్వాష్'పై నేడు 'సుప్రీం' విచారణ

>>సిద్దార్థ్ లూథ్రా అభ్య ర్థించారు. చంద్రబాబుపై ఎపి ప్రభుత్వ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని సిజెఐ దృష్టికి తీసుకుని వెళ్లారు. ఎన్ని రోజుల నుంచి కస్టడీలో ఉన్నారని సిజెఐ చంద్రబాబు న్యాయవాదిని ప్రశ్నించారు. ఈ నెల 8న ఆయనను అరెస్ట్ చేసారని లూథ్రా ఆయనకు తెలిపారు. అయితే కేసును రేపు మెన్షన్ చేయాలని సిజెఐ ఆయనకు సూచించారు. మంగళవారం సుప్రీం కోర్టులో చంద్రబాబు కేసు మెన్షన్ కాకపోవడంతో తొలుత సందిగ్దత నెలకుంది. దాంతో సిజెఐ దృష్టికి చంద్రబాబు క్వాష్ పిటిషన్‌కు మెన్షన్ మెమోను దాఖలు చేసినట్లు వివరించారు. కేసు విచారణ అత్యవసరంగా చేయాలని కోరారు. వారి అభ్యర్థన మేరకు బుధవారం కేసు విచారణకు సిజెఐ అంగీకరించారు. ఈ పిటిషన్ విచారణ ఏ బెంచ్ పరిధిలోకి వస్తుందో ఈ సాయంత్రానికి వెల్లడి అయ్యే అవకాశం ఉంది. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఏ కింద గవర్నర్ నుంచి ముందస్తు అనుమతి తీసుకోకుండా స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తనపై నమోదు చేసిన కేసును కొట్టేయాలంటూ చంద్రబాబు సుప్రీం కోర్టును ఆశ్రయించారు.

# సంక్షేమమే సర్కార్ లక్ష్యం

>> విప్లవాత్మక చర్యలు చేపట్టారని తెలిపారు. రాష్ట్రంలోని 32 ప్రముఖ ఆలయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసామన్నారు. భక్తులకు సౌకర్యాల కోసం అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్ట్ ద్వారా రాష్ట్రంలోని బీసీ,ఎస్సీ,ఎస్టీ, మత్స్యకారుల కాలనీలో రూ.296.20కోట్లుతో 2962 నూతన ఆలయాలకు రెండు దశల్లో నిర్మిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ దేవాలయాల్లో దూపదీప నైవేద్యాలకు ప్రభుత్వం నిధులను అందిస్తోందన్నారు. ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజనీ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీలో 600ల క్యాన్సర్ ప్రోసీజర్లులో రూ.600కోట్లుకుపైగా నిధులు వ్యయం చేస్తున్నట్లు తెలిపారు. ఎంఎల్‌ఎలు కాపు చంద్రారెడ్డి, డాక్టర్ మొండితోక జగన్మోహనరావులు మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వాస్పత్రుల పరిధిలోనే ప్లాస్టిక్ సర్జరీ సదుపాయాలున్నాయన్నారు. విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో బైపాస్ సర్జరీలు జరుగుతున్నాయన్నారు. అందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రులపై విశేష ప్రచారం జరగాలన్నారు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో ముఖ్యంగా అనంతపురం జిల్లాకు సమీపంలో 10కిలో మీటర్లులో బళ్లారిలోని ఆస్పత్రులకు ఆరోగ్యశ్రీ వర్తింపచేయాలని,108 సర్వీసులను అక్కడి ఆస్పత్రులకు అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. ఆ దిశలో స్పందిస్తామని మంత్రి విడుదల రజనీ తెలిపారు. ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థతో ప్రభుత్వ సేవలు అన్ని ప్రజల వద్దకే అందిస్తున్నామన్నారు. సచివాలయల్లో ఎప్పటి కప్పుడు ఉద్యోగాల భర్తీ చేస్తున్నామన్నారు. అర్హతే ప్రామాణికంగా పథకాలు అందిస్తున్నామన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఎంతో మేలు జరుగుతుంది, గతంలో ఒక్కో సర్టిఫికెట్ కోసం ఒక్కో ఆఫీస్‌కు తిరగాల్సి వచ్చేదన్నారు. ఇప్పుడు జగనన్న సురక్షతో ఒకే చోట అన్ని సరిఫికెట్లు అందిస్తున్నాం. పేదలకు డిబిటి ద్వారా ఖాతాల్లో నేరుగా నగదు జమ చేస్తున్నామన్నారు, ఇచ్చిన హామీలన్ని సిఎం జగన్ అమలు చేసారన్నారు. అవినీతికి తావులేకుండా సంక్షేమ పథకాలు అందుతునా న్నయన్నారు. ప్రతీ పథకంలోను పారదర్శకతే ప్రాధాన్యం ఇచ్చారన్నారు. సచివాలయాలద్వారా మరిన్ని సేవలు అందుబాటులోకి తెస్తామనా న్నరు. ఎంఎల్‌ఏ కిలారి రోశయ్య మాట్లాడుతూ కులం, మతం పార్టీ బేదం లేకుండా పారదర్శకంగా ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. సమగ్ర సర్వేలో సాంకేతికత కుడా కీలకం అని ఒక ప్రశ్నకు బదులు ఇస్తూ రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ ఈ విధానం వలన ఫోర్జరీలకు అవకాశం లేకుండా పోయిందన్నారు. సంస్కరణలు అమలులో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటున్నామన్నారు. ప్రశ్నోత్తరాల సమయం నిర్దేశిత వ్యవధికన్నా ఎక్కువ సేపే జరిగింది. ప్రశ్నోత్తరాల సమయం ప్రారంభమైన తరువాత ఉదయం 10గంటల ప్రాంతానికి సీఎం జగన్ సభలోకి ప్రవేశించారు. ఆయన ఆయా అంశాలుపై వివరణ ఇస్తున్నప్పుడు ఆసక్తిగాఉన్నారు. సభ్యులు అడిగిన అనేకప్రశ్నలను సీఎం జగన్ ప్రత్యేకంగానోట్ చేసుకున్నారు.

**ప్రభుత్వ పాఠశాలల్లో ఇంటర్ వరకు గోరుముద్ద**

శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో పిడిఎఫ్ అధికారపార్టీ సభ్యులు అడిగిన ప్రశ్నలకు విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ విద్యావ్యవస్థలో ప్రభుత్వం అనేక సంస్కరణలను తీసుకుని వచ్చిందన్నారు. కీలకంగా ఇకపై గోరుముద్ద(మధ్యాహ్నంభోజనం) పథకంను ఇంటర్ విద్యార్థులకు అమలు చేస్తామన్నారు. ప్లస్‌టు ఉన్న ప్రతి హైస్కూల్‌లో ఈ పథకం అమలు అవుతుందన్నారు. జూనియర్ కళాశాలలను ప్రతి మండల కేంద్రంలో అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. ప్రతి మండలంలో రెండు జూనియర్ కళాశాలు ఉంటాయని, వాటిలో ఒకటి మహిళలకు కాగా, మరొకటి కోఎడ్యుకేషన్‌గా ఉంటుంద న్నారు. అంతకుముందు శాసనమండలిలో రాష్ట్ర సమగ్ర శిక్ష, కస్తూరిబా విద్యాలయాల్లోని కాంట్రాక్ట్ ఔట్సో ర్సింగ్ ఉద్యోగుల ఉద్యోగ భద్రతపై వాయిదా తీర్మానాన్ని పీడీఎఫ్ సభ్యులు మండలి ఛైర్మన్ మోషేన్‌రాజుకు ఇచ్చారు. వాయిదా తీర్మానాన్ని ఆయన తిరస్కరించారు.

**పోలవరం వ్యయం పెరిగింది: అంబటి రాంబాబు**

శాసన మండలిలో గతంలో కంటే ప్రస్తుతం ప్రాజెక్టు వ్యయం పెరిగిందని జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు తెలిపారు. ప్రస్తుతం పోలవరం ప్రాజెక్టుకు రూ.55కోట్లు అవసరం ఉందన్నారు. నిధుల కోసం కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం ప్రయత్నిస్తున్నామని తెలిపారు. వరదల కారణంగా డయాఫ్రం వాల్ కొట్టుకుని పోవడంతో పనులు నిలిచిపోయిందన్నారు. పనులు ఆగిపోవడంతో కేంద్రం నుంచి నిధులు ఆగిపోయాయన్నారు. రెండు క్యాపర్ డ్యామ్‌లు నిర్మించకుండా గత ప్రభుత్వం డయాఫ్రం వాల్ నిర్మించ డంతో ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ పనులన్నింటి కారణంగా నిర్మాణ వ్యయం పెరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకుంటూ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నట్లు తెలిపారు.

## వారం - వర్జ్యం

27-9-2023, బుధవారం
శ్రీ శోభకృత్‌నామ సంవత్సరం,
దక్షిణాయనం, భాద్రపద మాసం,
వర్షఋతువు, శుక్లపక్షం
త్రయోదశి రా.10.07,
ధనిష్ఠ ఉ.9.02, శతభిష తె.5.29,
వ.మ.1.33-2.59,
దు.ఉ.11.34-12.22,
శుభసమయం - ఉ.6.00-6.40,
రాహుకాలం - మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** గృహ సంబంధమైన విషయముల పట్ల దృష్టిని సారిస్తారు. సులభంగా కావలసిన పనులకు కూడా ప్రయాస పడవలసి వస్తుంది.

**వృషభం :** ప్రత్యర్థుల వ్యూహాలకు ప్రతి వ్యూహాలు అమలు చేస్తారు. న్యాయంగా మీకు రావలసిన ధనం చేతికి అందుతుంది.

**మిథునం :** చర్చలు ఫలిస్తాయి. ప్రజా సంబంధాలు మరింతగా వృద్ధి చెందుతాయి. వస్తులాభం.

**కర్కాటకం :** అవసరాలకు సరిపడా ధనాన్ని కలిగి ఉంటారు. దూర ప్రాంతంలో నివసిస్తున్న మీ వారి యోగక్షేమాలను తెలుసుకుంటారు.

**సింహం :** వాస్తవికత ప్రామాణికగా అడుగులు ముందుకు వేస్తారు. ఆహార ఆరోగ్య నియమాల పట్ల దృష్టిని సారించడం మంచిది.

**కన్య :** వత్తిడిని తగ్గించుకోవడానికి గాను బాధ్యతలను ఇతరులకు అప్పగిస్తారు. దేవాలయాలను సందర్శిస్తారు.

**తుల :** దురలవాట్లకు స్వస్తి చెప్తుతారు. నిర్మాణాత్మక కార్యక్రమాలలో చురుకుదనాన్ని తీసుకువస్తారు.

**వృశ్చికం :** నూతన పంథాలో వినూత్న వ్యూహాలను అమలు పరుస్తారు. ఆత్మవిమర్శ చేసుకుంటారు.

**ధనుస్సు :** రహస్య సమాచారం వెలుగు చూస్తుంది. మీ అభిప్రాయాలలో రాజీ ధోరణి ఏర్పడుతుంది.

**మకరం :** ఆర్థికాభివృద్ధిని సాధించడానికి నూతన మార్గాలను అన్వేషిస్తారు. క్షణం తీరిక లేకుండా గడుపుతారు.

**కుంభం :** ప్రయాణాలలో మెలకువలు అవసరం. సంఘ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**మీనం :** ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు అవసరం. చిన్నపాటి వివాదాలను ఆదిలోనే పరిష్కరించుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం, హైదరాబాద్

# 'సమసమాజ స్థాపనకు జాషువా రచనలు దోహదం'



మంగళవారం మహాకవి గుర్రం జాషువా 128వ జయంతి ఉత్సవంలో ప్రసంగిస్తున్న విజయబాబు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, సెప్టెంబరు26, ప్రభాతవార్త:** మహాకవి గుర్రం జాషువా జీవితం అజరామరమని ఆంధ్రప్రదేశ్ తెలుగు అధికార భాషా సంఘం అధ్యక్షులు విజయ బాబు అన్నారు. తెలుగు అధికారభాషా సంఘం, వర్సిటీ తెలుగు, సంస్కృత భాషా విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం మహాకవి గుర్రం జాషువా 128వ జయంతి ఉత్సవం వర్సిటీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న విజయబాబు మాట్లాడుతూ జాషువా రచనలు సమాజంలో అంటరానితనాన్ని, అస్పృశ్యతను నిర్మూలించేవిగా ఉన్నాయన్నారు. తన జీవితంలో ఎదుర్కొన్న వివక్షను ఎదిరించి సమాజ మేల్కొలుపు నాందిపలికారన్నారు. ఎన్నో అవమానాలు ఎదుర్కొన్న ఆయన వాటిని సన్మానాలుగా మలుచుకుని గొప్ప కవిగా ఎదిగారన్నారు. ప్రతీ సామాజిక అంశంపై ఆయన చేసిన రచనలు నేటికీ అజరామరంగా నిలుస్తాయన్నారు. గౌరవ అతిథిగా పాల్గొన్న వీసి ఆచార్య పి.రాజశేఖర్ మాట్లాడుతూ విశ్వజనీనతను, విశ్వ సౌభ్రాతృత్వాన్నిసమాజానికి అందించే రచనలు చేసిన జాషువా ఎంతో కీర్తిని ఘడించారన్నారు. విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ తన రచనలు ద్వారా ప్రపంచాన్ని చుట్టారని, గుర్రం జాషువా తన సాహిత్యం ద్వారా జాతిని జాగృతం చేశారని కొనియాడారు. వర్సిటీలోని తెలుగు విభాగంలో ఠాగూర్, జాషువాలపై విస్తృత అధ్యయనాలు చేస్తామన్నారు. రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి మాట్లాడుతూ గుర్రం జాషువా కవిత్రయానికి వారసుడుగా నిలిచారన్నారు. తెలుగుభాషా, జాతి ఉన్నంత కాలం జాషువారచనలు ఉంటాయన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, ప్రిన్సిపాల్స్ ఆచార్యులు స్వరూపరాణి, గంగాధర్, సిద్ధయ్య, శ్రీనివాసరెడ్డి, ప్రమీళారాణి , సిడిసి డీన్ ఆచార్య మధుబాబు తదితరులు జాషువా గొప్పతనాన్ని వివరించారు. అనంతరం విశిష్టసేవలు అందించిన వారికి సాహితీ పురస్కారాలను ప్రదానం చేశారు. తెలుగు ఆధికార భాషా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సాహితీ పురస్కారాలను ప్రదానం చేశారు. పురస్కారాలు పొందినవారిలో ఎఎన్‌యు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి.హెచ్. స్వరూపరాణి, దుగ్గిపల్లి ఎజ్రయ్య, కొమ్మవరపు విల్సన్‌రావు, విడదల సాంబశివరావు, పోగుల విజయశ్రీ, కొండపల్లి సుదర్శన రాజు, డాక్టర్ గుమ్మా సాంబశివరావు, డాక్టర్ కాకాని సుధాకర్, గుమ్మడి విజయ్‌కుమార్, డి.అనిల్‌కుమార్, డాక్టర్ పి.వి.సుబ్బారావులు ఉన్నారు.

# తిరుమలేశుని బ్రహ్మోత్సవాలు



## వైభవోపేతంగా చక్రధారుడి చక్రస్నానం

### వేడుకగా ముగిసిన బ్రహ్మోత్సవాలు

### రూ. 28.73 కోట్లు హుండీ ఆదాయం

**తిరుమల, సెప్టెంబరు 26, ప్రభాతవార్త ప్రతినిధి :** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన మంగళవారం ఉదయం చక్రస్నానం వైభవంగా నిర్వహించారు. విశేష సంఖ్యలో భక్తులు విచ్చేసి శ్రీ వారి పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించారు. అంతకుముందు తెల్లవారుజామున 3 నుండి 6 గంటల వరకు స్వామి వారికి పల్లకీ ఉత్సవం వైభవంగా నిర్వహించారు. ఉదయం 6 నుంచి 9 గంటల నడుమ భూవరాహస్వామి ఆలయం ముఖ మండపంలో శ్రీదేవి, భూ దేవి సమేత శ్రీమలయప్పస్వామి వారికి, శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ముందుగా విష్వక్సేనారాధన, పుణ్యహావచనం, ముఖ ప్రక్షాళన, ధూపదీప నైవేద్యం, చత్ర ఛామర వ్యజన దర్పణాది నైవేద్యం, రాజోపచారం నిర్వహించారు. అర్ఘ్యపాద నివేదనలో భాగంగా పాలు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, గంధంతో స్నపనం నిర్వహించారు. వీటిని శంఖునిధి, పద్మనిధి, సహస్రధార, కుంభధారణలతో వైఖానస ఆగమయుక్తంగా స్నపనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపనిషత్తు మంత్రములు, దశశాంతి మంత్రములు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలా సూక్తం, విష్ణుసూక్తం వంటి పంచసూక్త మంత్రములు, దివ్యప్రబంధంలోని అభిషేక సమయంలో అనుసంధానము చేసే వేదాలను టిటిడి వేదపారాయణదారులు పారాయణం చేశారు. అభిషేకానంతరం వివిధ పాశురాలను తిరుమల పెద్దజీయర్ స్వామి, తిరుమల చిన్నజీయర్ స్వామి వారి శిష్యబృందం పఠించారు. ఈ వేడుకలో ఒక్కో క్రతువులో ఒక్కో రకమైన ఉత్తమ జాతి పుష్ప మాలలను స్వామి, అమ్మవార్లకు అలంకరించారు. శ్రీ వారి ఆలయ ప్రధాన అర్చకులు అర్చకం రామకృష్ణ దీక్షితులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. తొమ్మిది రోజుల ఉత్సవాలలో జరిగిన అన్ని సేవలూ సఫలమై – లోకం క్షేమంగా ఉండడానికి, భక్తులు సుఖ శాంతుల్తో ఉండడానికి – చక్రస్నానం నిర్వహించారు. ఉత్సవాలు ఒక యజ్ఞమే కనుక యజ్ఞాంతంలో అవభృథస్నానం చేస్తారు. యజ్ఞనిర్వహణంలో జరిగిన చిన్న చిన్న లోపాల వల్ల ఏర్పడే దుష్పరిణామాలు తొలగి, అన్నీ సంపూర్ణ ఫలాలు చేకూరడం కోసం చేసే దీక్షాంతస్నానం అవభృథం, ఈ ఉత్సవాలు చేసిన వారికి, చేయించినవారికి, ఇందుకు సహకరించి వారికీ, దర్శించిన వారికీ అందరికీ ఈ ఉత్సవయజ్ఞఫలం లభిస్తుంది. శ్రీ వారి వార్షిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా స్వామి వారికి 28.73 కోట్లు హుండి ఆదాయం వచ్చిన్నట్లు తెలిపారు. గత బ్రహ్మోత్సవాలు సందర్భంగా స్వామి వారికి లభించిన 22.38 కోట్లు కంటే ప్రస్తుతం 6.35 కోట్లు అదనంగా హుండి ఆదాయం భక్తులు సమర్పించారు.

**ధ్వజావరోహణం..**

చక్రస్నానం నాటి సాయంకాలం ధ్వజావరోహణం యథావిధిగా చేవారు. ఇంతటితో బ్రహ్మోత్సవయజ్ఞం మంగళాంతం అయ్యింది. ఎవరైతే బ్రహ్మోత్సవాలలో పాలుపంచుకొంటారో వారు సమస్త పాప విముక్తులై, ధనధాన్య సమృద్ధితో తులతూగుతారు. విషమృత్యు నాశనం, రాజ్యపదవుల వంటి సకల ఐహిక శ్రేయస్సులు పొందుతారు. పరాంతకాలం వరకూ ఎటువంటి జనన, మరణ వికారములు లేకుండా సర్వలోకాలంలో యథేచ్ఛగా విహరిస్తూ బ్రహ్మానందాన్ని పొంది శాశ్వతమైన విష్ణులోకాన్ని చేరుకున్నారు. అనంతరం రాత్రి 7 నుండి 9 గంటల మధ్య బంగారు తిరుచ్చి ఉత్సవం జరిగింది. రాత్రి 8 నుండి 10 గంటల మధ్య ధ్వజావరోహణంతో శ్రీ వారి బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి దంపతులు, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులు, ఈవో ఎవి. ధర్మారెడ్డి దంపతులు, జిల్లా కలెక్టర్ వెంకటరమణా రెడ్డి, జెఈవోలు సదాభార్గవి, వీరబ్రహ్మం, ఎస్పి పరమేశ్వర్ రెడ్డి, సివిఎస్వో నరసింహా కిషోర్, పలువురు ధర్మకర్తల మండలి సభ్యులు, ఇతర అధికార ప్రముఖులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అధికారంలోకి వస్తాం..

# అందరి లెక్కలు తేలుస్తాం

### ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నారు.. టిడిపి జిల్లా నేతలు

**అనంతపురం, సెప్టెంబరు 26 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ టిడిపిని ఒక శత్రువుగా చూస్తోందంటూ మాజీ మంత్రులు కాలవ శ్రీనివాసులు, పల్లె రఘు నాథరెడ్డి, మాజీ ఎమ్మెల్యే పార్థసారధి, పరిటాలసునీత ధ్వజమెత్తారు. మంగళవారం అనంత పురంలో మాజీ మంత్రి పరిటాల సునీత ఆమరణ దీక్షను భగ్నం చేయడంపై వారు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ నేపథ్యంలో పలువురు నేతలు పరిటాల సునీతను ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసు కున్నారు. దీక్ష భగ్నంచేసిన తీరును వారు తెలుసు కుని పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ.

సిఎం జగన్ పర్మినెంట్‌గా ఏపికి ముఖ్యమంత్రిగా ఉంటారన్న ఉద్దేశ్యంతో పోలీసులు ఉన్నారని ధ్వజమెత్తారు. మహిళలని కూడా చూడకుండా వారిని ఇష్టాను సారంగా తిడుతూ లాక్కెళ్లిన తీరుపై మండిపడ్డారు. అడుగడుగునా ప్రజా హక్కులు ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తూ పాలన సాగిస్తున్నారని ధ్వజమెత్తారు. పోలీసు వ్యవస్థ గుర్తు పెట్టుకోవాల్సింది ఒక్కటేనని రానున్న ఆరు నెలలలోపు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ తర్వాత ఎవరి పరిస్థితి ఏంటో ఊహించుకోవాలని హెచ్చరించారు.

# పరిటాల సునీత ఆమరణ దీక్ష భగ్నం



పరిటాల సునీతను అరెస్టు చేస్తున్న దృశ్యాలు

### తీవ్రంగా ప్రతిఘటించిన టిడిపి శ్రేణులు, మహిళా నేతలు

### చివరకు బలవంతంగా ఆసుపత్రికి తరలించిన పోలీసులు

**అనంతపురం, సెప్టెంబరు 26 ప్రభాతవార్త బ్యూరో:** తీవ్ర ఉద్రిక్త పరిస్థిఉతల నడుమ మాజీ మంత్రి పరిటాల సునీత ఆమరణ దీక్ష భగ్నమైంది. పోలీసుల తీరును చూసి ఉరి అయినా వేసుకుంటాను కానీ దీక్ష విరమించబోనని పరిటాల సునీత పంతం పట్టడంతో హై టెన్షన్ వాతావరణం నెలకొంది. అనంతపురం రూరల్ పరిధిలోని జొన్న ఐరదన్ మార్ట్ వద్ద మాజీ మంత్రి పరిటాల సునీత చేపట్టిన ఆమరణ దీక్షను మంగళవారం పోలీసులు భగ్నం చేశారు. సోమవారం రిలే దీక్షలో పాల్గొన్న పరిటాల సునీత, టీడీపీ చంద్రబాబు పరిస్థితిని తలచుకుని మెరుపు ఆమరణ దీక్షకు దిగారు. అయితే ఈ దీక్షను మంగళవారం ఉదయం పోలీసులు బలవంతంగా విరమింపజేసే ప్రయత్నం చేశారు. ఉదయం 7:30 గంటలకే పోలీసులు అధిక సంఖ్యలో దీక్షా శిభిరం వద్దకు చేరుకున్నారు. మాజీ మంత్రి పరిటాల సునీతతోపాటు మరికొందరు మహిళ నేతలను బలవంతంగా దీక్షలు విరమింపజేసి ప్రయత్నం చేశారు. కానీ అప్పటికే అక్కడికి చేరుకున్న టిడిపి శ్రేణులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అడ్డొచ్చిన వారందరినీ లాఠీ చార్జ్ చేసి అరెస్టు చేసుకుంటూ పోలీసులు అక్కడి నుంచి తరలించారు. చివరకు మాజీ మంత్రి పరిటాల సునీతతోపాటు కొందరు మహిళా నేతలు ఉండిపోయారు. అయితే సరైన ఉమెన్ ఫోర్సు లేకుండానే వారితో దీక్ష విరమించాలని పోలీసులు మొండిగా వాదించారు. దీతంఒ పరిటాల సునీత ఆగ్రహంతో ఉరి అయినా వేసుకుంటాం కానీ దీక్ష విరమించబోమని చంద్రబాబు కోసం ప్రాణ త్యాగమైనా చేస్తామన్నారు. చివరకు మహిళాపోలీసుల ద్వారా పరిటాల సునీతను బలవంతంగా అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలోచికిత్సలకు సహకరించకుండా దీక్ష చేస్తానని పరిటాల సునీత తేల్చి చెప్పారు.

దీంతో అక్కడ కూడాచాలా సేపు వాగ్వాదం జరిగింది. చివరకు ఆమెకు లో–బిపి ఉండడంతో బలవంతంగా వైద్య చికిత్సలు అందించారు. మరోవైపు పోలీసులు బలవంతపు అరెస్టులతో పలువురు మహిళా నేతలకు గాయాలయ్యాయి. ఒక మహిళకు వేలు విరిగింది. పోలీసులు వ్యవహరించిన తీరు మీద మాజీ మంత్రి పరిటాల సునీత తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులకు ఇంత అత్యుత్సాహం ఎందుకని ప్రశ్నించారు. తన ఆరోగ్యం బాగుందని చెబుతున్నప్పటికీ ఇలా మహిళా పోలీసులు లేకుండా దౌర్జన్యంగా దీక్షలు విరమింపజేశారని ఫైర్ అయ్యారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ మంత్రి పరిటాల సునీతను టిడిపిజిల్లానేతలు పలువురు పరామర్శించారు. మాజీ మంత్రులు కాలవ శ్రీనివాసులు, పల్లె రఘునాథరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బికె.పార్థసారధి, టీడీపీ నేతలు ఎల్.నారాయణ చౌదరి, నరసానాయుడు, రామ్మూర్తి నాయుడు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# ఆపరేషన్ చిరుతను నిరంతరాయంగా కొనసాగిస్తున్న టిటిడి

**తిరుమల, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** గత వారం రోజులుగా నడకదారిలో చిరుతలసంచారం కనిపించకపోవడంతో నడకదారి భక్తులుకు కొంత ఉరట లభించింది. టిటిడి ఇఓ ధర్మారెడ్డి ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. ఆపరేషన్ చిరుతలో భాగంగా ఆరు చిరుతలను బంధించారని, చిరుతల కదలికలను గుర్తించేందుకు నడకదారిలో 300 ట్రాప్ కెమరాలు ఏర్పాటుచేసారు. 19వ తేది నుంచి చిరుత, ఎలుగు బంట్ల సమాచారం కనిపించడం లేదు. నడకదారికి సమీపంలో సంచరిస్తున్న చిరుతలను అన్నింటిని ట్రాప్‌చేసినట్లు అటవిశాఖ అధికార్లు భావిస్తున్నారు. భక్తుల భద్రత దృష్ట్యా నడకదారిలో ట్రాప్ కెమెరాలు ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఇఓ ధర్మారెడ్డి ఆదేశించారు. టిటిడి రెండు నడక దారిలో ఇనుపకంచే ఏర్పాటుకి వైల్డ్ లైఫ్ అనుమతులు కోరారు.

డెహ్రాడూన్‌కి చెందిన వైల్డ్ లైఫ్ సైంటిస్ట్ రమేష్ నేతృత్వంలో కేంద్ర వైల్డ్ లైఫ్‌ను కమిటీ ఏర్పాటుచేసారు. రేపటి నుంచి రెండు నడకదారిలో పరిశీలన జరపనున్న సైంటిస్ట్ రమేష్ నేతృత్వంలోని కమిటీసభ్యులు నడకదారిలో ఇనుప కంచె ఏర్పాటుకు వున్న సాధ్యాసాధ్యాలపై కమిటి నివేదిక ఆధారంగా నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు.

# రికార్డు స్థాయిలో అభిషేకాలు

## సామాన్యభక్తుల తిప్పలు



శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల సందడి

**శ్రీకాళహస్తి,సెప్టెంబరు 26 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం రికార్డు స్థాయిలో స్వామి అమ్మవార్ల అభిషేకాలు జరిగాయి. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా జరిగినట్లు అధికారులు అందించిన సమాచారాన్ని బట్టి తెలుస్తుంది.పూజలు వేలల్లో జరుగగా అభిషేకాలు వందల్లో జరిగాయి. అయితే ఆలయంపై వస్తున్న విమర్శల దృష్ట్యా చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చొరవ చూపి ఉదయం నుంచి సాయంత్రం వరకు పర్యవేక్షించారు.స్వామి అమ్మవార్ల అభిషేకాలు 57 జరిగాయి. అలాగే సాయంత్రం నిర్వహించే మహాన్యసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 23 జరిగినట్లు వివరించారు.గోపూజలు 108,శనీశ్వరస్వామి అభిషేకాలు 13,రాహుకేతుదోష నివారణ పూజలు 3343లు జరిగాయి. అలాగే శీఘ్రదర్శనం,ప్రత్యేక ఎంట్రన్స్ టిక్కెట్లు 1373 ప్రసాదాలు పాతికవేలు అమ్ముడుపోయాయి.

**ముక్కుసూటిగా డెప్యూటీ ఇఓ:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తులు టిక్కెట్లు కొనుగోలు చేసి స్వామి అమ్మవార్ల దర్శనాలకు వస్తారు.కానీ దళారీలు ప్యాకేజీలు మాట్లాడుకొని సొమ్ములు వసూలు చేసుకొని తమ పలుకుబడితో విచ్చల విడిగా దర్శనాలు చేయిస్తూ శివయ్య ఆదాయాలకు గండి కొడుతున్నారు.అయితే ఆలయ ఆదాయాలను పరిరక్షించుటకు డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య కృషి చేస్తూ శెహ్‌భాష్ అనిపించుకుంటున్నారు. మంగళవారం ఆలయంలో రద్దీ విపరీతంగా ఉంది.వారం రోజులుగా ఆలయం మీద మీడియాలో వస్తున్న విమర్శలు, అరోపణలతో డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య ఎఇఓ ధనపాల్ కఠినంగా వ్యవహరించారు.ఒకవేళ దళారులు పిలుచుకొని వచ్చినా పది మంది వస్తే కనీసం 5 టిక్కెట్లు అయినా కొనుగోలు చేయమని సూచిస్తూ కొనుగోలు చేయిస్తూ శివయ్య ఆదాయాలను పరిరక్షించటంలో తనవంతు కృషి చేస్తున్నారు.ఇక స్వామి గర్భగుడి వద్ద చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు కట్టడి చేసారు. అంతరాలయ దర్శనం విఐపిలకు మాత్రమే అనుమతించారు.సాయంత్రం వరకు బాగానే జరిగింది.కానీ సాయంత్రం మళ్లీ దళారులు విజృంభించారు. తమ సత్తా చాటుకున్నారు.

# కృష్ణపట్నం ఇండస్ట్రియల్ నోడ్ అభివృద్ధికి

# రూ.1021 కోట్లతో టెండర్లు

**రాజంపేట అర్బన్, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :** చెన్నై – బెంగుళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌లో అంతర్భాగంలో భాగంగా కృష్ణపట్నం ఇండస్ట్రియల్ నోడ్ అభివృద్ధికి ఎట్టకేలకు తొలి అడుగు పడింది. దక్షిణ భారత దేశంలో ప్రధానంగా ఈ పారిశ్రామిక నడవఎంతో కీలకమైంది. కేంద్ర ప్రభుత్వం ఈ కారిడార్ అభివృద్ధికి ప్రాధాన్యతను ఇస్తుంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కృష్ణపట్నం ఇండస్ట్రియల్ సిటీ డెవలప్‌మెంట్ లిమిటెడ్ (ఎన్‌కెఐసిడిఎల్)ను ఏర్పాటు చేసింది. అందులో భాగంగా సంస్థ చీఫ్ ఇంజనీర్ కృష్ణపట్నం నోడ్ వద్ద మౌళిక సదుపాయాలు కల్పించేందుకు 1021.41 కోట్లవ్యయంతో ఇపిసి పద్ధతిలో మంగళవారం చీఫ్ ఇంజనీర్ నోటిఫికేషన్‌ను ప్రకటించారు. కృష్ణపట్నం ఇండస్ట్రియల్ సిటీ డెవలప్‌మెంట్ కోసం డిపిఆర్ సిద్ధం చేయడంతో పాటు నిర్మాణం పనులు కూడా చేపడతారు. రోడ్లు, బ్యూటిఫికేషన్ వంతెనలు, డ్రైనేజి పనులు, అగ్నిమాపక వ్యవస్థ, రీసైకిల్ నీటిసరఫరా వ్యవస్థ, వరదనీటి కాలువలు, నివాసాలకు మురుగునీటి వ్యవస్థ, పారిశ్రామిక వ్యర్థాల సేకరణ, పంపింగ్ స్టేషన్‌లు, వాటర్ ట్రీట్‌మెంట్ పాంట్లు, డ్రైనేజి ట్రీట్‌మెంట్ ప్లాంట్లు నాలుగేళ్ల వరకు పైన పేర్కొన్న అభివృద్ధి పనులన్ని చేపట్టడంతో పాటు నిర్వహణకు కూడా పనులు దక్కించుకునే సంస్థనే నిర్వహించాల్సి ఉంటుంది. ఈ టెండర్లకు సంబంధించి అక్టోబరు 4న గుత్తేదారులతో ప్రీబిడ్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ నెల 9న గుత్తేదారులు టెండరు దరఖాస్తులు దాఖలు చేసేందుకు చివరి గడువుగా పేర్కొన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఈ ప్రాజెక్టు టెండర్ నోటిఫికేషన్ వెలువడడంతో పారిశ్రామికవర్గాల్లో చర్చనీయాంశమైంది.

# టిడిపి జిల్లా నేతలను పరామర్శించిన జనసేన నేత



మాజీ మంత్రి పరిటాల సునీతను పరామర్శిస్తున్న చిలకం మధుసూధన్‌రెడ్డి

**అనంతపురం, సెప్టెంబరు 26 ప్రభాతవార్త బ్యూరో:** జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధన్‌రెడ్డి అనంపతురంలో టిడిపి నేతలను పరామర్శించారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా ఆమరణ నిరాహార దీక్షకు దిగిన మాజీ మంత్రి పరిటాల సునీత దీక్షను పోలీసులు భగ్నం చేయడంపై చిలకం ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుని నిరసిస్తూ మాజీ మంత్రి పరిటాల సునీత చేపట్టినటువంటి ఆమరణ నిరాహార దీక్షను భగ్నం చేసి పోలీసులు విచక్షణ రహితంగా ఈడ్చుకెళ్తూ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన విషయం తెలుసుకున్న జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిచిలకం మధుసూధన్‌రెడ్డి స్థానిక అనంతపురంలోని పరిటాల సునీత స్వగృహంలో మంగళవారం పరామర్శించి మద్దతు తెలిపారు.

అదే విధంగా తెలుగుదేశం పార్టీ అనంతపురం జిల్లా మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులుని కూడా ఆయన స్వగృహం వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుని పరామర్శించి, భవిష్యత్తులో తెలుగుదేశంపార్టీ జనసేన ఉమ్మడి కార్యక్రమంలో గురించి చర్చించినట్లు చిలకం తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అనంతపురంజిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, రాప్తాడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ సాకే పవన్, గార్లదిన్నె జనసేన నాయకులు మూలి శ్రీకాంత్‌రెడ్డి తదితరులున్నారు.

# సుబ్రమణ్యస్వామికి అభిషేకాలతో ఆలయం కిటకిట



**శ్రీకాళహస్తి,సెప్టెంబరు 26 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లివిరుస్తుంది. ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమా లతో తులతూగుతుంది.స్థానిక భక్తులేకాకుండా దూరప్రాంతాలనుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతతనలో తన్మయత్వం పొందుతున్నారు. ఓ వైపు సుబ్రమణ్యస్వామి ఆలయాలు మరోవైపు ధార్మిక కార్యక్రమాలతో వెల్లివిరిసింది.

**కొండలపై ప్రత్యేక పూజలు:**

పట్టణానికి ఓవైపు దుర్గంబాకొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుంది. మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి.ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం, శ్రీకాళహస్తీశ్వ రాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి, ఆలయంలోని చెంగల్వ రాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరు వీధిలో వెలసిన 'షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు,తేనే,విభూది,గంధం, కుంకుమ, పసుపు,సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. చూప రులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్,మురళిలు తీర్చి దిద్దుతున్నారు.

**షణ్ముఖ స్వామి ఆలయానికి పోటెత్తున్న భక్తులు:**

శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు.ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలుమూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను,పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఇక్కడవెలసిన వినాయకుడు మహిమా న్వితుడని చెబుతారు. ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు.కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తులకొంగుబంగారంగావరాలిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరణిలో వేస్తున్నారు. కొన్ని వారాలకు వారికి నయంఅవుతుందనే నమ్మకం ఉంది.

# రాష్ట్రంలో పలు రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 26 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని, దక్షిణ మధ్య రైల్వే గుంటూరు డివిజన్ పరిధిలో జరుగుతున్న రైల్వే అభివృద్ధి పనుల కారణంగా తెలుగు రాష్ట్రాల నుంచి రాకపోకలు సాగించే పలు రైళ్లనురద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. హుబ్లీ నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 17329 ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 01 వరకు రద్దు చేశారు. అలాగే విజయవాడ నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 17330 ఎక్స్‌ప్రెస్ రైలును అక్టోబర్ 02 వరకు, మచిలీపట్నం నుంచి మంత్రాలయం వెళ్లే నెంబర్ 07067 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 26, 28, 30 తేదీల్లోను, మంత్రాలయం నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 07068 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈనెల 27,29అక్టోబర్ 1వరకు గుంటూరు నుంచి డోన్ వెళ్లే నెంబర్ 17227 ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 02 వరకు గుంటూరు నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 17251 ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 01 వరకు, కాచిగూడ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17252 ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 02 వరకు రద్దు చేశారు. గుటూరు–సికింద్రాబాద్–గుటూరుల మధ్య తిరిగే నెంబర్ 17253/54 డెమో ఎక్స్‌ప్రెస్ రైళ్లను అక్టోబర్ 1 వరకు, కాచిగూడ–నడికూడి–కాచిగూడల మధ్య తిరిగే నెంబర్07791/92 ప్రత్యేక రైళ్లను, విజయవాడ–గుటూరు–విజయవాడల మధ్య తిరిగే నెంబర్ 07464/65 ప్రత్యేక రైళ్లను అక్టోబర్ 01 వరకు రద్దు చేశారు. మెదక్–కాచిగూడ–మెదక్‌ల మధ్య తిరిగే నెంబర్ 07578/77 ప్రత్యేక రైళ్లను, అక్టోబర్ 02 వరకు రద్దుచేశారు. రేపల్లె– మార్కాపురం– రేపల్లె మధ్య తిరిగే నెంబర్ 07889/90 ప్రత్యేక రైళ్లను అక్టోబర్ 01 వరకు గుంటూరు–మార్కాపురం–గుంటూరుల మధ్య పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

వార్త

తేలికగల పదార్థాలలో తృణమే తేలిక, దానికన్ననూ దూది తేలిక, దానికన్నా యాచకుడు తేలిక.

-చాణక్యుడు

# తెలుగుపై 'ఆచరణ' కావాలి!

భారతదేశంలో అమలులో ఉన్న చట్టాలను అందరికి సులభంగా అర్థమయ్యే రీతిలో భారతీయ భాషల్లోకి మార్చేందుకు ప్రభుత్వం త్రికరణశుద్ధిగా కృషి చేస్తున్నదని మొన్న ప్రధానమంత్రి నరేంద్రమోడీ వెల్లడించారు. గత శనివారం ఢిల్లీలో బార్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అంతర్జాతీయ న్యాయవాదుల సదస్సును ఆయన ప్రారంభిస్తూ చట్టాలు, న్యాయప్రక్రియల్లో వాడే భాష న్యాయం అందించడంలో అత్యంత కీలకపాత్ర పోషిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వపరంగా చట్టాలు రెండు విధాలుగా అందుబాటులో ఉండాలని తమ ఆలోచన అని, ఒకటి న్యాయవ్యవస్థలోని వారు సులభంగా ఉపయోగించుకునేలా ఉండాలి, మరొకటి సామాన్యులు సైతం అర్థంచేసుకునేలా రూపొందించాలని భావిస్తున్నట్లు ప్రధానమంత్రి పేర్కొన్నారు. వ్యవస్థ పుట్టుక, చట్టాల రూపకల్పన, సంక్లిష్టత నుంచి బయటకు రావాలని ప్రయత్నిస్తున్నాం కానీ దీనికి ఎంతో సమయం పడుతుందని, అయినా ప్రయత్నాలు కొనసాగిస్తూనే డేటా రక్షణ చట్టంతో ఈ ప్రక్రియ ప్రారంభించినట్లు ప్రధాని వెల్లడించారు. వలసకాలం నాటి భారతీయ శిక్షాస్మృతి, సాక్ష్యాధారాల చట్టాలను మారుస్తున్నట్లు ప్రకటించారు. వాటిస్థానంలో భారతీయ న్యాయం సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యాబిల్లులను ప్రవేశపెట్టినట్లు కూడా తెలిపారు. దేశవ్యాప్తంగా స్థానిక భాషల్లోకి ఈ చట్టాలను, న్యాయపరంగా జరుగుతున్న ఉత్తరప్రత్యుత్తరాలను ఆయా ప్రాంతాలవారికి అర్థమయ్యే విధంగా రూపొందించాలనే డిమాండ్ ఎంతో కాలంగా ఉన్నా ఇన్నాళ్లకు అమలుకు శ్రీకారం చుడుతుండడం ఆహ్వానించదగ్గ పరిణామం. మన దేశానికి సంబంధించి ఇంకా ఇంగ్లీషును వదలలేకపోతున్నారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికీ ఆప్రయత్నం జరగడం లేదనే చెప్పొచ్చు. అమ్మభాషలో ఉన్న ఆత్మీయత,ఆనందం మరెందులోనూ లభించదనేది తెలియని విషయం కాదు. రెండువేల సంవత్సరాల చరిత్ర కలిగిన తెలుగు భాష పరిస్థితి ఆశాజనకంగా కన్పించడం లేదు. ఒకనాడు సంస్కృతం, ప్రాకృతం, అరబిక్, పార్సీ,ఉర్దూ, పోర్చుగీస్, ఇంగ్లీషుతోసహా అనేక భాషల ప్రాభవాన్ని తట్టుకొని నిలబడగలిగిన తెలుగుకు ప్రస్తుతం ఆశించిన మేరకు ఆదరణ లభించడం లేదేమోననిపిస్తున్నది.మాతృభాష అయిన తెలుగుపై పాలకులకు అభిమానం, ప్రేమ, వాత్సల్యం లేదనుకోలేం. తెలుగుకున్న ప్రాముఖ్యతను చాటిచెప్పేందుకు ప్రపంచవ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. కానీ మరొకపక్క తెలుగు రాష్ట్రాల్లోనే క్షేత్రస్థాయిలో ఇంగ్లీషు మోజులోపడి తెలుగుకు తీరని అన్యాయం చేస్తున్నారనే వాదనను కొట్టివేయలేం. తెలుగుభాషకు జరుగుతున్న ద్రోహం, అందువల్ల సామాన్య ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి ఆలోచిస్తే ఆవేదన కలగక తప్పదు. ఇదంతా పరాయిప్రభువులు ఎవరో చేస్తున్నది కాదు. ఉభయ రాష్ట్రాల్లో తెలుగు ప్రజల ప్రతినిధులమని చెప్పుకుంటున్న నేతలే కావడం విచారకరం. ప్రపంచం గ్లోబల్ విలేజ్‌గా మారినమాట వాస్తవమే కావచ్చు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతుంటే తెలుగు,తెలుగు అంటూ పరిమితులు గీసుకుంటే ఎలాఅని ప్రశ్నించేవారున్నారు. అభివృద్ధివైపు పరుగులుపెట్టొద్దని చెప్పడం లేదు. అన్యభాషలను ద్వేషించమని అనడం లేదు. కానీ తెలుగు రాష్ట్రాల్లో మమ్మీ, డాడీ చదువులు ఆరంభమైన తర్వాత తెలుగులో బోధన క్రమేపీ తగ్గిపోతున్నది. తెలుగులో బోధించే ప్రభుత్వ ఎయిడెడ్ విద్యాసంస్థలు దాదాపు మూతపడ్డాయనే చెప్పొచ్చు. ఇంగ్లీషు చదివించడం ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత హిందీతో పోటీపడిన తెలుగు అప్పట్లో దేశంలోనే రెండోఅతిపెద్ద భాషగా గుర్తింపుపొందింది. తమిళ,కన్నడ, మళయాలం వంటి వాడుకల్లోఉన్న ఇరవైఆరు ద్రవిడ భాషల్లో తెలుగుది ప్రత్యేక స్థానంగా చెప్పొచ్చు. ఒకప్పుడు రాజ్యాలు ఏలిన భాషలు క్రమేపీ కనుమరుగయ్యే పరిస్థితికి చేరుకుంటున్నాయి. ఐరోపాలో గ్రీకు, లాటిన్, భారత్‌లో సంస్కృతం తదితర భాషల పరిస్థితి అలాగే ఉంది. ఎన్నోదేశాలు తమతమ మాతృభాషల్లోనే విద్యాబోధన చేసుకుంటున్నాయి. ఆంగ్లభాషలోకి భావాలను అనువదించుకుంటూ తల్లిభాషను కాపాడుకుంటున్నాయి. జపాన్, సింగపూర్,కంబోడియా,వియత్నాం, థాయిలాండ్, మలేషియా లాంటి ఎన్నో దేశాలు విద్యాబోధన పాఠశాల స్థాయిలో మాతృభాషలోనే జరుగుతున్నది. ఇక రష్యా, ఫ్రాన్స్, చైనా తదితర దేశాధ్యక్షులు ఆంగ్లభాషలో పరిజ్ఞానం ఉన్నా విదేశీ నాయకులతో తమతమ భాషల్లోనే మాట్లాడుతున్నారు. కానీ తెలుగురాష్ట్రాల్లో తెలుగులోతమ భావాలను స్పష్టంగా చెప్పగలిగినా ఆంగ్లంలో వ్యక్తం చేసేంత పరిజ్ఞానం లేకపోయినా వచ్చీరాని మాటలతో ప్రయత్నిస్తున్నారే తప్ప స్వచ్ఛమైన తెలుగులో మాట్లాడడం నామోషిగా భావించే రోజులు దాపురించాయి.తెలుగు భాష అమలుకు ఎన్నో చట్టాలు చేశారు. మరెన్నో నిబంధనలు విధించారు. దశాబ్దాలు దాటిపోయినా నేటికీ అవి అమలుకు నోచుకోవడం లేదు. న్యాయస్థానాల్లో జరిగే వాదోపవాదనలు, తీర్పులు ఆంగ్లంలోనే ఉండడం వల్ల కక్షిదారులకు అవి అర్థంకాకపోవడంతో ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కేసులు వీగిపోతున్నాయి. ఇప్పటికైనా ఆలోచించాలి. కేంద్రపాలకులే కాదు రాష్ట్రాల పాలకులు కూడా మాతృభాషకు ప్రాధాన్యత ఇవ్వాలి. సభలు, సమావేశాలు పెట్టి తెలుగు గురించి గొప్పలు చెప్పుకుంటే సరిపోదు. ఆ తెలుగుకు పుట్టినిల్లు అయిన రాష్ట్రాల్లో తెలుగు భాషకు ద్రోహం జరగకుండా చూడాల్సిన బాధ్యత ఉంది.

> అధికారం సంపాదించడం, నిలబెట్టుకోవడం, దానిని చెలాయించడం అనే కళే రాజకీయం.
>
> జార్జి ఆర్వెల్



> యజమాని కావడం కోసం సేవకుడిగా నటిస్తాడు రాజకీయ నాయకుడు.
>
> డీగాల్



## ప్రజావాక్కు



### సీనియర్ సిటిజన్లకు ఊరట

ఎపి ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే సీనియర్ సిటిజన్లకు మరింత సులభతరమైన ప్రయాణానికి వీలు కల్పించింది. ప్రస్తుతం 60ఏళ్లు దాటిన వారికి టిక్కెట్‌పై 25శాతం రాయితీ అందిస్తున్నారు. అందుకు ప్రయాణ సమయంలో ఆధార్‌కార్డు, పాన్ కార్డు, ఓటర్ ఐడికార్డు వంటి గుర్తింపుకార్డును కండక్టర్‌కు చూపాల్సివచ్చేది. వృద్ధులు ప్రయాణ సమయంలో గుర్తింపు కార్డును తమవెంట తీసుకువెళ్లడం మరిచిపోయేవారు. కండక్టర్ అడిగినప్పుడు గుర్తుకువచ్చేది. కార్డు లేకపోవడంతో పూర్తి ఛార్జీ చెల్లించాల్సివచ్చేది.దీంతో వారికి రాయితీలభించేదికాదు. ఇకపై ఈ గుర్తింపుకార్డును ఫోన్లోడిజిటల్ రూపంలో ఉన్నా రాయితీకి అనుమతించేలా ఆర్టీసీకి ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. రిజర్వేషన్ చేసుకునే సందర్భంలోనూ ఈ నిబంధన వర్తిస్తుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### అడ్డాకూలీల భవన్ ఏర్పాటు చేయాలి

ఎటువంటి నిర్మాణంచేపట్టాలన్నా,మరమ్మతులు చేయాలన్నా, రోడ్డు వేయాలన్నా ఏ పనికైనా అడ్డాకూలీలు తప్పక అవసరం ఉంటారు. ఒక విధంగా చెప్పాలంటే మనదేశానికి వీరే అసలైన బలమైన పునాదులు. ఈ అడ్డ కూలీలు చౌరస్తాల వద్ద ప్రతి ఉదయంనుండి సాయంత్రం వరకు పనికోసం ఎదురు చూస్తూ ఉంటారు. ఎదురుగా వస్తున్న ప్రతి మనిషి తమ కోసమే వస్తున్నారని గంపెడు ఆశతోఎదురు వెళుతుంటారు. ఈ అడ్డాకూలీలకురోజుకు మగవారికి రూ.800ఆడవారికి రూ.700 చొప్పున కూలీ పైసలు ఇస్తారని తెలుస్తున్నది. ఆ రోజు పని దొరికితే వారి జీవితంలో ఆ రోజు గడిచినట్టే. అయితే వీరుప్రతిరోజూ ఏ కాలమైనా కాళ్లపై నిలుచోని రోజువారి పనికోసం గంటల తరబడి ఎదురుచూస్తుంటారు. అడ్డాకూలీలు గౌరవంగా తమ దైనందిన జీవనయానం కొనసాగించడానికి వసతులు ఏర్పాటు చేస్తూ ఒక భవనం ఏర్పాటు చేయాలి.

-దండంరాజు రాంచందర్‌రావు, హైదరాబాద్

### ప్రజల చేతుల్లో పార్టీల భవిష్యత్తు

ఎన్నికల సమయంసమీపిస్తుండటంతో రాజకీయపార్టీల్లో హడావిడి మొదలైంది.అన్ని ఎన్నికలుఒకేసారి జరిగేఅవకాశం ఉంది. కాబట్టి ఎవరికి వారు తమ తమ పార్టీల గురించి గొప్పగా ప్రచారం చేసుకుంటున్నారు. ఈ ఎన్నికల్లో గెలిచి అధికారం అందుకోవాలని దృఢసంకల్పంతో అన్ని పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. ఏపార్టీ అయితే అధికారంలోకి వస్తుందో ఆపార్టీ ప్రజలకు మంచి పాలనను అందించాలి. లేకుంటే తిరగబడతారు.

- రామరాజు, హైదరాబాద్

### మనుషులు మారాలి

మనుషులందరూ ఒకేలా ఉండరు.కొందరు ఎదుటివారికి ఉపకారం చేయాలని చూస్తారు.మరికొందరేమో అపకారం చేయడంలో ముందుంటారు. మంచి స్వభావం ఉన్నవారు ఇతరులను గౌరవిస్తారు. అహంకారపూరిత వ్యక్తులు ఎవ్వరినీ లక్ష్యపెట్టరు. ఒక మంచి పనిచేస్తే అది ప్రచారంలోకి రావడం కష్టం. వచ్చినా ఆదిఆలస్యంగా ప్రచారంలోకి వస్తుంది. అదే చెడు పని మాత్రం అతి శీఘ్రంగా అంతటా వ్యాపిస్తుంది.ఇది లోకస్వభావం. మనిషిలో ఎన్ని మంచి గుణాలున్నా అవి లెక్కలోకిరావు. ఒక్క చెడు గుణం ఉంటేచాలు. దాన్ని భూతద్దం పెట్టి చూస్తారు. అహంకారంతో తమ ఆధిక్యతను నిరూపించుకుంటారు. అందుకే ఎవరు ఏమనుకున్నా మనకంటే తక్కువస్థాయిలో ఉన్నవారిపట్ల కరుణ చూపి మంచి మనసుతో వారికి సహాయం చేయాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### నామినేషన్ ఫీజులు తగ్గించాలి

తెలంగాణ రాష్ట్రంలో త్వరలో పంచాయతీ నుండి పార్లమెంటు స్థాయి వరకు వార్డుమెంబర్, సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి, ఎంపిపి, జిల్లా పరిషత్ ఛైర్మన్, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు,రాజ్యసభ్యులు,రాష్ట్రంలో ముఖ్యమంత్రి పదవి, దేశంలో ప్రధాన మంత్రి పదవికి నూతన అభ్యర్థులు రానున్నారు. 2024వ సంవత్సరంలో ఎన్నికలు చాలా జరగనున్నాయి. ప్రస్తుతం ఉన్న నామినేషన్ ఫీజులను చాలా వరకు తగ్గించాలి. సామాన్య ప్రజలు ప్రజాస్వామికవాదులు పోటీ చేసే విధంగా దరఖాస్తు ఫీజులు ఉండాలి. జనరల్‌స్థానాలు, ఎస్సీ,ఎస్టీ, బిసి మహిళలు, వికలాంగులు అభ్యర్థులు పోటీ చేసే స్థానాలలో నామినేషన్ ఫీజులను తగ్గించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### రిజర్వేషన్‌ను అమలు చేయాలి

ఎట్టకేలకు మహిళా రిజర్వేషన్ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలపడం హర్షణీయం.దాదాపుగా పార్లమెంటులోని అన్ని పార్టీలు ఈ బిల్లును బలపరచడం మహిళా లోకం చారిత్రాత్మక విజయం అని అభివర్ణించకతప్పదు. ఆ తరువాత కనీసం సగం రాష్ట్రాల అసెంబ్లీలు దీనిని ఆమోదించాల్సి ఉంది. ఈ ప్రక్రియ ఎంత త్వరగా పూర్తయితే అంత మంచిది. బిల్లు చట్టరూపం దాల్చితేలోక్‌సభతోపాటు రాష్ట్రాలశాసనసభల్లో మహిళలకు 33 శాతం సీట్లు దాఖలుపడతాయి.ఇది ఒక్కరోజులో చోటుచేసుకున్న పరిణామం ఏమీకాదు. దశాబ్దాల తరబడి మహిళాలోకం చట్టసభల్లో రిజర్వేషన్ల కోసం పోరాడుతోంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మహిళా బిల్లు సరే! మరి ఒబిసి బిల్లు ఎక్కడ?

*దేశ జనాభాలో ఒబిసిలు యాభైరెండు శాతానికిపైగా ఉన్నారు.కులవృత్తులు ఆధారంగా ఈఒబిసిలు జీవనం సాగిస్తుంటారు.అభివృద్ధి చెందిన సాంకేతికతను ఆసరాచేసుకుని కార్పొరేట్‌శక్తులు ప్రవేశించడంతో ఒబిసిల కులవృత్తులు అత్యధికభాగం కుదేలయిపోయాయి. తద్వారా ఒబిసిల జీవనప్రమాణాలు నానాటికి దిగజారిపోతున్నాయి.ఒబిసిలకు విద్య,ఉద్యోగాలలో మూడుదశాబ్దాల క్రితం 1992లో ఇరవైఏడుశాతం రిజర్వేషన్లు కల్పించారు. నాటినుంచి నేటివరకు ఒబిసిల జనాభా దేశవ్యాప్తంగా రెండురెట్లు పెరిగింది. అయినా విద్య,ఉద్యోగాలలో ఒబిసి రిజర్వేషన్లు కేంద్రం పెంచకపోవడం ఆశ్చర్యకరం.*

**కైలసాని శివప్రసాద్**

మహిళలు దశాబ్దాల నుంచి ఎదురుచూస్తున్న చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించే నారీశక్తి వందన్ బిల్లు పార్లమెంటు ఉభయసభలలో దాదాపు ఏకగ్రీవంగా ఆమోదించబడింది.ఈ పరిణామం వెనుక భారతీయ జనతాపార్టీ అగ్రనాయకత్వం చొరవ,కృషి అధికంగా ఉన్నాయనడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ మహిళా బిల్లులో ఎస్సీ,ఎస్టీలకు ముప్పై మూడు శాతం కోటా కల్పించారు. అదే సమయంలో మహిళా బిల్లులో ఒబిసిల గురించి విస్మరించడం జరిగింది. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వానికి దేశంలోని ఒబిసిలు తమకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు, ఒబిసిల జనాభా లెక్కించడం, చట్టసభలలో జనాభా దామాషా ప్రకారం ఒబిసిలకు రిజర్వేషన్లు కల్పించడం, విద్య, ఉద్యోగ, పంచాయతీ రాజ్‌సంస్థ ఆధ్వర్యంలోని స్థానిక సంస్థలలో బిసిలకు ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ల శాతం పెంచడం, ప్రభుత్వ ఉన్నత ఉద్యోగాలలో, ఇండియన్ సివిల్ సర్వీస్ ఉద్యోగాల్లో, జడ్జీల నియామకాలలో ఒబిసిలకు రిజర్వేషన్లు కల్పించడం వంటి అనేక విజ్ఞప్తులు చేశారు. వాటిలోఒక్కదానిపై కూడా నరేంద్రమోడీ ప్రభుత్వం సానుకూలంగా స్పందించిన దాఖలాలు ఇప్పటివరకు లేవు. అదేవిధంగా ప్రస్తుత నారీశక్తి వందన్ బిల్లులో కూడా ఒబిసిలకు స్థానం కల్పించకపోవడంతో భారతీయ జనతాపార్టీ వ్యవహారశైలిపై రెండు తెలుగు రాష్ట్రాలతో పాటూ దేశవ్యాప్తంగా ఉన్న ఒబిసిలు రగిలిపోతున్నారు. దేశ జనాభాలో పురుషులతోపాటు సమానంగా మహిళలు యాభైశాతం ఉన్నారు. అదేవిధంగా అన్ని రంగాలలో పురుషులతో సమానంగా మహిళలు కూడా దూసుకుపోతున్నారని కచ్చితంగా చెప్పవచ్చు. అయినా దేశానికి స్వాతంత్ర్యం లభించి డెబ్బైఆరు సంవత్సరాలు గడిచినా మహిళల్లో అత్యధిక భాగం ఇంకా సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా నిరాధరణకు గురి అవుతూ సమాజంలో అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విధంగా నిరాధరణకు గురవుతున్న మహిళలకు రాజ్యాధికారంలో వాటా కల్పించినప్పుడు మాత్రమే మహిళలు పురుషులతోసమానంగా సమాజంలో మనుగడ సాగించే అవకాశం ఉంటుందని ప్రముఖ సామాజికవేత్తలు, మేధావులు, రాజకీయ నాయకులు అభిప్రాయపడ్డారు. అందులో భాగంగానే మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించే మహిళా బిల్లు పార్లమెంటు ఉభయసభల్లో ఆమోదం పొందబడింది. ఇది నిజంగా శుభపరిణామం. ఈ బిల్లును ప్రతి ఒక్కరూ ఆహ్వానించవలసిందే. అదే విధంగా దేశ జనాభాలో ఒబిసిలు యాభై రెండు శాతానికిపైగా ఉన్నారు. కులవృత్తులు ఆధారంగా ఈ ఒబిసిలు జీవనం సాగిస్తుంటారు. అభివృద్ధి చెందిన సాంకేతికతను ఆసరా చేసుకుని కార్పొరేట్‌శక్తులు ప్రవేశించడంతో ఒబిసిల కులవృత్తులు అత్యధికభాగం కుదేలయిపోయాయి. తద్వారా ఒబిసిల జీవన ప్రమాణాలు నానాటికి దిగజారిపోతున్నాయి. ఒబిసిలకు విద్య, ఉద్యోగాలలో మూడు దశాబ్దాల క్రితం 1992లో ఇరవై




ఏడు శాతం రిజర్వేషన్లు కల్పించారు. నాటి నుంచి నేటివరకు ఒబిసిల జనాభా దేశవ్యాప్తంగా రెండు రెట్లు పెరిగింది. అయినా విద్య, ఉద్యోగాలలో ఒబిసి రిజర్వేషన్లు కేంద్రం పెంచకపోవడం ఆశ్చర్యకరం. గత కొద్ది కాలంగా విద్య, ఉద్యోగాలలో జనాభా దామాషా ప్రకారం ఒబిసి రిజర్వేషన్లు పెంచమని అధికార పార్టీలకు ఒబిసి సంఘాలు పలుమార్లు విజ్ఞప్తి చేసినా అధికారంలో ఉన్న కేంద్రప్రభుత్వపెద్దలు ఈ విషయంలో నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. బిసిల సంక్షేమం కొరకు స్థానిక రాష్ట్రాలు నామమాత్రంగానే నిధులు కేటాయిస్తున్నాయి. యాభైరెండు శాతం పైగా జనాభా ఉన్న ఒబిసిలు ఇప్పటివరకు కేవలం పద్నాలుగు శాతం మాత్రమే రాజకీయంగా అవకాశాలు పొందారు. రాజ్యాధికారంలో వాటా లభించినప్పుడే సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా బలపడడంతోపాటూ అణగారిన తమ బతుకులు బాగుపడతాయని ఒబిసిలు అందరూ భావిస్తుండడం గమనార్హం. అందుకు అనుగుణంగా ఒబిసిలకు చట్టసభల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ల సాధన కొరకు గత నాలుగు దశాబ్దాలుగా అన్ని రకాల ఒబిసి సంఘాలు నిర్విరామ పోరాటాలు చేస్తూనే ఉన్నాయి. అయినా కేంద్రంలోని పెద్దలు ఒబిసిలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించే విషయంలో నామమాత్రంగా కూడా స్పందించిన దాఖలాలు ఇప్పటివరకు లేవు. ఒబిసిల జనగణన చేయడంలో కూడా కేంద్ర ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుంది. ప్రస్తుత నారీశక్తి వందన్‌మహిళా బిల్లులో ఒబిసి మహిళలకు కోటా కల్పించమని అధికార, ప్రతిపక్షం, తటస్థంగా ఉన్నపార్టీలలో అత్యధిక భాగం పార్టీలు పార్లమెంటు ఉభయ సభల్లో స్పష్టం చేశాయి. ఈ విషయంపై కేంద్రప్రభుత్వం గుంభనంగా వ్యవహరిస్తూ తన అభిప్రాయాన్ని ఇంతవరకూ బహిర్గతం చేయకపోవడం చర్చనీయాంశం. అదే సమయంలో ఇదే కేంద్రప్రభుత్వం అగ్రవర్ణాల వారిలో పది శాతం లేని ఆర్థికంగా వెనుకబడినవారికి విద్య, ఉద్యోగాలలో పదిశాతం రిజర్వేషన్లు కల్పించింది.ఒబిసిల సమస్యల పరిష్కారంలో కేంద్రప్రభుత్వం ఎందుకు అంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందో మేధావులకు సైతం అంతుచిక్కడం లేదు. కేంద్రప్రభుత్వ పెద్దలలోని అత్యధికభాగం సభ్యులలో అగ్రవర్ణ భావజాలం ఉవ్వెత్తున ఎగిసిపడుతుండడంతోనే తమ సమస్యల పట్ల ప్రభుత్వ పెద్దలు నిర్లక్ష్యవైఖరి అవలంభిస్తున్నట్లు దేశవ్యాప్తంగా ఉన్న ఒబిసిలు భావిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం మహిళా బిల్లులో ఒబిసిలకు కోటా కల్పించకపోయినట్లయితే అన్నివర్గాల ప్రజలు అదేవిధంగా భావించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు. చట్టసభల్లో ఒబిసిలకు రిజర్వేషన్లు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎందుకు సంకోచిస్తున్నట్లు? ఒబిసిలంటే కేంద్ర ప్రభుత్వ పెద్దలకు భయమా?చులకనా? లేక తమకుగడ్డం గీసేవాళ్లు,బట్టలు ఉతికేవాళ్లు, కల్లు తెచ్చేవాళ్లు, బట్టలు నేసేవాళ్లు ఇంటికి ఇటుకలు మోసే వాళ్లు భవిష్యత్తులో దొరకరని భావిస్తున్నారా?లేక వీళ్లుచట్టసభల్లో కూర్చోవడం ఇష్టంలేకనా?ఒబిసిలు చట్టసభల్లో రిజర్వేషన్లు అడిగేది రాజ్యాలు ఏలేందుకుకాదు,తమ బతుకులు బాగు చేసుకునేందుకు మాత్రమే అనేవిషయాన్ని కేంద్రప్రభుత్వ పెద్దలతోపాటు చట్టసభల్లో ఒబిసి రిజర్వేషన్లు వ్యతిరేకించే ప్రతిఒక్కరూ గ్రహించాలి. మహిళాబిల్లు ఆమోదించి ఒబిసిబిల్లును విస్మరిస్తే బిజెపి,ఒబిసి రిజర్వేషన్లు వ్యతిరేకించే ప్రతిరాజకీయ పార్టీరాబోయే ఎన్నికల్లో ఒబిసిల ఆగ్రహానికి గురిఅవుతాయని కచ్చితంగా చెప్పవచ్చు. ●

# పాత పెన్షన్ విధానం అమలు చేయాలి!

**వాసిలి సురేష్**

రెండువేల నాలుగుసంవత్సరంలో కేంద్రంలో, రాష్ట్రంలో పాత పింఛను విధానం స్థానంలో ప్రవేశపెట్టబడిన సిపిఎస్ విధానం ఉద్యోగుల పెన్షన్‌హక్కుని హరించివేసి ప్రమాదకర పథకమని నేడుసర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. సిపిఎస్ అమలులోకి వచ్చినప్పటి నుంచి ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తంచేస్తూ ఉద్యోగులు అసంతృప్తిని తెలియచేస్తున్నారు. అనేక రాష్ట్రాల్లోసిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలుచేస్తున్నారు. కానీ రాష్ట్రంలో గత ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చిన వారంరోజుల్లో సిపిఎస్ రద్దుచేసి పాతపెన్షన్ విధానం అమలుచేస్తామన్న రాష్ట్రప్రభుత్వం సిపిఎస్ స్థానంలో జిపిఎస్ అనే మరో కొత్తవిధానం ప్రవేశపెట్టింది. రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత విధానాన్ని కొనసాగించాలని మరోప్రత్యామ్నాయ మార్గాలు ఏవైనా ఒప్పుకునే ప్రసక్తే లేదని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. నిరసన కార్యక్రమాలు, కలెక్టరేట్లవద్ద ధర్నా కార్యక్రమాల కార్యాచరణ ప్రకటించాయి.రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల పెన్షన్ విషయంలో మరొక మారు పునరాలోచన చేయాలి.ఉద్యోగ ఉపాధ్యాయుల భవిష్యత్తు కోసం వారి జీవితాలను మెరుగుపరిచే జీవితభద్రతనిచ్చే పాతపెన్షన్ పథకంఅమలు పరచాలి. పాతపెన్షన్ విధానంవల్ల కలిగేలాభాలు ఏమిటంటే ప్రభుత్వంతో జీవితాంతం సంబంధంఉంటుంది. అంటే సంవత్సరానికి రెండు డిఏలు,ఐదేళ్లకు ఒకసారి పీఆర్సీతో పెన్షన్ పెంపు సౌలభ్యం ఉంటుంది.పదవీవిరమణ తరువాత కూడా హెల్త్‌కార్డులు వర్తిస్తాయి. ఉద్యోగులు పెన్షన్ కోసం నిర్వహణ ఛార్జీలు చెల్లించనక్కర్లేదు. పెన్షన్ కొరకు ఉద్యోగి ప్రతినెలా చందా చెల్లించనవసరం లేదు. పదవీ విరమణ తరువాత ఉద్యోగి మరణించినా కూడా వారి కుటుంబానికి ప్రభుత్వం తోడుగా ఉంటుంది. జీవితాంతం పెన్షన్ సౌకర్యం కమ్యూటేషన్ సౌలభ్యం ఉంది. గ్రాట్యుటీ, ఫ్యామిలీ పెన్షన్ ఉంటుంది. ఫ్యామిలీ పెన్షన్ కొరకు ఉద్యోగి ఒక్కరూపాయి చెల్లించనవసరం లేదు. కాంట్రి



బ్యూటరీ పెన్షన్ పథకం విధానం వల్ల కలిగే నష్టాలు ఏమిటంటే పదవీ విరమణ తరువాత ఉద్యోగికి, ప్రభుత్వానికి సంబంధం ఉండదు.పదవీ విరమణ తరువాత డిఏలు, పీఆర్సీ వర్తించవు. ఉద్యోగి ప్రతినెలా బేసిక్ పే, డిఏపై పదిశాతం అమౌంట్ చెల్లించాలి. పి.ఎఫ్.ఆర్.డి.ఏకు ఉద్యోగి, ప్రతి సంవత్సరం నిర్వహణ ఛార్జీలు చెల్లించాలి. పదవీ విరమణ తరువాత హెల్త్‌కార్డులు వర్తించవు. షేర్ మార్కెట్ ఆధారిత పెన్షన్. అది కూడా 70 సంవత్సరాల వరకే. పదవీ విరమణ తరువాత తీసుకునే అరవై శాతం అమౌంట్‌కు పన్ను చెల్లించాల్సి ఉంటుంది.మిగిలిన నలభై శాతం అమౌంట్‌తో అన్యూటీ ప్లాన్‌లు కొనవలసి ఉంటుంది. పెన్షన్‌కు ఎటువంటి గ్యారంటీ లేదు. పదవీ విరమణ తరువాత ఉద్యోగి మరణిస్తేవారి కుటుంబానికి దిక్కులేదు. ఫ్యామిలీ పెన్షన్ వర్తించదు.ఉద్యోగం చేస్తూ మరణించిన సిపిఎస్ ఉద్యోగి కుటుంబానికి మాత్రమే ఫ్యామిలీ పెన్షన్‌వర్తిస్తుంది.అయితే అప్పటివరకు సిపిఎస్ ఉద్యోగి కాంట్రిబ్యూషన్ మొత్తాన్ని ప్రభుత్వానికి జమ చేయాలి. పదవీ విరమణ తరువాత కూడా ప్రభుత్వ పథకాలకు అనర్హులు. గ్రాట్యుటీ వర్తిస్తుంది.గ్యారంటీ పెన్షన్ స్కీమ్ విధానం వల్ల కలిగే నష్టాలు ఏమిటంటే పెన్షన్ కొరకు పది శాతం చందా తప్పకుండా చెల్లించాలి.పెన్షన్ అంటే ఉద్యోగికి రిటైర్మెంట్ తరువాత ప్రభుత్వం చెల్లించే భరణంలేదా జీవనభృతి.ఉద్యోగి నుండి చందా తీసుకుంటే దానిని పెన్షన్ అనిఎలా పిలుస్తారు? రిటైర్మెంట్ తరువాత యాభైశాతం పెన్షన్ కావాలంటే ఉద్యోగి తనప్రాన్ అకౌంట్‌లో అప్పటివరకు దాచుకున్న మొత్తం డబ్బును ప్రభుత్వానికి ఇచ్చేయాలి. సిపిఎస్ ఉద్యోగి డబ్బును మొత్తం ప్రభుత్వం తీసుకుని నెలసరివాయిదాలు చెల్లించినట్లు నెలనెలా అకౌంట్‌లోవేస్తారు. పూర్తియాభైశాతం పెన్షన్‌కావాలంటే 33 సంవత్సరాల సర్వీసు పూర్తిచేసి ఉండాలి. యాభైశాతం పెన్షన్ కావాలంటే పాక్షిక ఉపసంహరణ చేసి ఉండకూడదు. డిఏలు వర్తిస్తాయి. పీఆర్సీ వర్తించదు.మినిమం పెన్షన్ పదివేలరూపాయలుగా ఉంటుంది.ఫ్యామిలీ పెన్షన్ వర్తిస్తుంది.అయితే ఉద్యోగి ప్రాన్ అకౌంట్‌లోని మొత్తం డబ్బును ప్రభుత్వానికి ఇచ్చేయాలి. రిటైర్మెంట్ తరువాత హెల్త్‌కార్డుల అమలు గురించి క్లారిటీ లేదు. అడిషనల్ క్వాంటంఆఫ్ పెన్షన్‌వర్తించదు. పదవీవిరమణ తరువాత సిపిఎస్ ఉద్యోగి మరణిస్తే వారి కుటుంబానికి ఫ్యామిలీ పెన్షన్ వర్తింపు గురించి క్లారిటీలేదు.సిపిఎస్ జిపిఎస్ వద్దు. 1980 పెన్షన్ రూల్స్‌ప్రకారం ఉన్న పాతపెన్షన్ మాత్రమే ఇవ్వాలి. ●

# జి-20 విజయంతో పెరిగిన భారత్ కీర్తి!



**వుప్పల నరసింహం**
**సీనియర్‌జర్నలిస్టు**

ప్రతిష్టాత్మక జి-20 శిఖరాగ్ర సదస్సు అత్యంత వైభవంగా గతవారం సంపన్నమైంది.అధ్యక్ష స్థానంలోని భారత్ తనను తాను ఎంతో గొప్పగా ఆవిష్కరించుకుంది. కూటమి చరిత్రలో కనివినీ ఎరుగని రీతిలో శిఖరాయమానంగా సదస్సు నిర్వహించి సభ్యదేశాల మన్ననలు పొంది, మనసులు గెలుచుకుంది. కేవలం బాహ్య అలంకరణ, సౌందర్యమే గాక, భారత తాత్వికత, దార్శనికత అడుగడుగునా ఆహుతులను అబ్బురపరిచింది. విశ్వశ్రేయస్సు విశ్వకల్యాణమే శ్వాసగా భావించే భారతీయ ఆత్మను ఎంతో శక్తిమంతంగా భారత్ ప్రదర్శించింది. ఇక అన్నిదేశాల ఏకాభిప్రాయ సాధనతో రూపొందించిన 'ఢిల్లీ డిక్లరేషన్'నూ అది ప్రతిఫలించడం మహాద్భుతం. ఒకే భూమి, ఒకే కుటుంబ, ఒకే భవిష్యత్,వెరసి వసుధైక కుటుంబమ్ అన్న మానవీయ పరిమళం సదస్సు ప్రాంగణమంతా గుబాళించింది. ఇదేకదా భారతీయత అంటే, ఇదే కదాగాయపడిన దేశాలకు విశ్వసనీయత ఒదార్పు మలాం రాయడమంటే.భూగోళపు ఉత్తర, దక్షిణ ప్రాంత దేశాలమధ్య అంతరాలు అంతరించి సమస్త మానవాళి వికాసనమే కీలకమని అందరి గుండెలకు హత్తుకునేలా భారత్ వివరించి చెప్పిన వైనం. విశ్వకళ్యాణానికి బీజం వేసినట్టయింది. ఇది యుద్ధాల శకం కాదు. అణుయుద్ధాల కాలం అసలే కాదన్న భారత్ మాట ప్రపంచానికి శిరోధార్యం కావడం భారత తాత్వికత సాధించిన తాజా ఘన విజయం. ప్రకృతి ప్రకోపాలు, ఆర్థిక సంక్షోభాలు, విశ్వాసలేమితో ఏర్పడే ఉద్రిక్తతలు, ఇలాగే కొనసాగితే అంతిమంగా మిగిలేదేమిటి? అని ఆత్మపరిశీలన చేసుకుని సరైన నిర్ణయం తీసుకునేందుకు ప్రధాని మోడీ ప్రదర్శించిన చాణక్యం,నైపుణ్యం, దౌత్య బలం ఎంతో గొప్పఫలితాల్ని ఇచ్చింది.ప్రపంచంలోని అధిక జనాభా, 85శాతం జిడిపి గల ఈ కూటమికి జవసత్వాలు అందించడమేకాక, దిశానిర్దేశం చేస్తూ అరుదైన ఉత్ప్రేరక మంత్రంలా 'డిక్లరేషన్' రూపొందించడం అత్యంత కఠినమైన కసరత్తు అయినప్పటికీ దిగ్విజయంగా పూర్తిచేసి భారత విద్వత్‌ను, విశిష్ట,విశేష మేధస్సును ప్రపంచానికి చాటి చెప్పినట్టయింది. తాజాగా ఆఫ్రికా దేశాల యూనియన్ (ఏయూ)కు శాశ్వత సభ్యత్వం అందరి ఆమోదంతో కల్పించడంతో భారత్ దౌత్యనైపుణ్యం అంకితభావం మరింతగా ద్యోతకమైంది. ఆఫ్రికాలోని పేదదేశాలకు అన్ని విధాలా అండగా నిలవాల్సిన ఆవశ్యకతను గుర్తించి అటుగా బలమైన అడుగులు వేయడం భారత తాత్వికతకు మరో గొప్ప నిదర్శనమే చెప్పాలి. ఆర్థిక అంతరాలు, వెనుకబాటుతనం, వివక్ష, వెలివేత 21వ శతాబ్దపు ప్రజాస్వామ్యయుగంలో ఏమాత్రం అభిలషణీయం కాదని మొత్తం ప్రపంచంపై దానిప్రభావం నకారాత్మకంగా పడుతుందని చాటిచెప్పి దాఖలాలు చూపి ఆయా దేశాలను ఆర్థికంగా, సాంకేతిక పరిజ్ఞానంతో ఆదుకోవడానికి అనుసంధానం చేయడానికి భారత్ అందరిని ఒప్పించింది. నిజమైన స్వాతంత్ర్యం తమకు ఇప్పుడే లభించినట్లుగా 'ఏయూ'లోని పలు దేశాలు సంతోషంగా సంబరాలు చేసుకోవడమంటే ఇది భారత్ సాధించిన ఘన విజయంగా భారతీయతలోని చెదిరిపోని చెరిగిపోని మానవీయ లక్షణమని భావించాలి. అగ్రరాజ్యం అమెరికాసైతం భారత ప్రతిపాదనలకు, దృక్పథానికి ఎక్కడా అడ్డంకులు సృష్టించకుండా సహకరించడమంటే భారత్ విలక్షణ శక్తి, సంపన్నతే అందుకు కారణమన్నా అతిశయోక్తి అవదు.రుణవితరణ, ఆర్థిక సంస్థ పునర్వ్యస్థీకరణ సంస్కరణలకు సైతం అమెరికాతోసహా అన్నిదేశాలు అంగీకరించడం గమనార్హం. దీనివల్ల పేదదేశాలకు ఎంతో మేలుకలుగుతుంది. వాటి ఆర్థిక వికాసానికి బాటలు పడతాయి. సమ్మిళిత వృద్ధి జరుగుతుంది. అంతిమంగా మానవ వికాసం కొత్తఉషస్సులా తేజోవంతమవుతుంది. కూటమి లక్ష్యం ఇదేకదా. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ పాలం విమానాశ్రయం నుంచి నేరుగా ప్రధాని మోడీ అధికార నివాసానికి చేరుకుని అక్కడ ద్వైపాక్షిక చర్చలు జరిపి జి-20 సదస్సు చక్రం కదలికకు అంకురార్పణ చేయడం, అనంతరం అప్రతిహతంగా ప్రపంచం అబ్బురపడేలా, విరోధులు సైతం ఊపిరి బిగపట్టి వీక్షించేలా భారతమంటపం కళకళలాడింది. తళుకులీనింది. తాండవమాడే అంతెత్తు నటరాజమూర్తిని దాటుకుని, పచ్చికబయళ్లు, ఫౌంటేన్లు, భారతీయ సంగీత ఝరిని ఆస్వాదిస్తూ లోపలికి అడుగిడి మయసభను చూస్తున్నామా? అన్న విస్మయంతో అతిథులు ఉత్తేజితులయ్యారంటే ఎంతమాత్రం అతిశయోక్తి కాదు. మంటపం అంటేనే శుభసూచకం, భారతీయ సంస్కృతికి పర్యాయపదంగా ధ్వనించే శోభస్కర మాట. దాన్ని మరింత శోభాయమానం చేసేలా ఐదువేల ఏళ్ల భారతీయ, ప్రజాస్వామ్య, సంప్రదాయ సాంస్కృతిక, కుడ్యచిత్రాలు, వర్ణచిత్రాలు, ఆధునిక కృత్రిమ మేధ(ఏఐ) మాధ్యమంలో చరిత్రను,సమాచారాన్ని పొందుపరిచి ప్రజాస్వామ్యానికి భారత్ తల్లిలాంటిదని సభ్యదేశాలకు చూపడంతో, భారతీయ ఆత్మఎంత విశిష్టమైనదో, ఇక్కడి నీరు, గాలి ఎంత పవిత్రమో చాటిచెప్పడంతో ప్రతినిధుల జ్ఞానచక్షువులు విప్పారాయన్నా పొరపాటవదు. కోణార్క్ సూర్యదేవాలయానికి చెందినరథచక్రం బ్యాక్‌డ్రాప్‌గా (నేపథ్యంలో) ప్రధాని ఆహుతులకు స్వాగతం పలికి ఆ శిల్పకళ విశిష్టతను, చారిత్రక వైభవాన్ని వివరించడం,అలాగే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అతిథుల కిచ్చిన విందు సందర్భంలో వేల ఏళ్లనాటి నలంద విశ్వవిద్యాలయం ఆనవాళ్ల బ్యానర్‌ను బ్యాక్ డ్రాప్‌గా ఏర్పాటు చేయడం, జ్ఞానానికి, పరిశోధనలకు, భారత్ క్రీస్తు పూర్వం నుంచే పెద్దపీట వేసి ప్రపంచాన్ని ఆకర్షించిన అంశాన్ని ప్రధాని అందరికి దగ్గరుండి క్లుప్తంగా వివరించడం,ఇక రెండవరోజు రాజ్‌ఘాట్‌లో జాతిపితకు ప్రపంచప్రముఖ నాయకులు పుష్పాంజలి ఘటించే సందర్భంగా సబర్మతీ ఆశ్రమం బ్యానర్‌ను బ్యాక్‌డ్రాప్‌గా ఏర్పాటు చేయడం, దానిగూర్చి వివరించడంతో సంపూర్ణత సమకూరినట్టయింది. వైవిధ్యభరిత అనుభూతిని అతిథులు పొందారు.ఇక బ్రిటన్ ప్రధాని రిషిసునాక్ ఢిల్లీలోని అక్షరధామ్ మందిరాన్ని సందర్శించి సాష్టాంగ ప్రణామం చేయడం భారతీయ సంస్కృతికి,సంప్రదాయానికి ఆయనిచ్చే విలువ,గౌరవం మరోసారి రుజువైంది. సదస్సు సందర్భంగా ఇది హైలైట్‌గా నిలిచింది. అలాగే జపాన్ ప్రధాని సతీమణి కంచిపట్టుచీరకట్టి భర్తతోపాటు వేదికపైకి రావడం అందరిని అబ్బురపరిచిన మరో అంశం. భారతీయత పట్ల అనురక్తి, ఆసక్తిని ఆమె అలా వ్యక్తపరిచారు. అంతర్జాతీయ ద్రవ్యనిధి ఉన్నతాధికారి గీతాగోపీనాథ్ కూడా చీరకట్టుతో మన ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో కనిపించారు. 'భారతీయత' అతిథులను కమ్మేసిందంటే ఏమాత్రం పొరపాటు అవదు. సదస్సుల్లో కీలక పరిణామం భారత్ మిడిల్‌ఈస్ట్ (అరబ్బు దేశాలు) మీదుగా యూరప్-ఇజ్రాయిల్‌కు రైలు సముద్ర మార్గం కారిడార్ ఏర్పాటుకు అంగీకారం కుదరడం. దీంతో అనేక పేద దేశాలు వాణిజ్యపరంగా ఇతరత్రా లబ్ధిపొందడమే గాక ప్రధాన స్రవంతిలో చేరిన భావన వారిలో కలుగుతుంది. ఇలాంటిదే చైనాకు చెందిన 'బిల్డ్‌రోడ్డు' ప్రాజెక్టునుంచి ఇటలీ వైదొలుగుతున్నట్టు, ఈ సందర్భంగా ప్రకటించడంతో ఆ ప్రాజెక్టుపూర్తిగా అయోమయంలో పడినట్లు పరిశీలకుల భావన.భారత ప్రతిపాదిత ప్రాజెక్టు పెద్దఎత్తున స్వాగతం పలుకుతున్నారు. ఏదిఏమైనా ఇంతటి చారిత్రాత్మక అపురూప సదస్సునిర్వహణ, కత్తులు దూసుకునే వారిని కలహాలతో కాలంగడిపే వారిని ఏకాభిప్రాయానికి తీసుకొచ్చి విజయవంతంగా డిక్లరేషన్ రూపొందించడం వెనుక మన విదేశాంగ మంత్రుల అవిశ్రాంత శ్రమ దాగిఉంది. ప్రధాని వారందరికి వేదికపై నుంచే ధన్యవాదాలు పలికి వారిలో నూతనోత్సాహం నింపారు. ఏ ప్రమాణంతో చూసినా, ఏ కొలమానంతో కొలిచినా ఇదో మిలినీయం మిరాకిల్ అని చెప్పకతప్పదు. దీనివెనుక 'భారతీయ ఆత్మ' దాగి ఉందని జగత్ అంతటికీ భారత కీర్తి వ్యాపించిందని మరువరాదు. ●

# విద్యార్థుల దారుణ హత్యతో వేడెక్కిన మణిపూర్: పెల్లుబికిన నిరసనలు



**ఇంఫాల్, సెప్టెంబరు 26:** ఇప్పుడిప్పుడే ఆంక్షల చట్రం నుండి బయటపడుతోన్న మణిపూర్‌లో తాజాగా వెలుగులోకి వచ్చిన విద్యార్థుల హత్య దృశ్యాలు సంచలనంగా మారాయి. దాంతో ఒక్కసారిగా నిరసనలు పెల్లుబికాయి. రాజధాని నగరం ఇంఫాల్‌లో వందలాది మంది విద్యార్థులు వీధుల్లోకి వచ్చి ఆ దారుణాన్ని నిరసించారు. జాతుల మధ్య వైరంతో అట్టుడికిపోతున్న ఈశాన్య రాష్ట్రం మణిపుర్‌లో అల్లర్ల సమయంలో చోటుచేసుకున్న ఈ దారుణం ఇంటర్నెట్‌పై ఆంక్షలు ఎత్తివేయడంతో వెలుగులోకి వచ్చింది. మృతులు మైతేయ్ వర్గానికి చెందిన 17 యేళ్ల అమ్మాయి, 20 యేళ్ల అబ్బాయిగా గుర్తించారు. వారిని సాయుధులు కిడ్నాప్ చేసి, హత్య చేసినట్లుగా తెలుస్తోంది. పొదల మధ్యలో విద్యార్థుల మృతదేహాలను పడేసిన మరో ఫొటో కూడా వైరల్ అయింది. దీంతో ఈ ఘటన మరోసారి దుమారం రేపింది. ఇది తోటి విద్యార్థుల ఆగ్రహానికి దారితీసింది. దాంతో వందలాది మంది విద్యార్థులు ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ నివాసంవైపు దూసుకెళ్లేందుకు యత్నించగా భద్రతా సిబ్బంది వారిని చెదరగొట్టేందుకు టియర్ గ్యాస్ షెల్స్,స్మోక్ బాంబ్స్‌ను వాడాల్సి వచ్చింది. పోలీసులు లాఠీ చార్జి చేయడంతో 30 మంది గాయపడ్డారని, వారిలో ఎక్కువ మంది బాలికలే ఉన్నారని మీడియా కథనాలు పేర్కొన్నాయి. గాయపడినవారిని వెంటనే ఆసుపత్రులకు తరలించారు. జులై 6వ తేదీన ఆంక్షలు సడలించడంతో అమ్మాయి నీట్ కోచింగ్ నిమిత్తం ఇంటి నుంచి బయటకు వెళ్లింది. పరిస్థితులు సద్దుమణిగాయని భావించిన ఆమె తర్వాత తన స్నేహితుడితో బైక్‌పై లాంగ్ డ్రైవ్‌కు వెళ్లింది. ఇక అప్పటి నుంచి వారి జాడలేకుండా పోయింది. వారు ఇంఫాల్‌కు సమీపంలోని నంబోల్‌వైపు వెళ్లినట్లు సిసిటివి కెమెరాల్లో రికార్డ్ అయిందని పోలీసులు అప్పట్లో వెల్లడించారు. ఈ క్రమంలోనే సాయుధులు వారిని కిడ్నాప్ చేసి హత్య చేసి ఉండవచ్చని భావిస్తున్నారు.

# బెంగళూరు బంద్, వెయ్యిమందికి పైగా అరెస్టు



**బెంగళూరు, సెప్టెంబరు 26:** కావేరీ నీటిని తమిళనాడుకు విడుదల చేయరాదంటూ కన్నడనాట ఆందోళనలు తీవ్రస్థాయిలో కొనసాగుతున్నాయి. తమిళనాడుకు 5 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలన్న కావేరీ వాటర్ మేనేజ్‌మెంట్ అథారిటీ ఆదేశాలపై రైతు సంఘాలు భగ్గుమంటున్నాయి. మంగళవారం బెంగుళూరు బంద్‌కు పిలుపునిచ్చిన రైతు సంఘాలు శుక్రవారం రాష్ట్రవ్యాప్త బంద్‌కు సిద్ధమయ్యాయి. ఈ నేపథ్యంలో బెంగళూరులోని విధాన సౌధ నుంచి రాజ్‌భవన్ వైపు నిరసనకారులు ప్రదర్శన చేపట్టగా నిషేదాజ్ఞలు ఉల్లంఘించారన్న కారణంగా దాదాపు 1000 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కర్ణాటక జలసంరక్షణ సమితి సారథ్యంలో రైతు సంఘాలు, కన్నడ అనుకూల సంఘాలు చేపట్టిన ఈ బంద్‌కు బిజెపి, జెడిఎస్ మద్దతు ప్రకటించాయి. ఈ బంద్ నేపథ్యంలో కన్నడ అనుకూల సంస్థలు ఫ్రీడమ్ పార్కు, రాజ్‌భవన్, టౌన్‌హాల్ వద్ద నిరసనలు చేపట్టాలని రైతు, పలు కన్నడ సంఘాలు భావించగా పోలీసులు మాత్రం ఫ్రీడమ్ పార్కులో మాత్రమే అనుమతిస్తామని చెప్పారు. శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా కాటన్‌పేట బద్ధ భారీగా పోలీసులను మోహరించారు. అత్యవసర సర్వీసులు మినహా మిగతా దుకాణాలన్నింటినీ మూసివేశారు. మరోవైపు నగరంలోని అన్ని పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటిస్తూ బెంగళూరు అర్బన్ జిల్లా డిప్యూటీ కమిషనర్ కెఎ దయానంద్ ఆదేశాలు ఇచ్చారు. అయితే క్యాబ్ సర్వీసులు ఈ రోజు యథాతథంగా నగరంలో నడుస్తాయని, ఓలా, ఉబర్ డ్రైవర్లు, ఓనర్ల అసోసియేషన్ అధ్యక్షుడు తన్వీర్ పాషా ఇప్పటికే స్పష్టం చేశారు. నగరంలో హోటళ్లు, రెస్టారెంట్లు తెరిచే ఉన్నప్పటికీ బెంగళూరు హోటళ్ల సంఘం తమ బాధ్యతగా ఈ బంద్‌కు మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపింది. శుక్రవారం నాటి రాష్ట్రవ్యాప్త బంద్ నేపథ్యంలో హోటళ్లు మూతపడే అవకాశం ఉంది. ఆటో డ్రైవర్లు సైతం నేటి బెంగళూరు బంద్‌కు మద్దతు తెలిపినట్లు సమాచారం, అటు, వాల్‌మార్ట్, గూగుల్, ఐబిఎం, యాక్సెంచర్ వంటి ప్రపంచ దిగ్గజ సంస్థలు బెంగళూరులోని తమ ఉద్యోగులు ఈ రోజు ఇంటి నుంచే పనిచేయాలని సూచించాయి. కర్ణాటక, తమిళనాడు మధ్య కావేరీ జలాల కోసం జగడం బ్రిటిష్ కాలం నుంచే కొనసాగుతోంది.

# అరుణాచల్ ఇప్పటికీ, ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే: అనురాగ్ ఠాకూర్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** అరుణాచల్‌ప్రదేశ్ ఇప్పటికీ, ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమేనని కేంద్ర క్రీడలశాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ స్పష్టం చేశారు. దీనిపై వెనక్కితగ్గే ప్రసక్తేలేదని ఆయన అన్నారు. హాంగ్‌జౌ వేదికగా జరుగుతున్న 19వ ఆసియా క్రీడల్లో పాల్గొనేందుకు వెళ్లిన అరుణాచల్‌ప్రదేశ్‌కు చెందిన ముగ్గురు అథ్లెట్లకు చైనా వీసా నిరాకరించడంపై ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఒలింపిక్ చార్టర్ ప్రకారం ఆసియా క్రీడలకు ఆతిథ్యం ఇస్తున్న దేశం అందులో పాల్గొనే అథ్లెట్లకు ఖచ్చితంగా వీసా మంజూరు చేయాలన్నారు. కానీ, ప్రస్తుతం ఆసియా క్రీడలకు ఆతిథ్యమిస్తున్న చైనా ఉద్దేశపూర్వకంగానే ఆ ముగ్గురు అథ్లెట్లకు వీసా, అక్రిడిటేషన్ నిరాకరించిందని విమర్శించారు. అరుణాచల్‌ప్రదేశ్‌ను దక్షిణ టిబెట్ అని పిలుస్తున్న డ్రాగన్, ఆసియా క్రీడల్లో పాల్గొనేందుకు వెళ్లిన ముగ్గురు అరుణాచల్ అథ్లెట్లకు వీసాలు నిరాకరించడంపై విమర్శలు వచ్చిన సంగతి తెలిసిందే. దీనిపై భారత్ తీవ్రంగా స్పందించింది. ఉద్దేశపూర్వకంగానే చైనా ఈ చర్యలకు దిగిందని అధికారికంగా ఫిర్యాదు చేసింది. భారత్ అథ్లెట్లపై వివక్ష చూపడం సరికాదన్న అనురాగ్ ఠాకూర్ తన చైనా పర్యటనను కూడా రద్దు చేసుకున్నారు.

# అయోధ్య రామమందిరం డిసెంబర్‌లో పూర్తి, జనవరిలో ప్రారంభోత్సవం

### రామాలయ నిర్మాణ కమిటీ చైర్‌పర్సన్ నృపేంద్ర మిశ్రా

**లక్నో, సెప్టెంబరు 26:** అయోధ్యలో భవ్య రామ మందిరం నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మూడంతస్తుల ఈ ఆలయం గ్రౌండ్ ఫ్లోర్ డిసెంబర్ చివరి కల్లా పూర్తవుతుందని రామాలయ నిర్మాణ కమిటీ చైర్‌పర్సన్ నృపేంద్ర మిశ్రా తెలిపారు. వచ్చే ఏడాది జనవరి 22న ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం ఉండవచ్చని అన్నారు. జనవరి 20 నుంచి 24 మధ్య ఏరోజైనా ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాల్గొంటారని, ఖచ్చితమైన తేదీని ప్రధానమంత్రి కార్యాలయం ఇంకా తెలియజేయలేదని చెప్పారు. ఆలయ నిర్మాణ పనులపై మిశ్రా మాట్లాడుతూ, ఆలయ శిఖరానికి సంబంధించిన డిజైన్ వర్క్ జరుగుతోందని, ఏటా శ్రీరామనవమి రోజున గర్భాలయంలోని దేవతావిగ్రహాలపై సూర్యకిరణాలు ప్రసరించేలా దీన్ని డిజైన్ చేస్తున్నారని చెప్పారు. బెంగళూరులో శిఖర నిర్మాణం జరుగుతోందని, సైంటిస్ట్‌ల పర్యవేక్షణలో డిజైన్‌వర్క్ జరుగుతోందన్నారు. ఇందుకోసం రూర్కీలోని సెంట్రల్ బిల్డింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, పుణెలోని మరో ఇన్‌స్టిట్యూట్ కలిసి కంప్యూటరైజ్డ్ ప్రోగ్రాం రూపకల్పన చేస్తున్నట్లు తెలిపారు. కాగా, అయోధ్యరామాలయం రామ్‌లల్లా విగ్రహాన్ని గర్భగుడిలో ప్రాణప్రతిష్ఠ చేసే కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీని శ్రీరామ్ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్టు లాంఛనంగా ఆహ్వానించనుంది. జనవరి 14వతేదీ మకరసంక్రాంతి తర్వాత రామ్‌లల్లా ప్రాణప్రతిష్ఠ ప్రక్రియ ప్రారంభంపై నిర్ణయం తీసుకోనుంది.



పదిరోజుల పాటు ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాలు ఉంటాయి. ప్రాణప్రతిష్ఠ అనంతరం జనవరి 24 నుంచి భక్తులకు దర్శనానికి అనుమతించే వీలుంది. కాగా, ప్రాణప్రతిష్ఠకు ఎందర్ని ఆహ్వానించనున్నారని అడిగినప్పుడు సాధువులు, సంతులు, రామాలయ ఉద్యమంతో ముడిపడిన వ్యక్తులతో సహా 10,000 మందితో ప్రాథమిక జాబితా సిద్ధం చేస్తున్నామని మిశ్రా తెలిపారు.

# బకాయిల వివాదం, 50 లక్షల లెటర్లతో తృణమూల్ సిద్ధం!

**కోల్‌కతా, సెప్టెంబరు 26:** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల విడుదల విషయంలో పశ్చిమబెంగాల్, కేంద్రప్రభుత్వం మధ్య వివాదం కొనసాగుతూనే ఉంది. రాష్ట్రానికి రావాల్సిన బకాయిలను విడుదల చేయాలని పశ్చిమబెంగాల్ పోరాడుతుంది అని తృణమూల్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి అభిషేక్ బెనర్జీ పేర్కొన్నారు. మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న ఢిల్లీలోని రాజ్‌ఘాట్‌లో నివాళులు అర్పించడంతోపాటు మరుసటి రోజు నగరంలో



డిమాండ్ చేస్తూ దేశ రాజధానిలో తృణమూల్ కాంగ్రెస్ భారీ నిరసనకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలోనే 50 లక్షల లెటర్లను కేంద్ర మంత్రికి పంపించనున్నట్లు తెలిపింది. ఉపాధిహామీ పథకం కింద పని చేస్తున్నప్పటికీ బకాయిలు మాత్రం విడుదల చేయడంలేదు. అందుకే కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాయాలని నిశ్చయించాం. ఇప్పటివరకు 50 లక్షల లేఖలను సేకరించాం. ప్రధాని మోడీ కార్యాలయంతోపాటు కేంద్ర మంత్రి గిరిరాజ్‌సింగ్‌కు వీటిని పంపిస్తాం. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం చేస్తోన్న అన్యాయానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపడతామన్నారు. ఉపాధి హామీ పథకంతోపాటు గ్రామీణ్ ఆవాస్ యోజనకు సంబంధించి రాష్ట్రానికి రావాల్సిన రూ.50వేల కోట్లను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిలుపుదల చేసిందంటూ తృణమూల్ కాంగ్రెస్ ఆరోపిస్తోంది. దీంతో దేశ రాజధానిలో నిరసనలకు సిద్ధమైంది. ఇందుకు అనుమతికోసం ప్రయత్నించినప్పటికీ ఇప్పటివరకు రాలేదని సమాచారం. ఈ క్రమంలోనే కేంద్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి గిరిరాజ్‌సింగ్‌కు లేఖలను పంపిస్తామని తృణమూల్ కాంగ్రెస్ వెల్లడించింది.

# ఆధారాలు లేకుండా ట్రూడో ఆరోపణలా?: భారత్‌కు మద్దతుగా శ్రీలంక

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** కెనడాతో వివాదం విషయంలో భారత్‌కు పొరుగుదేశమైన శ్రీలంక నుంచి మద్దతు లభించింది. ఆ దేశ విదేశాంగ శాఖ మంత్రి అలీ సబ్రీ తాజాగా ఓ ఆంగ్ల వార్త సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. జస్టిన్ ట్రూడో ఎటువంటి ఆధారాలు ఇవ్వకుండా దారుణమైన ఆరోపణలు చేస్తున్నారని అభిప్రాయపడ్డారు. కొందరు ఉగ్రవాదులకు కెనడా సురక్షితమైన అడ్డాగా మారింది. ఎటువంటి ఆధారాలు లేకుండానే కెనడా ప్రధాని దారుణమైన ఆరోపణలతో ముందుకొచ్చినట్లు అనిపిస్తోంది. ఇలాంటి ఆరోపణలనే శ్రీలంకపై కూడా వేశారు. మా దేశంలో ఎటువంటి హత్యాకాండ జరగలేదని అందరికీ తెలుసు. బలహీనమైన ఆరోపణలతో ట్రూడో ముందుకు రావడాన్ని చూసి నేనేమీ ఆశ్చర్యపోలేదు. నాజీలతో కలిసి పనిచేసిన వారికి ట్రూడో స్వాగతం పలకడం నిన్న చూశాను. అందుకనే ఆయన చర్యలు ప్రశ్నార్థకం అని వ్యాఖ్యానించారు. చైనా పరిశోధన నౌక షియాన్ 6 అక్టోబర్‌లో శ్రీలంకకు రానుంది. ఈ నేపథ్యంలో భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. దీనిపై శ్రీలంక మంత్రి అలీ సబ్రీ మాట్లాడుతూ తాము అనుమతులు ఇవ్వడానికి ఓ విధానం ఉందని పేర్కొన్నారు. తాము భారత్ సహా మిత్రదేశాలను సంప్రదిస్తామన్నారు. గతంలో కూడా ఇటువంటి చర్చ చాలాకాలం జరిగింది. మేము ఒక ఎస్ఓపి తో ముందుకు వచ్చాం. దీనిని తయారు చేసే సమయంలో మేము మిత్రులను సంప్రదించాము. వీటిల్లో భారత్ కూడా ఉంది. ఈ నేపథ్యంలో చైనా నౌక మా నిబంధనలు పాటిస్తే ఎటువంటి సమస్య లేదు. పాటించకపోతే మాత్రం మాకు అభ్యంతరాలున్నాయి. నాకు తెలిసినంతవరకు షియాన్ 6కు అనుమతులు ఇవ్వలేదు. చర్చలు జరుగుతున్నాయి. భారత్ ఆందోళనలు వాస్తవమైనవి. మాకు అవి చాలా ముఖ్యం. మా ప్రదేశాన్ని శాంతియుతంగా ఉంచాలని మేము ఎప్పుడూ చెబుతుంటాం అని పేర్కొన్నారు. విదేశీ నౌకలు, విమానాలు శ్రీలంక పరిధిలో ప్రయాణించే సమయంలో ఎస్ఓపిని పాటించాల్సిందేనన్నారు. చైనాకు చెందిన పరిశోధన నౌక షియాన్6 అక్టోబర్‌లో శ్రీలంక తీరంలో లంగరేయనుంది. ఇక్కడ ఆ నౌక పలు పరిశోధనలు నిర్వహించనుంది. మరోవైపు అమెరికా అండర్ సెక్రటరీ విక్టోరియా నూలాండ్ ఇటీవల శ్రీలంక విదేశాంగ శాఖ మంత్రితో భేటీ అయిన సమయంలో ఈ నౌక విషయంలో ఆందోళన వ్యక్తం చేశారు.



# కేసు విచారణకు 40 యేళ్లు, 75 యేళ్ల దోషికి సుప్రీంకోర్టు బెయిల్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** మేనకోడలిపై హత్యాచారం కేసు విచారణలో 40 యేళ్ల తీవ్ర జాప్యాన్ని దృష్టిలో ఉంచుకుని పశ్చిమబెంగాల్‌కు చెందిన 75 యేళ్ల దోషికి సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఆయన అప్పీలుకు ప్రాధాన్యత ఇవ్వాల్సిదిగా కోల్‌కతా హైకోర్టును ఆదేశించింది. దోషికి విధించిన శిక్షను రద్దు చేసేందుకు నిరాకరిస్తూ మే 2023లో కోల్‌కతా హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ అభయ్ ఎస్ ఓకా. జస్టిస్ పంకజ్ మిత్తల్ నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం విచారించింది. విచారణ పూర్తి చేసేందుకు ఇంత జాప్యం ఎందుకని పశ్చిమబెంగాల్ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. హత్యాచార ఘటన 1983లో జరిగితే 40ఏళ్ల తర్వాత కస్టడీకి



తీసుకోవడంపై ఆశ్చర్యం వ్యక్తంచేసింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున సునీల్ ఫెర్నాండెజ్ వాదనలు వినిపించారు. ఈ కేసును హైకోర్టుకు బదిలీ చేయాలని కోర్టుకు విన్నవించారు. కేసు నమోదైన నాటి నుంచి అతడు బెయిల్‌పైనే ఉన్నాడని కోర్టుకు తెలిపారు. అంతేకాకుండా అతడిని మళ్లీ బెయిల్‌పై విడుదల చేయాలన్న ఆలోచనని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. 1983, 1988 మధ్య కాలంలో ఈ కేసుపై పూర్తి స్థాయిలో విచారణ జరిగిందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే అప్పీలుదారు తన వద్ద ఇతర ఆధారాలు న్నాయంటూ కోర్టును ఆశ్రయించారని, బాధితురాలు సూసైడ్ లేఖ రాసిందంటూ కొత్త వాదనను తెరమీదకు తెచ్చారని అన్నారు. అయితే ఎఫ్ఐఆర్‌లో సూసైడ్ నోట్ ప్రస్తావన లేకపోవడంతో ఆ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసిందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆ తర్వాత 1988 నుంచి 2018 వరకు దీనిపై విచారణ జరగలేదని వివరించారు. దీనిపై జస్టిస్ అభయ్ ఓకా స్పందిస్తూ స్టే కోసం దరఖాస్తు చేసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకున్నట్లు కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. బెయిల్‌పొందేందుకు ఖచ్చితంగా ఇంతకాలంపాటు జైలుశిక్ష అనుభవించాలని నియమం ఏమీలేదని పేర్కొన్నారు. దీనిపై కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసేందుకు పశ్చిమబెంగాల్ ప్రభుత్వ న్యాయవాది రెండు వారాల గడువు కోరగా ధర్మాసనం తిరస్కరించింది. సంబంధిత అంశాలన్నీ ఇప్పటికే ట్రయల్ కోర్టు రికార్డుల్లో ఉన్నాయంటూ పిటిషనర్‌కు బెయిల్ మంజూరు చేశారు. ఇందుకు సంబంధించిన విచారణను వేగవంతం చేయాలని హైకోర్టును ఆదేశించారు.

# దేశంలో కరోనా తాజా కేసులు-40

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబర్ 26:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 40 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,98,565కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,66,078మంది కోలుకోగా 456 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,031కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణం గా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,480కి చేరగా,80,22,747మంది వరకు కోలుకున్నారు.1,48,561 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,286కి చేరింది. అందులో 68,35,226మంది కోలుకున్నారు. 72,042 మంది మరణించారు.

# గత 30 రోజుల్లో 85 మంది ప్రపంచ నేతలను కలిశా: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** గత 30 రోజుల్లో భారత దౌత్యం సరికొత్త శిఖరాగ్రాలను అందుకుందని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పేర్కొన్నారు. ఈ వ్యవధిలో తాను 85 మంది ప్రపంచ నేతలను కలిసినట్లు చెప్పారు. జి20 సదస్సులో భాగంగా తీసుకున్న కొన్ని నిర్ణయాలు 21వ శతాబ్దపు ప్రపంచ దిశను మార్చే శక్తి కలిగి ఉన్నాయని తెలిపారు. విశ్వవిద్యాలయాల్లోని విద్యార్థులను, వివిధ వృత్తుల్లోని యువ నిపుణులను అనుసంధానం చేసేందుకు ఢిల్లీలోని భారత్ మండపంలో ఏర్పాటు చేసిన జి20 యూనివర్సిటీ కనెక్ట్ తుది వేడుకను ఉద్దేశించి ప్రధాని మోడీ ప్రసంగించారు. అంతర్జాతీయంగా భిన్న పరిస్థితులు నెలకొన్న ప్రస్తుత తరుణంలో ఇన్ని దేశాలను ఒకే వేదికపైకి తీసుకురావడం చిన్న విషయం కాదు అని ఇటీవల జి20 సదస్సును గుర్తుచేస్తూ ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. దేశ అభివృద్ధి ప్రయాణం కొనసాగాలంటే స్పష్టమైన, స్థిరమైన పాలన అవసరమని స్పష్టం చేశారు. చంద్రయాన్ 3 విజయాన్ని ప్రస్తావిస్తూ ఆగస్టు 23 జాతీయ అంతరిక్ష దినోత్సవంగా దేశ చరిత్రలో నిలిచిపోయిందన్నారు. గత 30 రోజుల్లో భారత దౌత్యం కొత్త శిఖరాలకు చేరుకుందని తెలిపారు. జి20 సదస్సు ఢిల్లీ




కేంద్రీకృత కార్యక్రమమే అయినప్పటికీ భారత్ దీన్ని దేశవ్యాప్త ఉద్యమంగా మలిచినట్లు చెప్పారు. భారత్ చొరవతో బ్రిక్స్ కూటమిలో కొత్తగా ఆరు దేశాలు చేరినట్లు ప్రధాన మోడీ తెలిపారు. ఢిల్లీ డిక్లరేషన్‌పై ఏకాభిప్రాయం ప్రపంచ హెడ్‌లైన్‌లలో నిలిచిందన్నారు. గత నెల రోజుల్లో పేదలు, ఎస్సీలు, ఎస్టీలు, ఒబిసిలు, మధ్యతరగతి వర్గాల సాధికారత కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. పిఎం విశ్వకర్మ యోజన, రోజ్‌గార్ మేళా, కొత్త పార్లమెంట్ భవనంలో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందడం వంటివి ప్రస్తావించారు. ఆశావాదం, అవకాశాలు, స్వేచ్ఛగా అభిప్రాయాలు వ్యక్తపరచగలిగే చోటే యువత రాణిస్తుంది. గొప్పగా ఆలోచించండి ఇదే యువతకు నా సందేశం అని ప్రధాని మోడీ అన్నారు.

# అణ్వాయుధాలే ప్రయోగిస్తే అంతం చేస్తాం!

### కిమ్‌కు దక్షిణ కొరియా హెచ్చరిక

**సియోల్, సెప్టెంబరు26:** వరుస క్షిపణి ప్రయోగాలు, కవ్వింపు చర్యలతో ఉత్తర కొరియా నుంచి ముప్పు ఎదుర్కొంటున్న వేళ దక్షిణ కొరియా సేనలు సియోల్ వీధుల్లో కదం తొక్కాయి. 75వ సాయుధ బలగాల దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన సైనిక కవాతులో భాగంగా పెద్దఎత్తున ఆయుధ సంపత్తిని ప్రదర్శించాయి. ఈ స్థాయి ప్రదర్శన పదేళ్లలో ఇదే మొదటిసారి. ఉత్తర కొరియా ఆగడాలను కట్టడి చేసేందుకు పటిష్టమైన సైన్యాన్ని నిర్మిస్తామని దేశ అధ్యక్షుడు యూన్‌సుక్‌యోల్ ఈ సందర్భంగా ప్రతినబూనారు. ఉత్తర కొరియా అణ్వాయుధాలే ప్రయోగిస్తే అమెరికాతో కలిసి కిమ్ పాలనను అంతం చేస్తామని హెచ్చరించారు. యుద్ధ ట్యాంకులు, ఫిరంగి వ్యవస్థలు, డ్రోన్లు, ఉత్తరకొరియాలోని ఏ మూలకైనా చేరుకోగల శక్తిమంతమైన బాలిస్టిక్ క్షిపణులు, ఇతర ఆయుధ వ్యవస్థలను దక్షిణ కొరియా ప్రదర్శించింది. వేలాది మంది సైనికులు రైఫిళ్లు, జెండాలతో పరేడ్‌లో పాల్గొన్నారు. 300 మంది అమెరికన్ సైనికులు ఇందులో భాగమయ్యారు. 2013 తర్వాత ఇదే అతిపెద్ద మిలిటరీ పరేడ్ అని స్థానిక అధికారులు పేర్కొన్నారు. శత్రువులో భయాన్ని పుట్టించే బలమైన మిలిటరీని నిర్మించేందుకు కృషి చేస్తానని దేశాధ్యక్షుడు యోల్ ఈ సందర్భంగా చెప్పారు. ఉత్తరకొరియా రెచ్చగొట్టే చర్యలకు పాల్పడితే వెంటనే ప్రతీకారం తీర్చుకుంటామన్నారు. ఒకవేళ అణ్వాయుధాలే ఉపయోగిస్తే దక్షిణ కొరియా, అమెరికా కూటమి ప్రతిస్పందనతో కిమ్ పాలన అంతం అవుతుందని పేర్కొన్నారు. గతేడాది అధికారం చేపట్టిన యూన్ సుక్ యోల్ దక్షిణ కొరియా సైనిక సామర్థ్యాన్ని పెంచడానికి కృషి చేస్తున్నారు. ఉత్తరకొరియాను ఎదుర్కొనేందుకు, దాని అణ్వాయుధ ఆశయాలను నిలువరించేందుకుగాను అమెరికాతో కలిసి సైనిక కసరత్తులను విస్తరిస్తున్నారు. మరోవైపు ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ ఇటీవల రష్యాలో పర్యటించడం అమెరికా సహా దాని మిత్రదేశాలను ఆందోళనకు గురిచేసింది. రష్యాకు ఉత్తర కొరియా నుంచి ఆయుధాల సరఫరా, ప్రతిఫలంగా కిమ్ క్షిపణి కార్యక్రమాలకు మాస్కో సాయం అందేలా ఒప్పందాలు జరుగుతాయేమోనని అనుమానం వ్యక్తం చేశాయి. అయితే ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానాలను ఉల్లంఘిస్తూ ఇటువంటి ఒప్పందాలు చేసుకుంటే ఊరుకోమని యూన్ సుక్ యోల్ ఇప్పటికే స్పష్టం చేశారు.






తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

27 బుధవారం,సెప్టెంబర్ 2023 6


# మోరిపోలం వినాయకునికి 190 రకాల పలహారాలు.



**మామిడికుదురు. సెప్టెంబర్26 ప్రభాతవార్త.**

మామిడికుదురు మండలం లోని మోరిపోలం వినాయకునికి,గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సోమవారం రాత్రి శ్రీ స్వామి వారికి 150 రకాల పలహారాలు సమర్పించారు. అదేవిధంగా108 శివలింగాలకు అర్చన,జ్యోతిర్లింగార్చన పూజా కార్యక్రమాలు జరిగాయి. పొన్నమండ మహేష్-లక్ష్మీ ప్రసన్న,వలవల శ్రీనివాస్-సాయితేజ,దొమ్మేటి శ్రీనివాసరావు-సత్య సూర్య నాగ మంగాదేవి దంపతులు ఈ పూజా కార్యక్రమాల్లో కర్తలుగా పాల్గొన్నారు.స్థానిక సర్పంచ్ బళ్ళ శ్రీనివాసరావు, మండల పరిషత్ అధ్యక్షురాలు కుసుమ వనజకుమారి శ్రీధర్,అదిక సంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# బాబు కోసం నేను సైతం.. అంటూ లక్ష సంతకాల సేకరణ

## -జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్

**కాకినాడ సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త):**

కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో బాబు కోసం నేను సైతం అంటూ.. లక్ష సంతకాల సేకరణ కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోను చేపట్టారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి సోమవారం జగ్గంపేట లో ప్రారంభించిన లక్ష సంతకాల సేకరణ లో భాగంగా మంగళవారం కాకినాడ పార్లమెంటు అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ నేను సైతం అంటూ ముందుగా ఏలేశ్వరం లో టిడిపి నాయకులు ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలియజేసి అక్కడ సేకరించిన సంతకాల పత్రాలను జగ్గంపేట మండలం ఇర్రిపాకలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ కి అందజేసి అనంతరం ప్రత్తిపాడు, పిఠాపురం, పెద్దాపురం, కాకినాడ సీటీ, కాకినాడ రూరల్, తుని, కాకినాడ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల దీక్షా శిబిరాలని సందర్శించి వారందరికీ సంఘీభావం తెలియజేసి నియోజకవర్గం ఇన్చార్జ్ లకు సంతకాలు సేకరణ బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో నవీన్ వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# విజ్ఞాన దాయకంగా రెండు రోజుల వర్క్ షాప్

**గండేపల్లి సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త):**



గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో వర్క్ షాప్ విజ్ఞానదాయకంగా ముగిసినట్లు ప్రిన్సిపాల్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి తెలిపారు. అధ్యాపకుల లో "నూతన ఆవిష్కరణలు,మరియు వ్యవస్థాపక నైపుణ్యాలను పెంపొందించడం" కోసం ఈ వర్క్ షాప్ ను నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఈవెంట్ కు రిసోర్స్ పర్సన్ లు గా సెంటిల్లా ఫౌండ్యుటిక్స్ వ్యవస్థాపకుడు, చీఫ్ సైంటిస్ట్ అధికారి డా. రియాజ్ సయ్యద్, వి-లీప్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డి. యుగంధర్ లు విచ్చేసి పలు అంశాలు పై అవగాహన కల్పించి శిక్షణ ఇచ్చారు. నూతన ఆలోచనలకు అనుగుణంగా కొత్త ఆవిష్కరణలకు ఏవిధంగా రూపొందించాలనే విషయం పై అధ్యాపకులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని "ఐ ఐ సి %ల% ఈ డి సి" సెల్ ఆధ్వర్యంలో డీన్ లు జె.డి. వెంకటేష్,డా. జి.సురేష్ ల సహకారం తో ప్రో. పి. రంజిత్ కో.ఆర్డినేటర్ గా వ్యవహరించగా సుమారు 60 మంది అధ్యాపక సిబ్బంది ఈ వర్క్ షాప్ లో పాల్గొన్నారు. ఇంత విజ్ఞా దాయకమైన కార్యక్రమంలో పాల్గొన్నందుకు అధ్యాపక సిబ్బంది సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ శిక్షణలో తాము నేర్చుకున్న మెళకువల ద్వారా విద్యార్థులకు మెరుగైన విజ్ఞానాన్ని అందించి మంచి ఫలితాలు సాధించడానికి ఎంతగానో దోహదపడుతుందని ఆనందం వ్యక్తం చేశారు. ఆదిత్య యాజమాన్యం తరుపున డా. రియాజ్ సయ్యద్, డి. యుగంధర్ లను దుశ్శాలువా,జ్ఞాపిక తో ఘనంగా సత్కరించారు.

# జగన్ ప్రభుత్వ నిర్బంధానికి వ్యతిరేకంగా ధర్నా

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త):**



అంగన్వాడీల పట్ల జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పోలీసులను ప్రయోగించి గృహ నిర్బంధాలు, ముందస్తు అరెస్టు లను, అచివేతకు పాల్పడ దాన్ని వ్యతిరేకిస్తూ సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్టియు, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కాకినాడ, అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.వెంకటేశ్వరరావు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె.జ్యోతి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం తెలంగాణా కంటే అదనంగా చెల్లిస్తానన్న హామీ అమలు చేయమని శాంతియుత ఆందోళన చేస్తున్న అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం కర్కశంగా వ్యవహరించిందని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చట్టాన్ని అంగన్వాడీలకు అమలు చేయమని అడిగితే పోలీసుల ద్వారా అరెస్టులు చేయించిందని, ఐదేళ్ల నుండి పెండింగ్ పెట్టిన టిఏ బిల్లులను చెల్లించమని కోరితే గృహనిర్బంధానికి పాల్పడిందని విమర్శించారు. అణిచివేత ద్వారా, నిర్బంధాల ద్వారా పరిపాలన సాగించాలని జగన్న ప్రభుత్వం భావిస్తుందని, రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం కోసం ఎంతవరకైనా పోరాడుతామని హెచ్చరించారు. అంగన్వాడీలకు పోలీసులు, అరెస్టులు, కేసులు కొత్తేమీకాదని, గత ప్రభుత్వాలు ఇలాంటివి ప్రయోగించే అధికారాన్ని కోల్పోయిన విషయాన్ని గుర్తుంచుకోవాలని జగన్ ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. కరెంటు చార్జీలు, ఇంటి పన్నులు, చెత్త పన్నులు, నిత్యావసర సరుకుల ధరలు పెంచుతున్న జగన్ ప్రభుత్వానికి అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని కనీసజ్ఞానం లేదా అని ప్రశ్నించారు. పోరాడేతత్వం కలిగిన అంగన్వాడీలతో దురుసుగా వ్యవహరించి జగన్ తనరాజకీయ భవిష్యత్తును కోల్పోవాల్సి వస్తుందని గుర్తించుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో మొత్తం కార్మికవర్గం అంగన్వాడీ పోరాటాలకు అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషుబాబ్జి, నగర అధ్యక్షులు పలివెల వీరబాబు, మేడిశెట్టి వెంకటరమణ, పెన్షనర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సత్తిరాజు, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ, చెక్కల బేబి, జీవీఎంసీ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు విజయ కుమార్, దుర్గాప్రసాద్, ఏఐటియుసి నాయకులు భాను, రామయ్య, అనిల్, బంగారు రాజేష్, వెంకటరమణ, వరప్రసాద్, సుబ్బలక్ష్మి, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ %ల% హెల్పర్స్ యూనియన్ సభ్యులు విజయ, జోగమ్మ, సరోజిని, సీతా, మున్ని, రమా, నాగేశ్వరి, తులసి, సౌజన్య, దీప్తి తదితరులు పాల్గొన్నారు

# ప్రయాణం..ప్రమాదం.. తస్మాత్ జాగ్రత్త...



**రాజమండ్రి**

**సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త):**

ప్రయాణం..ప్రమాదం.. తస్మాత్ జాగ్రత్త..ఆ రోడ్డు పై పై ప్రయాణం జర భద్రం సుమా అనే విధంగా రాజమహేంద్రవరం తూర్పు రైల్వే స్టేషన్ నుండి హుకుంపేటసెంటర్ హైవే రోడ్ కి వెళ్లే మార్గం! గత 6 మాసాల నుండి ఇదే పరిస్థితి, పిల్లల స్కూల్ బస్సుల నుండి అర్ధరాత్రి డ్యూటీ ముగించుకుని ఇళ్లకు వచ్చే రైల్వే ఉద్యోగులు వరకు ఎక్కడ ఏ గుంతలో పడిపోతారో తెలియని దయనీయ పరిస్థితి లో ఇక్కడి ప్రజలు పడే ఇక్కట్లు వర్ణనాతీతం! ఇప్పటికే చాలా మంది ఈ గుంతలలో వాహనాలతో సహా పడిపోయి హాస్పిటల్స్ బారిన పడి వళ్ళు, జేబులు రెండూ గుల్ల చేసుంటున్నారు. చిన్నపాటి వర్షానికే కాలువలు నిండిపోయి రోడ్ మీదకు వచ్చి చేరే నీరు వల్ల రోడ్ చెరువుని తలపించే విధంగా మారిపోయి ఎటు వెళితే ఏ గుంత లో పడిపోతామో తెలియని అగమ్య గోచరంగా తయారైయింది ఇక్కడి పరిస్థితి. ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా మట్టితో గుంతలు పూడ్చడం లేదా చిన్న మొతాదు వర్షానికే చేదిరిపోయే ప్యాచ్ వర్కు తప్ప సరైన రోడ్ మాత్రం వేసిన దాఖలాలు లేవని స్థానికులు వాపోతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి తగు తక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా ఇక్కడి ప్రజలు మొరపెట్టుకుంటున్నారు.

# ఎన్నికలలో చంద్రబాబును ఎదుర్కొనే సత్తా లేక అక్రమ కేసులు అరెస్టులు

**-జగన్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా రానున్న ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి స్థానంలో కూర్చోవడం ఖాయం**

**-వనమాడి కొండబాబు**

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త):**

రాబోయే ఎన్నికలలో చంద్రబాబు నాయుడును రాజకీయంగా ఎదుర్కొనే సత్తా లేకనే జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు పై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయించి రిమాండ్ కు పంపించారని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు విమర్శించారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు రిమాండ్ కు నిరసనగా కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో బాలాజీ చెరువు సెంటర్ నందు 13 వ రోజు కాకతీయ అసోసియేషన్ (కమ్మ సోదరులు) ఒక నియంతపై పోరాటం కోసం చంద్రబాబుకు తోడుగా మేము సైతం అంటూ రిలే నిరాహార దీక్ష చేపట్టారు.వనమాడి కొండబాబు నలుపు కండువాలు వేసి దీక్షను ప్రారంభపచేశారు. జనసేన పిఎసి సభ్యులు పంతం నానాజీ ఆధ్వర్యంలో కరెడ్ల గోవింద్, సోదే ముసలయ్య, బండారు మురళి జనసేన శ్రేణులు దీక్షా శిబిరానికి చేరుకొని సంఘీభావం తెలిపి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమంప చేశారు.

ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పట్ల, నియంత్రత్వంతో రాష్ట్రాన్ని పాలిస్తున్న వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత రావడంతో, దాన్ని పక్కదారి పట్టించేందుకే జగన్మోహన్ రెడ్డి కుట్రలు పన్ని చంద్రబాబు పై అక్రమ కేసులు బనాయించి, అరెస్టు చేయించాడని, నియంతకు బుద్ధి చెప్పటానికి రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ఎదురుచూస్తున్నారని, జగన్ రెడ్డి బనాయించిన అక్రమ కేసులు నుండి తెలుగు రాష్ట్రాల ప్రజల ఆశీస్సులతో చంద్రబాబు త్వరలోనే బయటకు వస్తారని, వైసిపి ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా రానున్న ఎన్నికల్లో చంద్రబాబు మరోసారి ముఖ్యమంత్రి స్థానంలో ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ప్రజా పరిపాలన అందించడం, వైసిపి పార్టీని బంగాళాఖాతంలో కలిపేయడం ఖాయమని అన్నారు.బొద్దు సత్తిరాజు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు తన రాజకీయ జీవితంలో ప్రతిక్షణం రాష్ట్ర ప్రజల కోసమే పరితపించేవారని, తన స్వలాభం కోసం గాని తన కుటుంబం కోసం గాని ఏనాడు అధికారాన్ని ఉపయోగించుకోలేదని, కానీ తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని లక్ష కోట్ల సంపాదించి జైలు జీవితం గడిపిన ఆర్థిక నేరస్తుడు అయిన జగన్మోహన్ రెడ్డి చంద్రబాబుపై అవినీతి మచ్చ వేయటానికి కుట్రలు పన్నడం దుర్మార్గపు చర్యని, ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా చంద్రబాబు నిప్పులాంటి వారని పేర్కొన్నారు.

నెక్కంటి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి రాష్ట్ర ప్రజల కోసం నిరంతరం శ్రమించిన నారా చంద్రబాబుకు మద్దతుగా కాకినాడ నగరం నందు మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు చేసే పోరాటంలో మేము సైతం తోడుగా నిలబడదం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి,జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# జగన్ ను గద్దె దించుతాం...చంద్రబాబును ముఖ్యమంత్రి చేస్తాం...

**-ఆర్థిక నేరస్తుడైన జగన్ అవినీతిపై మాట్లాడడం సిగ్గుచేటు...**

**-మేము సైతం అంటూ ట్రాక్టర్ల పై రైతుల వినూత్న నిరసన..**

**-మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మీ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ మూర్తి**

**కాకినాడ సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త):**

ప్రజలు జగన్మోహన్ రెడ్డికి అధికారం ఇస్తే.. ప్రజా సంక్షేమాన్ని, రాష్ట్ర అభివృద్ధిని విస్మరించి విపక్ష నేతలపై కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి, కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మీ విమర్శించారు.మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్ట్ ను నిరసిస్తూ...మంగళవారం కాకినాడ రూరల్ వలసపాకల సెంటర్ లో 12వ రోజు వినూత్నంగా ట్రాక్టర్ లు, రైతులతో రిలే నిరాహారదీక్ష, ట్రాక్టర్ల తో ర్యాలీ చేపట్టారు. అనంతరం రైతులతో పోస్ట్ కార్డ్ ఉద్యమం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెదేపా అధినేత చంద్రబాబు 45 ఏళ్లుగా మచ్చలేని,నిజాయితీగా ఉన్న వ్యక్తిని జైలు పాలు చేయడం బాధాకరమని, విడుదలయ్యేదాకా జగన్ పై పోరాటం కొనసాగుతుందని అన్నారు. జగన్ రూ.43 వేల కోట్ల ప్రజాధనాన్ని దోపిడీ చేసినట్లు సిబిఐ తేల్చిందని అలాంటి నేరస్తుడు అవినీతిపై మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు.సీఎం జగన్ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి తన సొంత రాజ్యాంగ అమలు చేస్తున్నారని శాంతియుతంగా చేపట్టే నిరసనలు పాదయాత్రలను అడ్డుకుంటూ నియంత పాలనను తలపిస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఇంతటి దుర్మార్గమైన పాలన ఎన్నడూ చూడలేదన్నారు. గత ప్రభుత్వంలో రైతు పక్షపాతిగా తెలుగు దేశం ప్రభుత్వం పనిచేసిందని అన్నారు. అందుకే మేము సైతం అంటూ రైతాంగం సైతం తమ నిరసన తెలపడానికి వచ్చారన్నారు.దేశ విదేశాల్లో సైతం చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై పెద్ద ఎత్తున ఆందోళనలు, శాంతియుత నిరసనలు చేయడానికి ప్రజలు, మహిళలు స్వచ్చందంగా ముందుకు వస్తే పోలీసులతో అడ్డుకుంటున్నారని ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు.నిత్యం ప్రజల కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం తపించే నాయకుడు అక్రమంగా అరెస్టు చేసి గత 17రోజులుగా జైల్లో పెట్టి వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అరాచక అవినీతి అక్రమాలను ప్రజలు గమనిస్తున్నారని ఓటుతో బుద్ధి చెప్పదానికి వేచి చూస్తున్నారని అన్నారు.అక్రమ కేసుల్లో నారా లోకేష్, ఇతర నాయకులను అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడే ప్రసక్తే లేదని ప్రతీ కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి చంద్రబాబు ను ముఖ్యమంత్రిని చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# తహసీల్దార్ చేతుల మీదుగా పండ్లు రొట్టెలు పంపిణీ

## కంబాల శ్రీనివాసరావు, పద్మావతి దంపతుల సహకారంతో

**గోకవరం సెప్టెంబర్ 26. ప్రభాత వార్త**

గోకవరం ప్రభుత్వ హాస్పిటల్ వద్ద రోగులకు, గర్భిణీలకు పాలు పండ్లు రొట్టెలు పంపిణీ చేసినట్లు హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ కర్రి సూరారెడ్డి తెలిపారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ సుగుణ చేతుల మీదుగా వీటిని పంపిణీ చేసినట్లు తెలిపారు. కంబాల శ్రీనివాసరావు పద్మావతి దంపతులు వీటిని ప్రతి వారం ఇస్తున్నారని కొన్ని నెలలుగా ఈ పంపిణీ కార్యక్రమం జరుగుతుందని . రోగులు, గర్భిణీలకు పాలు, పండ్లు, రొట్టెలు ప్రతి వారం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ వారం తహసీల్దార్ సుగుణ కార్యక్రమానికి హాజరయ్యి పంపిణీ చేసినట్లు సుమారు 200 మందికి పంపిణీ చేశామని తెలిపారు. అలాగే హాస్పిటల్ వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, స్థానిక నాయకులు హాజరయ్యారని అన్నారు.




# టీడీపీ కరపత్రాలు పంపిణీ

**అమలాపురం,సెప్టెంబరు26, ప్రభాతవార్త**

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా కరపత్రాల పంపిణీ ని చేపట్టినట్లు అమలపురం నియోజకవర్గ టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి కర్రీ రామస్వామి పేర్కొన్నారు.ఆయన ఆద్వర్యంలో చేపట్టిన కరపత్రాలద్వారా ప్రజల దృష్టికి తీసుకువెళ్లడం జరుగు తుందన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అమలాపురం నియోజకవర్గ ఇంచార్జ్,మాజీ శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు, అమలాపురం నియోజకవర్గ పరిశీలకులు పేచ్చేట్టి బాబు పాల్గొన్నారు.వారితో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి స్వామినాయుడు,రాష్ట్ర కార్యదర్శి పేచ్చేట్టి చంద్రమౌళి,పట్టణ పార్టీ అధ్యక్షుడు తిక్కిరెడ్డి నేతాజీ, రూరల్ మండలం పార్టీ అధ్యక్షుడు మల్లుల పోలయ్య,దెందుకూరి సత్తిబాబు రాజు, క్లస్టర్ ఇంచార్జ్, యూనిట్ ఇంచార్జ్, సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చెరువును తలపిస్తున్న జాతీయ రహదారి 216.

**మామిడికుదురు. సెప్టెంబర్26 ప్రభాతవార్త.**



మామిడికుదురు మండలం పాశర్లపూడి కొండాలమ్మ చింత సెంటర్ నుండి కైకాలపేట వరకు జాతీయ రహదారి216 పై వర్షం నీరు నిలబడి చెరువును తలపిస్తోంది.రోడ్డుపై ఉన్న పెద్ద పెద్ద గోతుల్లో వర్షపు నీరు నిండి ఉండడంతో ద్విచక్ర వాహన దారులు తెలియక గోతుల్లో పడడటం వల్ల ప్రమాదాలు జరిగి కాళ్ళు,చేతులు విరిగిపోతున్నాయని స్థానికులు చెబుతున్నారు. మంగళవారం సాయంత్రం కూడా ఒకరికి కాలు విరిగిందని వారు తెలిపారు.రోడ్డు వేసేవరకు కనీసం గోతులను పూడ్చి ప్రజల ప్రాణాలు కాపాడాలని వాహన దారులతో పాటు స్థానికులు కోరుతున్నారు.

# అంగన్వాడీలకు కనీస వేతనాలు తక్షణం పెంచాలి...

## : సిఐటియూ ఉపాధ్యక్షులు వెంకట రమణ

**కాకినాడరూరల్ , సెప్టెంబర్ 26(ప్రభాతవార్త):**

అంగన్వాడీలకు ప్రభుత్వం ఇస్తున్న కనీస వేతనాలను తక్షణం పెంచాలని సిఐటియు ఉపాధ్యక్షులు మేడిశెట్టి వెంకటరమణ డిమాండ్ చేశారు. మంగళవారం రూరల్ మండలం తహసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీలతో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వెంకటరమణ మీడియాతో మాట్లాడుతూఅంగన్వాడీల పట్ల జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పోలీసులను ప్రయోగించి గృహ నిర్బంధాలను, ముందస్తు అరెస్టులను, అంచివేతకు పాల్పడడాన్నీ తీవ్రంగా వ్యతిరేకించామన్నారు. జగన్ ప్రభుత్వం తెలంగాణా కంటే అదనంగా చెల్లిస్తానన్న హామీ అమలు చేయమని శాంతియుత ఆందోళన చేస్తున్న అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం కర్కశంగా వ్యవహరించిందన్నారు.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ చట్టాన్ని అంగన్వాడీలకు అమలు చేయమని అడిగితే పోలీసుల ద్వారా అరెస్టులు చేయించడం దారుణమన్నారు.ఐదేళ్ల నుండి పెండింగ్ పెట్టిన టిఏ బిల్లులను చెల్లించమని కోరితే గృహనిర్బంధానికి పాల్పడిందని విమర్శించారు. అణిచివేత ద్వారా, నిర్బందాల ద్వారా పరిపాలన సాగించాలని జగన్ను ప్రభుత్వం భావిస్తుందని, రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం కోసం ఎంతవరకైనా పోరాడుతామని హెచ్చరించారు. అంగన్వాడీలకు పోలీసులు, అరెస్టులు, కేసులు కొత్తేమీకాదని, గత ప్రభుత్వాలు ఇలాంటివి ప్రయోగించే అధికారాన్ని కోల్పోయిన విషయాన్ని గుర్తుంచుకోవాలని జగన్ ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. అనంతరం సూపరిండెంట్ కు వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో వాకలపూడి సెక్టర్ జి వరలక్ష్మి, వాడపల్లి వీరవేణి ,ఊట రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## అన్నసమారాధనలు...లడ్డూ వేలం పాటలు.

## తుది దశకు చేరుకున్న గణపతి నవరాత్రి మహోత్సవాలు..

**అంబాజీపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త..**

గణపతి నవరాత్రి మహోత్సవాలు తుది దశకు చేరుకున్నాయి. మండలంలోని పలు గ్రామాల్లో నెలకొల్పిన గణేష్ మండపాలు, ఆలయాల వద్ద అన్న సమారాధనలు, లడ్డు వేలంపాటలు నిర్వహిస్తున్నారు. అంబాజీపేట కొర్లపాటివారిపాలెంలో వేం చేసియున్న శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ సమీపంలో నెలకొల్పిన బాల గణపతి ఉత్సవ మండపం వద్ద మంగళవారం భారీ అన్నసమారాధననిర్వహించారు. అనంతరం స్వామివారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సమకూర్చినలడ్డూను వాసంశెట్టి నాగబాబు, వంగా సతీష్, శిరగం బుజ్జిలు రూ.12,600లకు వేలం దక్కించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో లడ్డు వేలం పాటదారులను ఘనంగా సత్కరించి,లడ్డును అందజేశారు. స్వామివారి నిమజ్జనా కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



# కొత్తగా డయాలసిస్ కేంద్రాలు ప్రారంభించాలి.....

## ఎమ్మెల్సీ ఐ.వి వినతి

**అమలాపురం,సెప్టెంబరు26,ప్రభాతవార్త.**

డాక్టర్ బి.ఆర్ అంబేర్ కోనసీమ జిల్లాలో కొత్తగా డయాలసిస్ కేంద్రాలు ప్రారంభించాలని మండలిలో ఎమ్మెల్సీ ఐ.వి విజ్ఞప్తి చేశారు.అమలాపురం ఏరియా ఆసుపత్రి నందు 16 పడకల డయాలసిస్ కేంద్రం ప్రస్తుతం నడుస్తున్నదని ఆయనన్నారు. అయితే కొత్తగా వచ్చేటువంటి రోగులకు అడ్మిషన్లు యివ్వడానికి పడకల కొరత ఉందని రాజోలు ప్రభుత్వ ఆసుపత్రికి డయాలసిస్ కేంద్రానికి ప్రభుత్వం అనుమతి యిచ్చినా అది ఇంతవరకు ప్రారంభం కాలేదన్నారు.రాజోలు, పి. గన్నవరం,కొత్తపేట,మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాల లోని 22 మండలాలకు గాను అమలాపురం ఏరియా ఆసుపత్రి నందు కేవలం 16 పడకల తో నడుస్తున్న డయాలసిస్ కేంద్రం సరిపోదన్నారు.రోగుల దృష్ట్యా చూసుకున్న ఈ ఒక్క కేంద్రం సరిపోదని అమలాపురం ఏరియా ఆసుపత్రి నందు నడుస్తున్న డయాలసిస్ కేంద్రంలోని పడకలను పెంచాలని మండలిలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి రజనీ కి ఎంఎల్సీ ఐవి వినతిపత్రం అందజేశారు.రాజోలు,కొత్తపేట, మండపేట,రామచంద్రపురంలో కూడా డయాసిస్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని శాసనమండలిలో మంత్రి ని కోరడం జరిగింది.దీనిపై తగు నిర్ణయాన్ని వెంటనే తీసుకుంటామని మంత్రి ఎమ్మెల్సీ ఐ.వి కి హామీ యిచ్చారు.

# దుళ్ళ నెంబర్ :1 పాఠశాలలో మేరా మట్టి మేరా దేశ్ - అమృత్ కలశ్ యాత్ర.

**కడియం సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త):-**

కడియం మండలం దుళ్ల నంబర్:1 పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గెద్దం ఆనంద్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కలిసి మేరా మట్టి మేరా దేశ్ అమృత్ కలశ్ యాత్రను చేపట్టారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ ప్రాంతంలో ఉండే మట్టిని సేకరించి ఇత్తడి చెంబులోకి తీసుకుని దానితోపాటు స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో భాగంగా స్వాతంత్ర సమరయోధులందరికీ కూడా నివాళులు అర్పించి మేరా భారత్ మహాన్ నినాదాలు చేశారు. ర్యాలీ అనంతరం ఇత్తడి చెంబులోమట్టిని మండల విద్యాశాఖాధికారి వారి కార్యాలయంలో అందజేశారు. అక్కడనుండి జిల్లా విద్యాశాఖాధికారి వారి కార్యాలయానికి చేరుతుందని ప్రధానోపాధ్యాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు, పిఎంసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు..



# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు 'చరిష్మా ' ఎంపిక..

**అంబాజీపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త..**



రాష్ట్ర స్థాయి అండర్ -14 వాలీబాల్ పోటీలకు అంబాజీపేట జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని నిమ్మకాయల చరిష్మా సాయి రుత్విని ఎంపికైనట్లుహెచ్ఎం కడలి సాయిరామ్ తెలిపారు. అంబాజీపేట హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్న సాయి రుత్వినిని ఉపాధ్యాయులు మంగళవారం అభినం దించారు. అనపర్తిలో ఈ నెల 25న జరిగిన ఉమ్మడి తూర్పు జిల్లాల వాలీబాల్ పోటీల్లో చరిష్మా సాయిరుత్వినిఅత్యంత ప్రతిభ కన బర్చడంతో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైం దన్నారు. చరిష్మా సాయి రుత్వినికి శిక్షణ ఇచ్చిన పీడీ కుంపట్ల ఆదిలక్ష్మిని ఆశ్వా కమిటీ చైర్మన్ కామిశెట్టి మధుబాబు, ఉపాధ్యాయులు బి. వెంకటేశ్వరరావు, వి.సత్యనారాయణ, బీఎస్ఎన్. మూర్తిలు అభినందించారు. అలాగే ముక్కామల జెడ్పీహైస్కూల్లో 9వ తరగతి చదువుతున్న ఇసుకపట్ల సలోమి స్టాండ్ బైగా ఎంపికైనట్లు పీడీ ముత్యాల పవన్ కిషోర్ తెలిపారు.

# 39 వేలు పలికిన లడ్డు వేలం...

**అమలాపురం టౌన్, సెప్టెంబరు 26 ప్రభాతవార్త.**

స్టానిక ఆది గణపతి వర్తక సంఘం లడ్డు వేలం పాటలో 39 వేలకు అమలాపురం పట్టణానికి చెందిన వీరిని శేష దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో గోల్డ్ మార్కెట్ అధ్యక్షులు మేడిచర్ల త్రిమూర్తులు సెక్రటరీ రాయుడు నాని, ట్రెజరర్ చవ్వకుల కృష్ణ, చాంబర్ అధ్యక్షులు బోణంసత్యవర ప్రసాద్ చింతలపూడి సత్తిబాబు, గౌరవ అధ్యక్షులు రేకపల్లి సూరిబాబు, మద్దింశెట్టి ప్రసాద్. మానే ప్రకాష్ వాసిరెడ్డి సుబ్రహ్మణ్యేశ్వర. శేట్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# నిరాహారదీక్షకు సంఘీభావం తెలిపిన జనసేన నాయకులు.

**మామిడికుదురు. సెప్టెంబర్26 ప్రభాతవార్త.**

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా పి.గన్నవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు పి.గన్నవరం మండలంలో చేస్తున్న నిరాహార దీక్ష శిబిరాన్ని లూటుకుర్రు సర్పంచ్, మండల సర్పంచ్ల సమాఖ్య అధ్యక్షుడు జనసేన నాయకుడు అడబాల తాతకాపు మంగళవారం సందర్శించి వారికి సంఘీభావం తెలిపి,కొద్ది సేపు దీక్షా శిబిరంలో కూర్చున్నారు. పెదపట్నం సర్పంచ్ గుబ్బల దుర్గ పండు తాతకాపు వెంట ఉన్నారు.దీక్షా శిబిరంలో మాజీ జడ్పి చైర్మన్ నామన రాంబాబు,మాజీ జడ్పిటీసీ మద్దాల పెదకాపు,పార్టీ నాయకులు సూదా బాబ్జీ, చుట్టుగుల్ల కిషోర్,బళ్ళ శ్రీనివాసరావు,ఉండ్రు శ్రీరామారావు తదితరులు ఉన్నారు.



# తే.దే.పా నేతల వినూత్న నిరసన

## - అక్రమ అరెస్టులు ఆపాలంటూ దున్నపోతు వినతిపత్రం

**రావులపాలెం, సెప్టెంబరు 26, (ప్రభాతవార్త) :**

ప్రజా పాలనా, రాష్ట్ర అభివృద్ధి గాలికి వదిలేసి ప్రతిపక్షాలపై కక్ష పూరిత రాజకీయాలే సియం జగన్ చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జి బండారు సత్యానందరావు ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ రావులపాలెం టీడీపీ కార్యాలయం వద్ద గత పద్నాలుగు రోజులుగా జరుగుతున్న నిరసన దీక్షల్లో భాగంగా మంగళవారం కరుటూరి నరసింహారావు, లొల్ల సర్పంచ్ కాయల జగన్నాథంల పర్యవేక్షణలో అంకంపాలెం, మెర్లపాలెం,లొల్ల, నార్కెడిమిల్లి, ర్యాలి, కట్టుంగ, వాడపల్లి గ్రామాలకు చెందిన క్లస్టర్,యూనిట్ ఇంచార్జ్ లు చేపట్టిన దీక్షల్లో బండారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగ పాలన మానేసి రాజారెడ్డి రాజ్యాంగ అమలు చేస్తున్న జగన్ దున్నపోతు నిద్రమాని మేలుకోవాలని సూచించారు. అనంతరం ప్రతిపక్షాలపై అక్రమ అరెస్టులు ఆపాలని దున్నపోతుకు వినతి పత్రాన్ని సమర్పించి వినూత్న నిరసన తెలియజేశారు. దున్నపోతు లాంటి వైసీపీ ప్రభుత్వానికి బుద్ధిని ప్రసాదించు దేవుడా అని, ప్రజలిచ్చిన అధికారంతో నియంతలాగ ప్రవర్తిస్తే ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని సత్యానందరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు వాసిరెడ్డి రాంబాబు, మాజీ యం.పి.అయితాబత్తుల బుచ్చిమహేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బీజేపీ ఆధ్వర్యంలో సేవా పక్వాడా కార్యక్రమం.

**మామిడికుదురు. సెప్టెంబర్26 ప్రభాతవార్త.**

భారతీయ జనతా పార్టీ సేవా పక్వాడా లో భాగంగా పి.గన్నవరం నియోజకవర్గం, మామిడికుదురు మండలం మొగలికుదురు గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు మెండా ఆదినారాయణ ఆధ్వర్యంలో దళిత వాడ పర్యటన జరిగింది. దీనిలో భాగంలో దళిత మండల నాయకుడు బూసిమి సురేష్ కుమార్ స్వగృహం నందు సహ పంక్తి భోజనాలు చేశారు.అనంతరం

బిజెపి ప్రవేశపెట్టిన కేంద్ర సంక్షేమ పథకాలు దళిత ప్రజలకు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గం కన్వీనర్ చీకురుమెల్లి వెంకటేశ్వరరావు పాల్గొని కేంద్ర పథకాలు గురించి వివరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అడబాల సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి పసుపులేటి మహాలక్ష్మీ రావు, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వేగి వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు కొపనాతి శ్రీరామ చంద్రమూర్తి,బండారు పల్లంరాజు, కూడుపూడి శేఖర్, పి.వెంకట శెట్టి తదితరులు పాల్గొన్నారు.



# పిఠాపురం సామర్లకోట ఆర్టీసీ బస్సు పునరుద్ధరణ.

**ప్రత్తిపాడు సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:**

ఆంధ్ర ప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొడక్షన్ ఫారం కాకినాడ జిల్లా కాకినాడ డిపో కి చెందిన గత కొద్ది నెలలగా పిఠాపురం టు సామర్లకోట ఆర్టీసీ బస్సు సౌకర్యం నిలిపివేయబడింది. ఆ విషయంపై కన్స్యూమర్ రైట్స్ ఫారం సిబ్బంది ఆర్ ఎం కి డీఎంకి కంప్లైంట్ ఇవ్వడం జరిగింది, ఆవిషయం పై సానుకూలంగా స్పందించి తేది 25 సెప్టెంబర్23 సోమవారం నాడు రెండు బస్సులు నడపడంచేయడం జరిగింది, ఏపీ సి ఆర్ పి ఎఫ్ వారు డిపో మేనేజర్ సన్మానం చేయడం జరిగింది, ఈ సన్మానంలోమన కాకినాడ జిల్లా చైర్మన్ బి నారాయణ , కాకినాడజిల్లా మహిళా ప్రెసిడెంట్ శేషు కుమారి, కాకినాడ జిల్లా సెక్రెటరీ శరత్ యు.కొత్తపల్లి మండలం ప్రెసిడెంట్ చంద్రశేఖర్ పిఠాపురం నియోజవర్గం జనరల్ సెక్రెటరీ ఎం ఎం వి సత్యనారాయణ, పిఠాపురం నెంబరు హరిబాబు, పాల్గొనడం జరిగింది.



# జగనన్న ఆరోగ్య సురక్షతో సంపూర్ణ వైద్య సేవలు...

## జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా...

**అమలాపురం రూరల్, సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త):**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ప్రతీ ఒక్కరికి సంపూర్ణ వైద్య సేవలు అందుతాయని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష పై అందరికి అవగాహన కల్పించవలసిన బాధ్యత సంబంధిత వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో పాటు అన్ని శాఖల అధికారులకు ఉందని ఆయన గుర్తు చేశారు. ఈనెల 30వ తేదీ నుండి ప్రారంభం కానున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను పురస్కరించుకుని అమలాపురం రూరల్ మండలం ఈదరపల్లి అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన మాక్ డ్రిల్ ట్రయల్ రన్ డెమో ప్రక్రియను మంగళవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పది కౌంటర్లను నిశితంగా పరిశీలన చేశారు. తొలుత హెల్ప్ డెస్క్, రిజిస్ట్రేషన్, సర్జరీ, సంప్రదింపులు విభాగం, చిన్నపిల్లల వైద్య నిపుణుల విభాగం, ప్రసూతి వైద్య నిపుణుల విభాగం, జనరల్ వైద్యుల సంప్రదింపుల విభాగం, ఆరోగ్య శ్రీ కౌంటర్, క్షయ వ్యాధి నివారణ, వైద్య పరీక్షల డెస్క్, దంత వైద్య డెస్క్, మందుల పంపిణీ డెస్క్ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ డెస్క్ నందు వైద్య పరీక్షల పేపర్ వర్క్ ఆన్లైన్ నమోదుకు సంబంధించి సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరి ఆరోగ్య వివరాలు కేర్ షీట్ లో నమోదు చేస్తూ వైద్య సేవలు ఫాలోఅప్ కు చర్యలు చేపట్టాలన్నారు. పేషెంట్ కు ఏ రకమైన వైద్య సేవలు అవసరమో గుర్తించి వారికి రిఫర్ చేయబడిన శస్త్ర చికిత్సలు వారి సమీపంలోని ఆసుపత్రులలో నిర్వహించుకునే విధంగా ఆరోగ్యశ్రీ ద్వారా ప్రోత్సహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలపై ప్రతీ ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. సర్వేలో గుర్తించిన ఆరోగ్య స్థితిగతుల వివరాలు ఏఎన్ఎంలు లాగిన్ లో నమోదు చేస్తూ వైద్యుల కు ఆన్లైన్లో చేరవేయాలన్నారు. జిల్లా వైద్య సేవల సమన్వయ అధికారిణి పద్మశ్రీ రాణి మాట్లాడుతూ వైయస్సార్ కంటి వెలుగు ద్వారా అవ్వ తాతలకు ,చిన్నారులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితం గా కళ్ళజోళ్ళు అందించడం జరుగుతుందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల్లో 14 రకాల ల్యాబ్ పరీక్షలు, 105 రకాల ఔషధాలను ఉచితంగా అందించడం జరుగుతుందని వివరించారు.



చిన్నారుల గైనకాలజిస్ట్ స్పెషలిస్ట్ వైద్య సేవలు ఈ శిబిరాల్లో అందించడం జరుగుతుందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల పర్యవేక్షణ నోడల్ అధికారి ఈవూరు ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రమాణాలకు అనుగుణంగా ప్రత్యేక వైద్య నిపుణులతో పూర్తిస్థాయి వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ దుర్గారావు దొర మాట్లాడుతూ సర్వేలో గుర్తించిన వ్యాధులను ఏఎన్ఎం లాగిన్ లో హ్యాండ్ హెూల్డింగ్ పర్సన్ వైద్యులకు చేరుస్తూ చిత్తశుద్ధితో వైద్య సేవలు పారదర్శకంగా అందించేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కుడిపూడి భాగ్యలక్ష్మి, జడ్పిటిసి పందిరి శ్రీహరి రామ్ గోపాల్, సర్పంచ్ రాయుడు వరలక్ష్మి, అదనపు డిఎం అండ్ హెచ్ ఓ భరత్ లక్ష్మి, డాక్టర్ సుమలత, తహశీల్దార్ పరమట శ్రీ పల్లవి, ఎంపీడీవో జె వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ భవనానికి ఆశలు చిగురిస్తున్నాయ్..

## ఉన్నతాధికారుల బృందం స్థల పరిశీలన...

**అమలాపురం రూరల్, సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త):**



అమలాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన తొలి రోజునుండే చైర్మన్ దంగేటి డోలామణి రుద్ర ఏఎంసీ నూతన పక్కా భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. నూతన భవనం నిర్మించి తీరాలన్న దృఢ సంకల్పంతో పట్టువదలని విక్రమార్కుడిలా ఏఎంసీ చైర్మన్ దంపతులు ఇటు ప్రజాప్రతినిధులు, అటు ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలిసి విజ్ఞప్తులు చేస్తూ వస్తున్నారు. ఎట్టకేలకు వారి కృషికి ఆశలు చిగురిస్తున్నాయి. అందుకు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారుల బృందం మంగళవారం అమలాపురం వచ్చి ఏఎంసీ నిర్మాణానికి స్థల పరిశీలన చేయటమే నిదర్శనం. మార్కెటింగ్ శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు పి సుధాకర్ , ఎడిఎం కెఎస్వి విశాలాక్షి, డిఈఈ వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ సెక్రెటరీ రామకృష్ణలు అమలాపురం రైతు బజార్ లోని స్థలాన్ని పరిశీలన చేశారు. ఏఎంసీ చైర్మన్ డోలామణి రుద్ర ఆధ్వర్యంలో స్థలాన్ని క్షుణంగా పరిశీలించారు. మార్కెట్ కమిటీ భవనంతో పాటు జిల్లా అగ్రి ట్రేడ్ మార్కెటింగ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ కార్యాలయాలను కూడా నిర్మించేందుకు రూపకల్పన చేసి అందుకు అనుగుణంగా స్థలాన్ని పరిశీలించారు. కార్యాలయాలు నిర్మించేందుకు ఈ స్థలం అనువుగా ఉన్నట్లు అధికారుల బృందం గుర్తించింది. ఏదిఏమైనా ఏఎంసీ నూతన భవన నిర్మాణానికి చైర్మన్ దంపతులు చేస్తున్న కృషిని ప్రతీ ఒక్కరు అభినందిస్తున్నారు.

# సప్తాశ్వ రథంపై బాల గణేశుని నిమజ్జనం

**అమలాపురం టౌన్, సెప్టెంబరు 26 ప్రభాతవార్త.**

గణపతి నవరాత్రుల మహెూత్సవాల్లో గణేశుని నిమజ్జనం వేడుకలు భక్తుల ఆనందోత్సవాలతో సందడి సంతరించుకుంటాయి. మొండెపులంక లోని కాకతీయ యూత్ ఆధ్వర్యంలో జరిగిన గణపతి నవరాత్రి మహెూత్సవాల్లో భాగంగా శ్రీ బాల గణపతి స్వామి విగ్రహం నిమజ్జనం వేడుకలు కార్యక్రమం భక్తుల మధ్య కోలాహలంగా జరిగాయి, నిర్వాహకులు చక్కగా పూలమాలలతో అలంకరించి ఏర్పాటు చేసిన సూర్య భవానుని సప్త అశ్వ వాహనం రథం సింహాసనం పై బాల గణపతిని కొలువు తీర్చారు, తర్వాత ఊరేగింపుగా ఆ గ్రామం తో పాటు, ప్రక్క గ్రామాల్లోను ఇంటింటికి ప్రథమ దేవుని దర్శనం, కరుణాకటాక్షములు చేసుకున్నారు. మధ్యాహ్నం జరిగిన అన్నసమారాధనలో భక్తులు స్వామి ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం బాల గణేశుడి నిమజ్జనం కార్యక్రమం లో కాకతీయ యూ త్ ఆధ్వర్యంలో పెద్దలు, యువకులు, బాలలు పాల్గొన్నారు.



# యూటీఎఫ్ స్వర్ణోత్సవ ర్యాలీకి ఘనస్వాగతం..

**అంబాజీపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త..**

యూటీఎఫ్ ఆవిర్భవించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన స్వర్ణోత్సవ ర్యాలీకి అంబాజీపేటలో మంగళవారం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అంబాజీపేట జెడ్పీ హైస్కూల్లో రాష్ట్ర కోశాధికారి పి.గురుమూర్తి, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం.టి.వి.సుబ్బారావు, కార్యదర్శి పెంకే వెంకటేశ్వరరావు, జిల్లాకార్యదర్శి పి.వి.రమణ, జ్యోతి బసులు మాట్లాడుతూఅక్టోబర్ 1వ తేదీనవిజయవాడలో నిర్వహించే స్వర్ణోత్సవ ప్రారంభ వేడుకలను విజయవంతం చేయాలనిపిలుపునిచ్చారు. ర్యాలీకి యూటీఎఫ్ నాయకులు, హెచ్ఎం కడలి సాయిరామ్,వి.సత్యనారాయణ, ఎం.సూర్యనారాయణ, బి.వెంకటేశ్వరరావు, ఎం.సత్తిబాబు తదితరులు ఘన స్వాగతం పలికారు.



# మద్యం మత్తులో వ్యక్తి హత్య - మందపల్లిలో దారుణం

**కొత్తపేట సెప్టెంబర్ 26 (ప్రభాత వార్త)**

మద్యం సేవిస్తుండగా జరిగిన వాగ్వాదంలో ఒక వ్యక్తి హత్యకు గురైనట్లు రావులపాలెం సర్కిల్ ఇన్స్పెక్టర్ రజిని కుమార్ తెలిపారు ఆయన తెలిపిన వివరాలు ప్రకారం పల్నాడు జిల్లా పిడుగురాళ్ల గ్రామానికి చెందిన కొమ్ముారి పరబ్రహ్మ శాస్త్రి 41 తను సహజీవనం చేస్తున్న భవాని మరి కొంతమంది స్నేహితులు వారితో పాటుగా కాకినాడ కు చెందిన గెడ్డం నాగభూషణం తో కలిసి పిడుగురాళ్ల నుండి ఆదివారం బయలుదేరి కాకినాడ వచ్చారు చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాల్లో దేవాలయాలను దర్శించుకుని అక్కడ నుండి కొత్తపేట మండల పరిధిలోని మందపల్లి లో వేంచేసిన శనేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం ఉదయం అభిషేకం చేయించుకొనేందుకు సోమవారం సాయంత్రం వచ్చారు.అదే రోజు రాత్రి 10 గంటల సమయంలో గుడి సమీపంలో ఉన్న సచివాలయం వద్ద పరబ్రహ్మ శాస్త్రి,నాగ భూషణం కలిసి మద్యం సేవిస్తూ ఉండగా వాగ్వాదం చోటుచేసుకుంది.ఈ వాగ్వాదం లో నాగభూషణం మద్యం సీసాతో పరబ్రహ్మం ను నుదిటి పై బలమైన రక్తపు గాయం చేసి ,ఛాతి పై పొడవగా వెంటనే కేకలు వేయడంతో తనతో పాటుగా వచ్చిన స్నేహితులు చూసి రక్తపు మడుగులో ఉన్న పరబ్రహ్మం ను కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు వైద్య పరీక్షలు చేసి చనిపోయినట్లుగా నిర్ధారించారు.ఈ విషయాన్ని మృతుని భార్య శారద కు ఫోన్ చేసి భవాని తెలిపింది.ఈ సంఘటనపై మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్.ఐ వి.మణికుమార్ కేసు నమోదు చేయగా,రావులపాలెం సి.ఐ రజనీకుమార్ దర్యాప్తు చేస్తున్నారు.నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలిపారు.



# ఎస్సీ వర్గీకరణను అడ్డుకుంటాం...

## మాలలను దూషించే విధానాన్ని మానుకోవాలి...

**అమలాపురం రూరల్, సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త):**

ఎస్సీ వర్గీకరణ చెల్లదని భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ కొంతమంది వారి స్వార్థ రాజకీయాల కోసం ఎస్సీ వర్గీకరణ అంశాన్ని తెరపైకి తెస్తున్నారంటూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా దళిత ఐక్యవేదిక కన్వీనర్ జంగా బాబురావు ధ్వజమెత్తారు. అదే జరిగితే ఎస్సీ వర్గీకరణను అడ్డుకుని తీరుతామని ఆయన హెచ్చరించారు. మాలలను దూషించే విధానాన్ని మాదిగ సోదరులు మానుకోవాలని హితవు పలికారు. అమలాపురం రూరల్ మండలం ఈదరపల్లిలోని కమర్షియల్ కాంప్లెక్స్ లో మంగళవారం జరిగిన దళిత నాయకుల అత్యవసర సమావేశానికి కన్వీనర్ జంగా బాబురావు అధ్యక్షత వహించి ప్రసంగించారు. ఎస్సీ వర్గీకరణ చెల్లదంటూ సుప్రీంకోర్టు తీర్పు చెప్పినప్పటికీ ఎస్సీ వర్గీకరణ చేయాలంటూ మాదిగ సామాజిక వర్గం నాయకులు స్థానిక జిల్లా కలెక్టరేట్ ఎదుట దీక్షలు చేస్తున్నారన్నారు. దీనిని దళిత ఐక్యవేదిక తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఎస్సీ వర్గీకరణ చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని, అడ్డుకుని తీరుతామంటూ బాబూరావు హెచ్చరించారు. కొంతమంది మాదిగ నాయకులు మాలలను టార్గెట్ చేస్తూ దూషిస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదంటూ హితవు పలికారు. ఆ విధానాన్ని మానుకోవాలని, లేనియెడల భవిష్యత్తులో తీవ్ర అనర్థాలకు దారితీస్తుందన్నారు. దళితులను విభజించి పాలించేందుకు రాజకీయ పార్టీలు కుట్రలు చేస్తున్నాయని, దీనిని మాదిగలు గుర్తించాలన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక చైర్మన్ డిబి లోక్, ప్రధాన కార్యదర్శి ఇసుకపట్ల రఘుబాబు, నాయకులు కోట రామ్మోహన్ రావు, కాకర శ్రీనివాస్,, మోర్త వెంకటేశ్వరరావు, చింతపల్లి సూరిబాబు, నాగాబత్తుల నరసింహమూర్తి, రేవు తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబు అక్రమ అరెస్టుపై ప్రజల్లోకి టిడిపి నాయకులు

**కొత్తపేట సెప్టెంబర్ 26 (ప్రభాత వార్త)**

చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ దీక్షలు చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే.చంద్రబాబు అక్రమ అరెస్టుతో తీవ్ర మనస్తాపం చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు జరిగిన అన్యాయాన్ని జరుగుతున్న పరిణామాలను ప్రజల్లో తీసుకెళ్లేందుకు కార్యరూపం దాల్చారు.దానిలో భాగంగా కొత్తపేట నియోజక వర్గ టిడిపి ఇన్చార్జ్ బండారు సత్యానందరావుఇచ్చిన కార్యాచరణను అనుసరించి ఈరోజు కొత్తపేటలో డిగ్రీ కళాశాల గేటు వద్ద విద్యార్థులకు జరిగిన విషయాలను తెలియజేస్తూ బాబుతో నేను తో నేను అంటూ టిడిపి నాయకులు కరపత్రాలు పంచారు.ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ౖ రాష్ట్రంలో అరాచక పాలన రాజ్యమేలుతుందని కక్షతో కుట్రపూరితంగా పరిపాలన సాగిస్తున్నారని. ప్రతీకారేచ్చతో చంద్రబాబు నాయుడు ని అరెస్టు చేయించారని టిడిపి నాయకులు విమర్శించారు.గతంలో ఏ ప్రభుత్వ అయినా ప్రజలు మెప్పు పొందేందుకు ప్రయత్నించి తద్వారా తిరిగి అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నించే వారన్నారు. కానీ ఇప్పుడున్న ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీని అణిచిపెట్టేయాలని చూస్తుందని.తమకున్న అధికారంతో కేసులు పెట్టి నాయకులు అరెస్ట్ చేసి పార్టీని బలహీనపరిచి పోటీయే లేకుండా చేయాలని పన్నాగాలు పన్నుతుందని వారు విమర్శించారు.తెలుగుదేశం పార్టీపై ప్రజల్లో నమ్మకం ఉందని కనుక్కునే ఇన్ని సంవత్సరాలుగా ప్రజలు పార్టీని ఆదరిస్తున్నారని తెలియజేశారు.అధికారం ఉన్నా లేకపోయినాటిడిపి ఎప్పుడు ప్రజల పక్షాన ఉంటూ తమ నాయకుడు చంద్రబాబు నాయుడుపార్టీనీ ముందుకు తీసుకుని వెళుతున్నారని తెలియజేశారు.ఇటువంటి ఆటుపోట్లు తెలుగుదేశం పార్టీకి కొత్తమీ కాదని ఎన్నో ఆటుపోట్లు అధిగమించి టిడిపి ప్రస్థానం సాగుతుందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాసరావు, బూసి జయలక్ష్మి భాస్కరరావు, విళ్ళ మారుతి,గుబ్బల మూర్తి ముద్రగడ సుబ్బారావు దూరబోయిన ప్రదీప్, కాశీ ధనరాజు, కందేరి సత్యనారాయణ, పావని, బూసి మరియమ్మ, బూసి విష్ణు టి. సీతారామరాజు, అసుల్ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# చంద్రబాబు అరెస్ట్ కు నిరసనగా - టిడిపి కరపత్రాలు పంపిణీ

**అమలాపురం టౌన్, సెప్టెంబరు 26 ప్రభాతవార్త.**

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు నేపథ్యంలో నిరసనగా అమలాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కరపత్రాలను ప్రజల దృష్టికి తీసుకువెళ్ళె కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టింది, ఈ సందర్భంగా అమలపురం నియోజకవర్గ రాష్ట్ర వాణిజ్య విభాగ అధికారప్రతినిధి కర్రీ రామస్వామి అధ్యక్షతన చేపట్టిన చంద్రబాబు అక్రమ అరెస్టు నిరసనగా కరపత్రాలను ప్రజల దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అమలపురం నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు,అమలపురం నియోజకవర్గ పరిశీలకులు పేచ్చేట్టి బాబు పాల్గొన్నారు వారితో అల్లాడి సోమనాయుడు , పేచ్చేట్టి చంద్రమౌళి,తిక్కిరెడ్డి నేతాజీ,మల్లుల పొల్లయ్య,దెందుకూరి సత్తిబాబు రాజు, క్లస్టర్ ఇంచార్జ్, యూనిట్ ఇంచార్జ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో "స్మార్ట్ ఇండియా హాకథాన్"

**గండేపల్లి సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన "స్మార్ట్ ఇండియా హాకథాన్ " విజయవంతంగా ముగిసింది. సుమారు 300 మంది విద్యార్థులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆదిరెడ్డి రమేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం విజ్ఞానదాయకంగా సాగిందని, విద్యార్థులు తమ వినూత్నమైన ఆలోచనలతో భావి భారత సాంకేతిక అభివృద్ధి కి తోడ్పడాలని వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతలుగా డా. ఎమ్. రాహుల్ భారతి, డా. ఎమ్. రవీంద్ర. డా. వి. స్వామినాథ్, డా. ఇనాముల్ హుస్సేన్ డా. రామకృష్ణ వ్యవహరించారు. ఈ సమావేశంలో డీన్ అకడమిక్ డా. పుల్లెల రవి కుమార్, విభాగాధిపతి డా. జి. ఎస్. ఎన్.మూర్తి, కో ఆర్డినేటర్ డి. వి. రవికుమార్ ఇతర విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# మేకప్‌లో షార్ట్‌కట్స్ వద్దు !



ప్రస్తుతం మేకప్ ప్రతి ఒక్కరి జీవనశైలిలో భాగమైపోయింది. అయితే ఈ విషయంలో కొంతమంది కొన్ని షార్ట్‌కట్స్ ఫాలో అయిపోతూ ఉంటారు. మరి, ఇవి మంచివో, కావో తెలుసుకుందాం రండి..

**మేకప్‌పై మేకప్ వద్దు..!** ఆఫీస్ పూర్తవగానే మీరు ఒక ఫంక్షన్‌కు వెళ్లాల్సి ఉంది. ఇంటికొచ్చి తయారై వెళ్లే సమయం లేదు. నేరుగా ఆఫీస్ నుంచే ఫంక్షన్‌కు వెళ్లాల్సి వస్తే ఏం చేస్తారు. ఉదయం వేసుకున మేకప్‌పై నుంచే తిరిగి టచప్ ఇస్తుంటారు చాలామంది కానీ అదే వద్దంటున్నారు నిపుణులు. ఎందుకంటే మేకప్ పైన వేసే మేకప్ సరిగా సెట్ అవ్వదు. పైగా ఎబ్బెట్టుగా కనిపిస్తుంది. చర్మం బాగా ఎండిపోయినట్లు నిర్జీవంగా మారిపోవడమే కాకుండా మొటిమలు కూడా వచ్చే అవకాశాలు ఎక్కువంటున్నారు నిపుణులు.

**బ్రష్‌లు శుభ్రం చేస్తున్నారా? ...** మీరు ఉపయోగించే మేకప్ బ్రష్‌లను శుభ్రం చేసి ఎన్ని రోజులైంది? ఇలా అడుగుతున్నారేంటని అనుకుంటున్నారా? ఎందుకంటే.. తరచూ శుభ్రం చేయని బ్రష్‌లలో బ్యాక్టీరియా చేరు తుంది. వాటిని తిరిగి ఉపయోగిస్తే లేనిపోని చర్మ సమస్యలు కొని తెచ్చుకున్నట్లే. అందుకే మేకప్‌కు ఉపయోగించే బ్రష్‌లనుఎప్పటి కప్పుడు శుభ్రం చేయడం తప్పనిసరి.

**సన్‌స్క్రీన్ తప్పనిసరి...** చాలామంది మేకప్ వేసుకున్నాం కదా.. ఇంక సన్‌స్క్రీన్ అవసరం ఉండదులే అనుకుంటారు. కానీ అది పొరపాటు. మిగతా సమయాల్లో ఎలా ఉన్నా



మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లాల్సి వస్తే తప్పకుండా సన్‌స్క్రీన్ రాసుకోవాలి. ఎందుకంటే సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల నుంచి చర్మాన్ని రక్షించగలిగేదా సన్‌స్క్రీన్ మాత్రమే. సన్‌స్క్రీన్ రాసుకున్న తర్వాత దాని మీద మామూలుగా మేకప్ వేసుకున్నా సెట్ అవుతుంది.

**డ్రయర్‌తో తల ఆరబెడుతున్నారా?** పొద్దున్నే లేచి తలస్నానం చేసే సరికే ఆఫీసు టైం దగ్గరపడుతుంది. ఇక తల ఆరబెట్టుకునే టైం ఎక్కడుంటుంది? అందుకే గబగబా హెయిర్ డ్రయర్‌తో ఆరబెట్టేసి, స్ట్రెయిట్‌నర్‌తో స్ట్రెయిట్



చేసేసి, నచ్చిన హెయిర్ స్టైల్ వేసేసుకుంటారు చాలామంది. కానీ దానివల్ల జుట్టుకు, ఆరోగ్యానికి నష్టం .

**నిద్రపోయే ముందు....** పార్టీకో, పంక్షన్‌కో వెళ్లొచ్చి బాగా అలసిపోయారు. ఇక ఏపనీ చేసే ఓపిక లేక అలాగే వెళ్లి మంచం ఎక్కేస్తారు. ఇలా చేస్తే మీ చర్మానికి మీరే హాని తలపెట్టినట్లువుతుంది. ఎందుకంటే ముందు మీ



ముఖానికి ఉన్న మేకప్‌ను పూర్తిగా తొలగించుకోవాలి. లేందంటే మేకప్ అవశేషాలతో చర్మ రంధ్రాలు మూసుకుపోయి మృతకణాలు, మొటిమల సమస్యలు తప్పవంటున్నారు నిపుణులు.

**గడుపు తేదీ గమనిస్తున్నారా? ......** మేకప్ సామగ్రి కొన్న తర్వాత అవి ఎన్ని రోజులు ఇంట్లో అలానే ఉన్నా వాటిని ఉపయోగిస్తూనే ఉంటాం. కానీ వీటి గడుపు తేదీ కూడా ఎప్పటికప్పుడు గమనించా లంటున్నారు నిపుణులు. ఒకవేళ ఎక్స్‌పైరీ దాటిన ఉత్పత్తులను ఉపయోగిస్తే అలర్జీ, చర్మ సంబంధిత సమస్యలు తలెత్తే ప్రమాదం ఎక్కువంటున్నారు. కాబట్టి గడువుతేదీని బట్టి ఏడాదికోసారి మేకప్ ఉత్పత్తులు మార్చడం మంచిది. ❑

# అటవీ శాఖ తొలి అధికారిణి



కజిరంగా నేషనల్ పార్క్.. 430 చదరపు కిలోమీటర్లు విస్తరించి ఉన్న ఈ అటవీ ప్రాంతానికి 118 ఏళ్ల ఘన చరిత్ర ఉంది. వన్యప్రాణులు, ఖడ్గమృగాలు, వందలాది పక్షులు, క్షీరదాలు, చుట్టూ పచ్చదనంతో అలరారే ఈ జాతీయ ఉద్యానవన సంరక్షణ బాధ్యతలు ఇప్పటివరకు పురుషుల చేతుల్లోనే ఉన్నాయి. కానీ తొలిసారిగా ఈ పగ్గాలందుకోనున్నారు భారత అటవీ శాఖ అధికారిణి డాక్టర్ సొనాలీ ఘోష్. ఈ ఘనత సాధించిన తొలి మహిళగా చరిత్రకెక్కరు.

**ఆమె ప్రమేయంతో...** మన దేశంలోని సుప్రసిద్ధ జాతీయ ఉద్యానవనాల్లో కజిరంగా నేషనల్ పార్క్ ఒకటి. దేశంలోనే సందర్శకుల తాకిడి ఎక్కువగా ఉన్న రెండో నేషనల్ పార్క్ ఇది. అసోంలోని బ్రహ్మపుత్ర నది ఒడ్డున 430 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో వ్యాపించి ఉన్న ఈ జాతీయ పార్కు, ఒంటి కొమ్ము ఖడ్గమృగాలకు నెలవు. ప్రపంచ వ్యాప్తంగా మూడింట రెండు వంతుల ఒంటి కొమ్ము ఖడ్గ మృగాలు ఇక్కడ ఉన్నట్లు ఖడ్గ మృగాల జనగణన నివేదికలు చెబుతున్నాయి. అయితే ఇది ఇప్పటి మాట. ఒక్కసారి 118 ఏళ్ల వెనక్కి వెళ్తే.. 1904లో ఈ ఖడ్గ మృగాల సంఖ్య శూన్యం. అప్పటి భారత వైస్రాయ్ లార్డ్ కర్జన్ భార్య మేరీ కర్జన్. ఆ సమయంలో కజిరంగాను సందర్శించడంతో.. వేటగాళ్ల వల్లే ఈ ఖడ్గ మృగాలు అంతరించిపోయాయన్న విషయం తెలుసుకన్నారు. దీంతో ఈ విషయాన్ని ఆమె తన భర్త లార్డ్ కర్జన్‌తో చెప్పడం.. ఆయన చొరవ తీసుకోవడంతో 1908లో దీన్ని రిజర్వ్ ఫారెస్ట్‌గా ప్రకటించారు. 1974లో జాతీయ ఉద్యానవనంగా హోదాను అందుకున్న కజిరంగాను 1985లో ప్రపంచ వారసత్వ సంపదగా యునెస్కో గుర్తించింది.

**అడవులపై ప్రేమతో...** ఇలా గత 118 ఏళ్లుగా ఒక్కో ఘనతను అందుకుంటూ వచ్చిన ఈ జాతీయ ఉద్యానవనానికి ఇన్నేళ్లుగా పురుషులే అటవీ అధికారులుగా ఉన్నారు. ఇకపై ఆ బాధ్యతల్ని ప్రముఖ మహిళా ఐఎఫ్ఎస్ ఆఫీసర్ డాక్టర్ సొనాలీ ఘోష్ అందుకోనున్నారు. తద్వారా ఈ జాతీయ ఉద్యానవనానికి తొలి మహిళా ఫీల్డ్ డైరెక్టర్‌గా చరిత్ర సృష్టించనున్నారామె. ఆర్మీ కుటుంబంలో పుట్టి పెరిగిన సొనాలీ.. తన తండ్రి ఉద్యోగ రీత్యా చిన్నతనం నుంచి అటవీ ప్రాంతాల్లో ఎక్కువగా గడిపారు. దీంతో ప్రకృతి, వన్యప్రాణి సంరక్షణపై ప్రేమను పెంచుకున్నారు. ఈ మక్కువతోనే వన్యప్రాణి సంరక్షణ, అటవీ శాఖలోనే తన కెరీర్‌ను వెతుక్కోవాలనుకున్న ఆమె. అటవీ, వన్యప్రాణి శాస్త్రం ప్రధాన సబ్జెక్టులుగా పిజి పూర్తి చేశారు. 'ఎన్విరాన్‌మెంటల్ లా' విభాగంలో పిజి డిప్లొమా చేశాక.. ఇండో-భూటాన్ భూభాగంలో విస్తరించి ఉన్న మానస్ నేషనల్ పార్క్‌లోని పులుల సంరక్షణకు రిమోట్ సెన్సింగ్ టెక్నాలజీ ఎంతవరకు ఉపయోగపడుతుందన్న అంశంపై పరిశోధనలు చేసి డాక్టరేట్ పొందారు. ఇక 2000-2003 ఐఎఫ్ఎస్ బ్యాచ్ టాపర్‌గా నిలిచిన సొనాలీ.. అసోం రాష్ట్ర జూ డివిజన్, కజిరంగా నేషనల్ పార్క్ పరిధిలోని అడవులకు అసిస్టెంట్ కన్జర్వేటర్‌గా తొలి బాధ్యతలు అందుకున్నారు.

**వివిధ హోదాల్లో....** తన 23 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌లో.. వివిధ హోదాల్లో విధులు నిర్వర్తించారు సొనాలీ. 'సెంట్రల్ జూనియర్ అథారిటీకి డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ (డిఐజి)గా, స్వచ్ఛ భారత్ మిషన్'కి డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించిన ఆమె. ఢిల్లీలోని నేషనల్ జూలాజికల్ పార్క్ డైరెక్టర్‌గా పనిచేశారు. ప్రస్తుతం గువహటి 'చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్' హోదాలో కొనసాగుతోన్న ఆమె. కజిరంగా నేషనల్ పార్ ఫీల్డ్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. . ఈ క్రమంలో వన్యప్రాణి పర్యాటకానికి సంబంధించినకార్యక్రమాలు నిర్వహించడం, వన్యప్రాణి సందర్శన, పర్యటకాన్ని ప్రోత్సహించడం, సందర్శకుల అనుమతులు.. వంటి అంశాలపై దృష్టి సారించనున్నారు. గత కొన్నేళ్లుగా అటవీ శాఖలో మహిళల సంఖ్య క్రమంగా పెరుగుతుండడం మంచి పరిణామం అంటున్నారామె.

**అది మంచి పరిణామం !..**2000లో నేను విధుల్లో చేరినప్పుడు మహిళా ఐఎఫ్ఎస్ ఆఫీసర్ల సంఖ్య వంద కంటే తక్కువగా ఉండేది. కానీ గత కొన్నేళ్లుగా ఈ రంగాన్ని ఎంచుకునే మహిళలు పెరుగుతున్నారు. అయితే ఈ రంగంలో మహిళలు ఇంటిని-పనిని సమన్వయం చేసుకోవడం కష్టమే. ఈ విషయంలో నేనూ పలు సవాళ్లను ఎదుర్కొన్నా.ఎందుకంటే అడవుల్లో పిల్లల కోసం వైద్య, విద్యా సదుపాయాలు ఉండవు. పసి పిల్లల్ని చూసుకోవడానికి క్రెచ్ లాంటి వసతులు కూడా తక్కువే! నేను విధుల్లో చేరిన కొత్తలో అయితే బాత్‌రూమ్స్/టాయిలెట్స్ సదుపాయాల్లేక పలు ఇబ్బందులు ఎదుర్కొన్నా. నిజానికి ఈ పరిస్థితుల్లో క్రమంగా మార్పులొస్తున్నాయి. కానీ వర్క్-లైఫ్ బ్యాలన్స్ చేసుకోవడానికి కావాల్సిన సదుపాయాలన్నీ సమకూరితే.. పురుషులతో సమానంగా మహిళలూ ఈ రంగంలో రాణించగలరు. అంతేకాదు. అటవీ వాతావరణంలో పెరిగిన పిల్లలు జీవితానికి సంబంధించిన బోలెడన్ని విషయాలు నేర్చుకోగలుగుతారు. అవి వారికి వ్యక్తిగతంగానే కాదు. కెరీర్‌లోనూ దూసుకుపోయేలా సహాయపడతాయి అంటోన్న సొనాలీ. ఎంచుకున్న రంగమేదైనా మనసు పెట్టి పనిచేస్తే ఎదురే ఉండదంటున్నారు. వన్యప్రాణి సంరక్షణ, అటవీ పరిరక్షణపై ఆయా వేదికలపై ప్రసంగాలు కూడా ఇస్తుంటారీ ఐఎఫ్ఎస్ ఆఫీసర్. ❑



## చెలి చిట్కా

వేపుడు పులుసు.. కూర ఏదైనా ఉప్పు ఎక్కువైతే దానిలో పచ్చి ఉల్లిపాయ ముక్కలు వేయండి. పావు గంట తర్వాత వాటిని తీసేస్తే సరిపో తుంది. ❑

# శరీరం దృఢంగా..




ప్లాంక్స్.. సులువుగా చేయగలిగే వ్యాయామం. దీంతో శరీరం దృఢంగా మారుతుంది. ప్లాంక్స్ చేయడం మొదట్లో కష్టంగా అనిపించినప్పటికీ రోజూ సాధన చేయడం వల్ల లాభాలు చాలానే.. అవేమిటంటే...

- భుజాలు, చేతులు బలంగా తయారవుతాయి. చక్కని ఆకృతిని పొందుతాయి.
- ఎముకలు, కీళ్లు, కండరాల స్థానంలో మార్పు రాదు.
- ప్లాంక్ చేస్తే వెన్ను కండరాలు బలోపేతం అవుతాయి. వెన్ను నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.
- రోజూ ప్లాంక్స్ చేస్తే అదనపు క్యాలరీలు ఖర్చవుతాయి. జీవక్రియరేటు పెరుగుతుంది.
- కండరాల అలసట, ఒత్తిడి తగ్గుతుంది. మానసిక ఆరోగ్యం కూడా మెరుగవుతుంది. ❑

# పట్టు చీరెపై మరక సులువుగా..

పండగలకు వేడుకలకు వ్రత మూహూర్తాలకు పట్టు చీరెలు కట్టందే గడవదు. కానీ వాటిపై ఏవైనా మరకలు పడితే మాత్రం మనసు చివుక్కుమంటుంది. వాటిని సలువుగా తొలగించే చిట్కాలివి.



- పట్టు వస్త్రాల మీద చాక్లెట్ మరకలు పడితే గోరువెచ్చని నీళ్లలో జాడించి ఉతికితే పోతాయి. పెరుగు, వెన్న వంటి మరకలు పడితే మాత్రం మరకపై ఒక చుక్క కార్బన్ టెట్రాక్లోరైడ్‌ను వేసి ఉతకాలి.
- కాఫీ, టీలు పడితే పట్టు వస్త్రంపై మరక ఎబ్బెట్టుగా కనిపిస్తుంది. ఇలాంటప్పుడు కార్బన్ ట్రెట్రాక్లోరైడ్‌ను అద్ది ఆపై ఉతికితే మరకలు పోతాయి. అప్పటికీ పోకపోతే చన్నీటిలో కొద్దిగా హైడ్రోజన్ పెరాక్సైడ్ ఆ నీటిలో ఉతికితే సరి.
- అసలే వర్షాకాలం. పేరంటానికో, ఏదైనా కార్యక్రమానికో రోడ్డుపై నడిస్తే.. బురద మరకలు అంటడం ఖాయం. వీటిని వదిలించడానికి కాస్త షాంపూ చాలు. అదే షూ పాలిష్ మరకలు పడితే కొద్దిగా లిక్విడ్ డిటర్జెంట్ వేసి రుద్దాలి. ఆపై రబ్బింగ్ ఆల్కహాల్ వేసి మరోసారి మృదువుగా ఉతికి ఆరేయాలి.
- పట్టు వాటిమీద ఇంక్ లేదా లిప్‌స్టిక్ డిటర్జెంట్ మరకలు పడితే ఆ భాగంలో పేపర్ టవల్‌ను ఉంచి వెనుక నుంచి డ్రైక్లీనింగ్ ద్రావణం లేదా ఆల్కహాల్ రాయండి. మరక పూర్తిగా పోయేవరకు నీటిని వాడకూడదు. అదే నెయిల్ పాలిష్ పడితే అసిటోన్‌లో ముంచితే సరిపోతుంది. ❑

# క్యారట్ మూంగ్‌దాల్ సలాడ్



పచ్చిగా, కచ్చాపచ్చాగా, ఉడికించి.. ఎలా తిన్నా టేస్టీగానే ఉంటుంది. క్యారట్ అందుకే కరకరల క్యారట్‌ను మరింత రుచిగా ఇలా కూడా వండుకోవచ్చు.

**తయారీకి కావల్సినవి :** క్యారట్ తురుము- కప్పు, పెసరపప్పు-పావు కప్పు, పచ్చికొబ్బరి తురుము-రెండు టేబుల్ స్పూన్లు, పచ్చిమిర్చితరుగు-రెండు టీస్పూన్లు, నిమ్మరసం-రెండు టీస్పూన్లు, ఉప్పు-రుచికి సరిపడా, కొత్తిమీర తరుగు-టేబుల్ స్పూను.

**తయారీ విధానం :** పెసరపప్పుని శుభ్రంగా కడిగి గంటసేపరు నానబెట్టుకోవాలి. నానిన పప్పులోనీళ్లు వంపేసి పప్పుని పెద్ద గిన్నెలో వేయాలి. ఈ పప్పులో క్యారట్ తురుము, కొబ్బరి, పిచ్చిమిర్చి తురుము, నిమ్మరసం, ఉప్పువేసి చక్కగా కలపాలి. చివరిగా కొత్తిమీర తరుగుతో వేసి సర్వ్ చేసుకోవాలి. ❑

# నువ్వులతో జ్ఞాపకశక్తి

పిల్లల్ని స్కూలుకి, ఆయన్ని ఆఫీసుకి పంపాలి. ఈ హడావుడి లో ఏ వస్తువు ఎక్కడ పెట్టామో మర్చిపోతాం. అంతే కాదు, రేపు బాబు స్కూలుకి వెళ్లేప్పుడు గుర్తుపెట్టుకుని మరీ పెన్సిల్ బాక్సు ఇవ్వాలనుకుంటాం. కానీ, ఆ ధ్యాసే ఉండదు. మన ఇంట్లో దొరికే నువ్వుల్లో ఆరోగ్యకరమైన విటమిన్లెన్నో ఉన్నాయి. వీటిని రోజువారీ ఆహారంలో తీసుకోవడం వల్ల జ్ఞాపకశక్తి సహా పలురకాల ఆరోగ్యకరమైన ప్రయోజనాలు న్నాయి.



అవేంటో తెలుసుకుందాం...

**బరువు తగ్గించే :** నువ్వుల్లో ఉండే లిగ్నాన్స్ బరువుని తగ్గిస్తాయి. హార్మోన్ల పని తీరుని మెరుగు పరిచి చెడు కొవ్వుని పెరగుండా చేస్తాయి.

**జీర్ణవక్తిని పెంచి...** వీటిల్లోని పీచు జీర్ణశక్తిని పెంచుతుంది. పేగు కదలికల్ని సులభం చేస్తుంది. కడుపు నిండిన భావన కలిగించి అతిగా తినకుండా చేస్తాయి. వీటిలో ఉండే విటమిన్ ఇ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచు తుంది.

**మెదడుకి మేలు..** వీటిలో మెగ్నీషియం ఎక్కువ ఇది మెదడు ఆరోగ్యాన్ని కాపాడుతుంది. జ్ఞా పకశక్తిని నాడీవ్యవస్థ పని తీరునీ మెరుగుపరుస్తుంది.

**గుండెకు ఆరోగ్యం....** వీటిఓ ఒమోగా 3ఫాటీ యాసిడ్లు ఎండుగా ఉంటాయి . ఇవి కొలెస్ట్రాల్‌ని కరిగించడమే కాకుండా, శరీరంలో చెడు కొవ్వుని పెరగకుండా చూస్తాయి. 5. రోగ నిరోధకశక్తి.. నువ్వులోని జింక్ యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేసి శరీరానికి వ్యాధులో పోరాడశక్తినిస్తుంది. ❑

# ఏది ఎక్కువ పుణ్యమంటే..

ఒక రోజు వశిష్ఠుడు విశ్వామిత్రుడి ఆశ్రమానికి వచ్చాడు. చాలాసేపు ఎన్నో విషయాలు మాట్లాడుకున్నాక అతడు తిరిగి వెళ్లేటప్పుడు కలకాలం గుర్తుండే కానుక సమర్పించాలని తన వెయ్యేళ్ల తపశ్శక్తిని ధారపోశాడు విశ్వామిత్రుడు. కొన్నాళ్లకు తన ఆశ్రమానికి విశ్వామిత్రుడు రాగా సకల ఉపచారాలూ చేశాడు వశిష్ఠుడు. పుణ్యానికి సంబంధించిన విషయాలు మాత్రం కొద్దిసేపే మాట్లాడుకున్నారు. వీడ్కోలు సమయంలో అందాకా తాము మాట్లాడుకున్న మంచి విషయాల పుణ్య ఫలాన్ని బహుమానంగా ఇస్తున్నట్టు చెప్పాడు వశిష్ఠుడు. విశ్వామిత్రుడు చిన్నబోయాడు. తానుకానుకగా ఇచ్చిన వెయ్యేళ్ల తపఃఫలానికి బదులు కొద్దిసేపు మాట్లాడుకున్న మంచి మాటల పుణ్యఫలం సాటి రాదుగా అనుకుని, ఆ మాటే అడిగాడు విశ్వామిత్రుడు. వాదన పెరిగి, ఏది గొప్పదో తెలుసుకోవడానికి ఇద్దరూ బ్రహ్మవద్దకు వెళ్లారు. ఆయన విష్ణువు వద్దకు వెళ్లమన్నాడు. విష్ణువు, పరమశివుడే సరైన సమాధానం చెప్పగలడన్నాడు. శివుడేమో పాతాళంలో ఉన్న ఆదిశేషుడు తప్ప మరెవరూ చెప్పలేరని అక్కడికి పంపాడు. సందేహాన్ని తీర్చాలంటే కొంత వ్యవధి కావాలని, అప్పటివరకు తాను మోస్తున్న భూలోకాన్ని ఇద్దరిలో ఎవరో ఒకరు మోయాలంటూ షరతు పెట్టాడు ఆధిశేషుడు. తలపై పెట్టుకుంటే బరువు కనుక గగనంలో నిలబెట్టగలిగితే మంచిదని సలహా ఇచ్చాడు. వెంటనే విశ్వామిత్రుడు 'నా వేయి సంవత్సరాల తపఃఫలాన్ని ధారపోస్తాను. ఆ తపశక్తితో ఈ భూమి ఆకాశంలో నిలబడుగాక అన్నాడు. కానీ భూమిలో చలనం లేదు. అప్పుడు వశిష్ఠుడు ' ఒక పూట సమయంలో మేం చర్చించిన ఆధ్యాత్మిక విషయాల వలన కలిగిన పుణ్యఫలం ధారుపోస్తున్నాను. ఆ శక్తితో భూమి ఆకాశంలో నిబడాలని కోరుకుంటు న్నాను అన్నాడు. అంతే ఆదిశేషుని తలపై ఉన్న భూమి ఆకాశంలో తేలుతూ నిలబడింది. కాసేపయ్యాక ఆదిశేషుడు తిరిగి భూమిని తన తలపై పెట్టుకుని మీరిద్దరూ ఇక వెళ్లవచ్చు అన్నాడు. వెయ్యేళ్ల తపశ్శక్తి కంటే కొద్దిసేపటి మంచి మాటల పుణ్యఫలమే గొప్పదని గ్రహించారు. మంచి మాటల ప్రభావం గొప్పదంటూ రామానుజులు చెప్పిన కథ ఇది. ❑

ఆధ్యాత్మికం

# మనసుకి నచ్చినట్టుగా ..

మారిన జీవనశైలి పెరిగిన అంతర్జాల వినియోగం.. భార్యాభర్తలు కలిసి గడిపే సమయాన్ని తగ్గిస్తోందం టున్నాయి పలు అధ్యయనాలు. ఆ ఇబ్బందుల్ని అధిగమించి సంసారాన్ని సంతోషంగా సాగేలా చేయాలంటే ఈ చిట్కాలు పాటించమంటున్నారు నిపుణులు.



❖ ఆలుమగలు ఇద్దరూ ఉద్యోగాలు చేస్తే కానీ ఇల్లు గడవని రోజులు.. దాంతో మిగిలిన సమయాన్ని కుటుంబ బాధ్యతల నిర్వహణ, పిల్లల పెంపకం వంటి వాటికోసమే కేటాయించాల్సిన పరిస్థితి. ఈ ఇబ్బంది మీకూ ఉందా! అయితే, పనుల పంపకంతో కాస్త వెసులువాటు తీసుకోండి. ఇంట్లో ఎవరి పని వారు పూర్తి చేసుకోవాలన్న నిబంధన తీసుకురండి. అంటే ఉదయాన్నే వేసుకోవాల్సిన దుస్తులను ముందు రోజే ఎవరికివారు తీసి పెట్టుకోవడం, షూస్ పాలిష్ చేసుకోవడం వంటివన్న మాట. వీటితో మీకు కొంత తీరిక చిక్కుతుంది.

❖. ఇద్దరికీ కాస్త సమయం దొరికిందంటే చాలు.. ఫోనులు మాట్లాడటం, వీడియోలు చూస్తూ గడిపేయడం చేస్తున్నారా? దీనివల్ల ఇలా ఎవరికివారే పర్చువల్ ప్రపంచంలో మునిగి తేలుతుంటే మీ ఇద్దరి సంతోషం కోసం సమయందొరకదు. మీరు మాత్రమే ఉన్నప్పుడు ఓ అరగంటైనా ఫోనుల్ని, టీవిల్ని ఆపేసి మనసు విప్పి మాట్లాడుకోండి. ఆ టైమ్ మీ మధ్య అభతద్రను దూరం చేస్తుంది. ఆనందనంగా గడిపేందుకు బాటలు వేస్తుంది.

❖ మీ కోసం కేటాయించుకునే సమయం ఎంతో ఎప్పుడైనా గమనించుకున్నారా? అయినా అసలు అలా ప్రత్యేకంగా ఎందుకు కేటాయించుకోవాలి? ఇంక ఇంట్లో కలిసే ఉంటాం కదా అనేయకండి. మనసుకి నచ్చినవారితో మాట పంచుకోవడానికీ, ఏకాంతంగా గడపడానికి కొంత సమయం ఉంటేనే ఒకరికి ఒకరు తోడుగా ఉన్నామన్న భావన ఉంటుంది. లేదంటే ఒంటరితనం ఒత్తిడిని కలుగజేస్తుంది. అసహనానికి గురి చేస్తుంది. అలానే ఏం చేసినా ఎవరికి వారు కాకుండా ఇద్దరూకలిసి చేయండి కలిసి నడవండి. కాఫీ తాగుతూ కబుర్లు చెప్పుకోండి. టివినే చూస్తున్నా.. సరదాగా ఆ సమయాన్ని వినియోగించుకోండి. అలా చేస్తుంటే మీ మధ్య దూరం పెరగదు. ❑

# ఆరోగ్య గుణాలు మెండుగా..



తీపి కోసం చక్కెరకు ప్రత్యా మ్నా యంగా బెల్లం వాడు తాం. ఆరోగ్య గుణాలు మెండుగా ఉండే బెల్లం సత్వరమే శక్తి నివ్వడమే కాదు శరీరాన్ని వెచ్చగా ఉంచుతుంది. బెల్లం తినడంవల్ల కలిగేప్రయోజనాలివి..

- బెల్లం జీర్ణాశయంలోని ఎంజైమ్‌లను ఉత్తేజం చేసి జీర్ణక్రియ సాఫీగా జరిగేలా చూస్తుంది.
- కాలేయంలోని విషపదార్థాలను తొలగిస్తుంది. ఒంట్లోని మలినాలను బయటకు పంపుతుంది. సత్వర శక్తినిస్తుంది.
- దీనిలోని యాంటీ ఆక్సిడెంట్లు. జింక్, సెలీనియం వంటి లవణాలు ఫ్రీరాడికల్స్‌ను బయటకు పంపుతాయి.
- మహిళలు రోజూ కొద్దిగా బెల్లం తింటే నెలసరి సమయంలో వచ్చే పొత్తికడుపులో నొప్పి, పోస్ట్ మోనోపాజ్ లక్షణాలు తగ్గిపోతాయి.
- బెల్లంలో అధిక మోతాదులో ఉండే ఐరన్, ఫోలిక్ ఆమ్లం రక్తహీనత సమస్యను తగ్గిస్తాయి. ముఖ్యంగా గర్భిణులకు బెల్లం అన్ని విధాలా మేలు చేస్తుంది.
- వేడినీళ్లలో బెల్లం వేసుకొని తాగితే ఈ సీజన్ తరచుగా వేధించే జలుబు, దగ్గు నుంచి ఉపశమనం లభిస్తుంది. బెల్లం తింటే ఒళ్లు వెచ్చగా ఉంటుంది. ❑



లక్షసంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జ్యోతుల నవీన్ కుమార్

## బాబు కోసం నేను సైతం.. అంటూ లక్ష సంతకాల సేకరణ

### జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ,కాకినాడ , సెప్టెంబర్ 26, ప్రభాతవార్త: కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో బాబు కోసం నేను సైతం అంటూ ..లక్ష సంతకాల సేకరణ కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోనూ చేపట్టారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి సోమవారం జగ్గంపేటలో ప్రారంభించిన లక్షసంతకాల సేకరణలో భాగంగా మంగళవారం కాకినాడ పార్లమెంటు అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్ నేను సైతం అంటూ ముందుగా ఏలేశ్వరంలో టిడిపి నాయకులు ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలియజేసి అక్కడ సేకరించిన సంతకాల పత్రాలను జగ్గంపేట మండలం ఇర్రిపాకలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూకి అందజేసి అనంతరం ప్రత్తిపాడు, పిఠాపురం, పెద్దాపురం, కాకినాడ సిటీ, కాకినాడ రూరల్, తుని, కాకినాడ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల దీక్షా శిబిరాలని సందర్శించి వారందరికీ సంఘీభావం తెలియజేసి నియోజకవర్గం ఇంచార్జ్‌లకు సంతకాల సేకరణ బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో నవీన్ వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## టిడిపి నేతల వినూత్న నిరసన

### అక్రమ అరెస్టులు ఆపాలంటూ దున్నపోతుకు వినతిపత్రం

రావులపాలెం ,సెప్టెంబర్ 26, ప్రభాతవార్త: ప్రజాపాలన, రాష్ట్ర అభివృద్ధి గాలికి వదిలేసి ప్రతిపక్షాలపై కక్ష పూరిత రాజకీయాలే సిఎం జగన్ చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జి బండారు సత్యానందరావు ఆరోపణ వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ రావులపాలెం టిడిపి కార్యాలయం వద్ద గత పద్నాలుగు రోజులుగా జరుగుతున్న నిరసన దీక్షలో భాగంగా మంగళవారం కొమరాజు లంక, పొడగట్లపల్లి, రావులపాలెం, గోపాలపురం, కొత్తపేట మండలాల పర్యవేక్షణలో అంకంపాలెం, మెర్లపాలెం, లొల్ల, నార్కెడిమిల్లి, ర్యాలి, కట్టుంగ, వాడపల్లి గ్రామాలకు చెందిన క్లస్టర్, యూనిట్ ఇంచార్జ్‌లు చేపట్టిన దీక్షల్లో బండారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగ పాలన మాపేసి రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తున్న జగన్ దున్నపోతు నిద్రమాని మేలుకోవాలని సూచించారు. అనంతరం ప్రతిపక్షాలపై అక్రమ అరెస్టులు ఆపాలని దున్నపోతుకు వినతిపత్రాన్ని సమర్పించి వినూత్న నిరసన తెలిపారు. దున్నపోతు లాంటి వైసిపి ప్రభుత్వానికి బుద్ధిని ప్రసాదించు దేవుడా.. అని ప్రజాస్వామ్య అధికారంతో నియంతలుగా ప్రవర్తిస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని సత్యానందరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు వాసిరెడ్డి రాంబాబు, మాజీ ఎంపి అయితాబత్తుల బుచ్చి మహేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో వ్యక్తి దారుణ హత్య

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ,సెప్టెంబర్ 26, ప్రభాతవార్త: మద్యం సేవిస్తుండగా జరిగిన వాగ్వాదంలో ఒక వ్యక్తి హత్యకు గురైనట్లు రావులపాలెం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రజనీ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. పల్నాడు జిల్లా, పిడుగురాళ్ల గ్రామానికి చెందిన కొమ్మూరి వరబ్రహ్మ శాస్త్రి 41 తను సహజీవనం చేస్తున్న భవాని అనే కొంతమంది స్నేహితులు వారితో పాటుగా కాకినాడకు చెందిన గెద్దం నాగభూషణంతో కలిసి పిడుగురాళ్ల నుండి ఆదివారం బయలుదేరి కాకినాడకు వచ్చారు. మళ్ళీ ఉన్న పరిసర ప్రాంతాల్లో దేవాలయాలను దర్శించుకుని అక్కడి నుండి కొత్తపేట మండల పరిధిలోని మందపల్లిలో వేంచేసిన శనేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం ఉదయం అభిషేకం చేయించుకునేందుకు సోమవారం సాయంత్రం వచ్చారు. అదే రోజు రాత్రి 10 గంటల సమయంలో గుడి సమీపంలో ఉన్న సదావారం వద్ద పం బ్రహ్మశాస్త్రి, నాగ భూషణం కలిసి మద్యం సేవిస్తూ ఉండగా వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ వాగ్వాదంలో నాగభూషణం మద్యం సీసాతో వరబ్రహ్మంను నుదుటిపై బలమైన రక్తపు గాయం చేశాడు. ఫాతిపై పొడగా వెంటనే కేకలు వేయడంతో తనతోపాటుగా వచ్చిన స్నేహితులు చూసి రక్తపు మడుగులో ఉన్న వరబ్రహ్మంను కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు వైద్య పరీక్షలు చేసి చనిపోయినట్లుగా నిర్ధారించారు. ఈ విషయాన్ని మృతుని భార్య శారదకు ఫోన్ చేసి భవాని తెలిపింది. ఈ సంఘటనపై మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై వి.మణికుమార్ కేసు నమోదు చేయగా రావులపాలెం సిఐ రజనీ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలిపారు.

## లోకేష్ పేరు చిత్తుకాగితాల్లో కూడా రాయం: కొడాలి నాని

విజయవాడ,సెప్టెంబర్ 26, ప్రభాతవార్తప్రతినిధి: లోకేష్ తమ పేర్లు రెడ్‌బుక్ లో రాస్తున్నాడని,తాము లోకేష్ పేరు చిత్తు కాగితాల్లో కూడా రాయమని మాజీ మంత్రి కొడాలి వెంకటేశ్వరరావు(నాని) ఎద్దేవా చేశారు.ఎన్ని కేసులుంటే అంత పెద్దవాడు అని చెప్పిన లోకేష్ తన తండ్రి జైలు కెళ్తే ఎందుకు ఏడుస్తున్నాడన్నారు. చంద్రబాబుకు పెద్ద పదవి వద్దా అంటూ వెక్కిరించారు.బాబు అరెస్టతో లోకేష్ తిరుగాళ్ళలో తప్పిపోయిన పిల్లాడిలా బిత్తర చూపులు చూశాడని విమర్శించారు. కొట్టండి,జైల్లో పెట్టండి.నిరూపించండి అన్న లోకేష్ అన్నారు.ఇప్పుడు బెయిల్ కోసం కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని దుయ్యబట్టారు.అడివిల్లో స్కౌట్ పెస్ట్ లోకేష్ అన్నయ్యంటాడు. ఒ పక్కన అన్నయ్యను,మరో పక్క మావయ్యను పెట్టుకుని ఏదో చేద్దామని లోకేష్ అనుకుంటున్నాడన్నారు. 2శాతం హెరిటేజ్ షేర్లు అమ్మితే కోట్లు వస్తాయని భువనేశ్వరి అంటున్నారు. హెరిటేజ్ షేర్లు అమ్మి ప్రజలకు దమ్మిడీ ఇస్తారా ఆని ప్రశ్నించారు. తన భర్తను పనికిరాని వ్యక్తిగా చేసినప్పుడు ఎలా ఉందని భువనేశ్వరి అంటున్నారు. ఏసీలు,ఫ్రిజ్‌లు,కూలర్లు ఉండటానికి అదేం ఇల్లు కాదన్నారు.జైలులో ఉంటే దోమలు కుట్టక, రంభ, ఊర్వశి, మేనకలు కన్ను కొడతారా? అని ఎద్దేవా చేశారు. తప్పు చేసే వాడికి జైలుకు వెళ్లక,ఎక్కడికి వెళ్తాతాడన్నారు.

## పరిటాల సునీతను ఫోన్‌లో పరామర్శించిన రామకృష్ణ

అనంతపురం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త బ్యూరో: టిడిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ మాజీ మంత్రి పరిటాల సునీత చేపట్టిన ఆమరణ దీక్షను మంగళవారం పోలీసులు భగ్నం చేశారు. అనంతరం ఆమెను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీతో ఆమె ఆసుపత్రిలోనే దీక్షను కొనసాగించారు. అనంతరం మధ్యాహ్నం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. విషయం తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఫోన్‌లో ఆమెను పరామర్శించారు. ఈ సందర్భంగా పోలీసుల తీరును రామకృష్ణ తప్పు బట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రతిపక్ష నేతలను ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు.

# చంద్రబాబును ఎదుర్కొనే సత్తా లేకే అక్రమ కేసులు, అరెస్టులు

### జగన్‌రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా రానున్న ఎన్నికల్లో చంద్రబాబు సిఎం స్థానంలో కూర్చోవడం ఖాయం: వనమాడి కొండబాబు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ,సెప్టెంబర్ 26, ప్రభాతవార్త: రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడును రాజకీయంగా ఎదుర్కొనే సత్తా లేకనే జగన్మోహనరెడ్డి చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయించి రిమాండ్‌కు పంపించారని కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు విమర్శించారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు రిమాండ్‌కు నిరసనగా కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో బాలాజీ చెరువు సెంటర్ నందు 13వ రోజు కాకతీయ అసోషియేషన్ (కమ్మ సోదరులు) ఒక నియంతపై పోరాటం కోసం చంద్రబాబుకు తోడుగా మేము సైతం అంటూ రిలే నిరాహార దీక్ష చేపట్టారు. అనంతరం వనమాడి కొండబాబు నలుపు కండువాలు వేసి దీక్షను ప్రారంభింపజేశారు. జనసేన పిఎసి సభ్యులు పంతం నానాజీ ఆధ్వర్యంలో కొర్ల గోవింద్, సోదే మునయ్య, బండారు మురళీ, జనసేన శ్రేణులు దీక్షా శిబిరానికి చేరుకుని సంఘీభావం తెలిపి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల నియంతృత్వంలో రాష్ట్రాన్ని పాలిస్తున్న వైసిపి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత రావడంతో, దాన్ని పక్కదారి పట్టించేందుకే జగన్మోహనరెడ్డి కుట్రలు పన్ని చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి, అరెస్టు చేయించాడని, నియంతకు బుద్ధి చెప్పటానికి రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ఎదురు చూస్తున్నారని, జగన్ రెడ్డి బనాయించిన అక్రమ కేసులు నుండి తెలుగు రాష్ట్రాల ప్రజల ఆశీస్సులతో చంద్రబాబు త్వరలోనే బయటకు వస్తారని, వైసిపి ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా రానున్న ఎన్నికల్లో చంద్రబాబు మరోసారి ముఖ్యమంత్రి స్థానంలో ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ప్రజా పరిపాలన అందించడం, వైసిపి పార్టీని బంగాళాఖాతంలో కలిపేయడం ఖాయమని అన్నారు. బొడ్డు సత్తిరాజు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు తన రాజకీయ జీవితంలో ప్రతిక్షణం రాష్ట్ర ప్రజల కోసమే పరితపించేవారని, తన స్వలాభం కోసం గాని తన కుటుంబం కోసం గాని ఏనాడు అధికారాన్ని ఉపయోగించుకోలేదని, కానీ తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని లక్ష కోట్లు సంపాదించి జైలు జీవితం గడిపిన ఆర్థిక నేరస్తుడు అయిన జగన్మోహనరెడ్డి చంద్రబాబును అవినీతి మచ్చ వేయడానికి కుట్రలు పన్నడం దుర్మార్గపు చర్యని, ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా చంద్రబాబు నిప్పులాంటి వాడని చెరిపి వేయలేరని పేర్కొన్నారు.

నెక్కంటి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి రాష్ట్ర ప్రజల కోసం నిరంతరం శ్రమించిన నారా చంద్రబాబుకు మద్దతుగా కాకినాడ నగరం నందు మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు చేసే పోరాటంలో మేము సైతం తోడుగా నిలబడటం జరుగు తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.




రిలే నిరాహారదీక్షాశిబిరంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

# అశ్వవాహనంపై విహరించిన గణనాథుడు

కాణిపాకం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో జరుగుతున్న స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం రాత్రి ఉభయదేవేరులతో కలసి అశ్వవాహనంపై కాణిపాకం పురవీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. ఈకార్యక్రమానికి బొమ్మసముద్రం, తిరువణంపల్లె, చింతమాకులపల్లె, కారకాంపల్లె, గ్రామాల గోనుగుంట బలిజవంశస్తులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఉభయదారులచే ఉదయం స్వామివారికి అష్టోత్తర శతకలశాలతో క్షీరాభిషేకం నిర్వహించారు. అలాగే రాత్రి సిద్ది బుద్ధి సమేత గణనాథుడు సర్వాలంకృతులై అలంకార మండపంలో వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ అర్చకస్వాములు పూజలందుకున్న అనంతరం రంగు రంగుల విద్యుద్దీపాలు, వివిధరకాల పుష్పాలతో దేదీప్యమానంగా అలంకరించిన అశ్వవాహనంపై అధిరోహించి మంగళవాయిద్యాలు, కోలాటాలు, చెక్కభజనలు వంటి సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనల నడుమ కాణిపాకం గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు అభయహస్తం అందించారు. అనంతర్యంగా భక్తులు నారికేళ కర్పూర హారతులతో మొక్కులను తీర్చుకున్నారు.

కమనీయం వరసిద్దుని కల్యాణం: కాణిపాకం బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం రాత్రి స్వామివారికి తిరుకల్యాణం కమనీయంగా అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి కాణిపాకం, తిరువణంపల్లె వణిగ వంశస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఈమేరకు స్వామివారి తిరుకల్యాణం నిర్వహించడానికి తల్లిదండ్రులైన శివపార్వతులు పగలు కాణిపాకం పురవీధుల్లో భిక్షాటన చేశారు. ఈసందర్భంగా అలంకృతులైన శివపార్వతులు మణికంఠేశ్వరాలయంలో అర్చకస్వాములు పూజలందుకున్న అనంతరం కాణిపాకం, కార్వరాపల్లె గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ తమ పుత్రుడు వరసిద్ధుని తిరుకల్యాణానికి భిక్షాటన చేశారు. అనంతరం రాత్రి ప్రధాన ఆలయంలోని అలంకార మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసి, దేదీప్యమానంగా అలంకరించిన కళ్యాణ వేదికపై సిద్ది, బుద్ది, సమేత గణనాథుని ఉత్సవమూర్తులను వుంచి ఆలయ అర్చకులు వేదపండితుల మంత్రోచ్చరణ నడుమ అర్చకులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అలాగే నూతన వధూవరులైన సిద్ధి, బుద్ధి గణనాథులకు పుణ్యాహవాచనం, కంకణధారణ, యజ్ఞోపవీతం గావించి స్వామివారికి పాదపూజ చేశారు. అనంతరం ఆశీష భక్షణం నడుమ స్వామివారిచే ఉభయదేవేరులకు మాంగల్యధారణ చేశారు. అనంతరం స్వామి అమ్మవార్ల తలంబ్రాలు పోసుకునే కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈతిరుకళ్యాణాన్ని తిలకించిన ఆశేష భక్తజనం భక్తి పారవశ్యంతో పులకించిపోయారు. ఈకార్యక్రమంలో ఆలయఛైర్మెన్ ఎ.మోహన్ రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశు, ఏఈఓ ఎస్వీ.కృష్ణారెడ్డి, సూపరింటెండెంట్లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు బాబు, సురేష్, స్థానిక సర్పంచ్ శాంతి సాగరరెడ్డి, ఎంపీటీసీ సుధీర్‌లతో పాటు ఉభయదారులు,భక్తులు పాల్గొన్నారు.





సర్వాలంకృతులైన సిద్దిబుద్ది సమేత గణనాథునికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు, స్వామివారి తిరుకల్యాణంకు టీటీడీ తరపున నూతన పట్టువస్త్రాలను తీసుకువస్తున్న జెఈఓ దంపతులు

# శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు దిగ్విజయం

### తిరుపతి జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి

తిరుమల, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త ప్రతినిధి : తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు ఈ నెల 18వ తేది నుండి ప్రారంభమైంది. స్వామి వారి ధ్వజారోహణంతో ప్రారంభం అయిన ఈ బ్రహ్మోత్సవాలు రాష్ట్ర డిజిపి కె. రాజేంద్రనాథ్ రెడ్డి స్వయంగా బ్రహ్మోత్సవాల భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. అది మొదలు తొలిరోజు నుండి వారి విలువైన సూచనలు సలహాలతో జిల్లా ఎస్పీ పి. పరమేశ్వర రెడ్డి వారి ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ యంత్రాంగంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా, వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన దాదాపు 5 వేల మంది పోలీసులు తిరుమల శ్రీ వారి బ్రహ్మోత్సవాలతో పాటు తిరుపతి అనుబంధ ఆలయాలలో సమన్వయంతో విధులు నిర్వర్తించి బ్రహ్మోత్సవాల విజయంలో కీలకపాత్ర పోషించారు. అంతే కాకుండా కట్టుదిట్టమైన భద్రతను దృష్టిలో పెట్టుకుని శ్రీవారి భక్తులకు సేవ చేస్తూ, మరో పక్క చిన్న పిల్లలు, వృద్ధులు తప్పిపోకుండా జియో ట్యాగ్లు కట్టి, దీని ద్వారా సుమారు 15 మంది తప్పిపోయిన చిన్న పిల్లలను ఎప్పటికప్పుడు గుర్తించి వారి తల్లిదండ్రులకు అప్పగించారు. ప్రతి రోజు వందల వాహనాలతో శ్రీ వారికి ఇష్టమైన వాహన సేవలు ఉదయం, రాత్రి టిటిడి దేవస్థానం నిర్వహించారు. ఈ సేవలలోఎక్కడ కూడా చిన్న సమస్యలు ఉత్పన్నం కాకుండా కట్టుదిట్టమైన భద్రతను దృష్టిలో ఉంచుకుని మానవ సేవయే మాధవ సేవగా భావించి జిల్లా ఎస్పీ సూచనలు సలహాలు పాటిస్తూ పోలీసులు సేవలందించారు. చిన్ననేరం కూడా పోలీస్ స్టేషన్ నందు నమోదు కాలేదంటే దానికి ప్రధాన కారణం పోలీసుల యొక్క కృషి ఎంతైనా వుంది అనడానికి నిదర్శనం. ఆదివిధంగా శ్రీవారిని దర్శించుకోవడానికి వచ్చిన వివిఐపిలతో పాటు భక్తులకు మెరుగైన సేవలు పోలీసులు అందించారు. ముఖ్యంగా శ్రీ వారి గరుడ సేవ రోజున తిరుమలకు సుమారు 2 లక్షల పైబలుకు భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చారు. ఈ అశేష జనవాహిని దృష్టిలో పెట్టుకొని అదనపు పోలీసు బలగాలతో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో భక్తులకు సేవలు అందించారు. బ్రహ్మోత్సవాలలో చివరి రోజు అయిన శ్రీ వారి చక్రస్నానానికి కూడా అశేషంగా భక్తులు వచ్చారు. వారందరికీ కూడా స్వామి వారి పుష్కరిణిలో పుణ్య స్నానం ఆచరించే విధంగా తగిన ఏర్పాట్లను పూర్తి చేసి ప్రతి భక్తుడు పుణ్య స్నానం ఆచరించే విధంగా ఏర్పాట్లు చేశారు.

శ్రీవారి భక్తులకు సేవ చేసే అవకాశాన్ని వంద శాతం సద్వినియోగం చేసుకుంటూ క్రమశిక్షణ కలిగి, భక్తిభావంతో విధులు నిర్వహిస్తూ ఇతర శాఖల యంత్రాంగాలు సమన్వయంతో సమిష్టిగా కృషి చేసి శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలను దిగ్విజయంగా పూర్తి చేసిన పోలీసు ఉన్నతాధికారులకు, అధికారులకు, సిబ్బందికి, మీడియా మిత్రులకు ఈ సందర్భంగా తిరుపతి జిల్లా ఎస్పీ పి. పరమేశ్వర రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.



# ఏపిలో కక్షసాధింపు రాజకీయం

### జాతీయస్థాయిలో ఎండగట్టాలి
### ధర్మమే 'తెలుగుదేశం'కు రక్ష, జగన్‌ది ఫ్యాక్షన్ కక్ష
### తప్పుడు కేసులు టిడిపిని ఏంచేయలేవు
### వైఎస్సార్సీ కక్ష రాజకీయాలపై రాజీలేని పోరాటం
### ఢిల్లీలో టిడిపి ఎంపిలు, ముఖ్యనేతలతో లోకేష్ భేటీ



మంగళవారం న్యూఢిల్లీలో టిడిపి ఎంపిలు, ముఖ్యనేతలపై భేటీ అయిన లోకేష్

అమరావతి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త ప్రతినిధి: ఏపి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఫ్యాక్షన్ మనస్తత్వంతో టిడిపిపై కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడుతున్నారని, ధర్మమే టిడిపికి రక్షగా నిలుస్తుందని తెదేపా నేతలు ధీమా వ్యక్తం చేశారు.. ఢిల్లీలో అశోకా రోడ్డు 40లోని ఎంపి గల్లా జయదేవ్ కార్యాలయంలో మంగళవారం తెదేపా ఎంపిలు, అందుబాటులో ఉన్న పార్టీ నేతలతో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ భేటీ అయ్యారు.. చంద్రబాబు అక్రమ అరెస్టు, వైసిపి సర్కారు పెడుతున్న తప్పుడు కేసులు, టిడిపి న్యాయపోరాటం వంటి అంశాలపై చర్చించారు.. ఎటువంటి సంబంధంలేకున్నా అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్ కేసులో ఎ14గా నారా లోకేష్ పేరు చేర్చుతూ ఏసిబి కోర్టులో సిఐడి మెమో దాఖలు చేయటంపైనా తెదేపా నేతలు చర్చించారు.. లోకేష్ ఇన్నర్ రింగ్ రోడ్డుకీ సంబంధించిన ఎలాంటి శాఖ కాకపోయినా , అసలు ఇన్నర్ రింగ్‌రోడ్డు ఊసే వేయకపోయినా, ఇందులో స్కాం అంటూ కేసు నమోదు చేసి.. అందులో ఎ14గా నారా లోకేష్ పేరు చేర్చారంటేనే, ఇదిముమ్మాటికీ జగన్‌రెడ్డి మార్క్ ఫ్యాక్షన్ కక్షసాధింపుచర్యని నేతలు అభిప్రాయం వ్యక్తంచేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఎటువంటి ఆధారాలు లేకపోయినా, చంద్రబాబును అరెస్టు చేసినట్టే, లోకేష్‌ని సంబంధంలేని కేసులోఇరికించాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.. జగన్‌రెడ్డి ఎన్నికేసులు పెట్టినా వేధించినా, ధర్మం టిడిపి పక్షాన ఉందని, న్యాయపోరాటం ద్వారా ఎదుర్కొందాం అని తీర్మానించారు.. యువగళం మళ్లీ ప్రారంభిస్తానని లోకేష్ ప్రకటించిన నేపథ్యంలో..ఎలాగైనా పాదయాత్రను అడ్డుకోవాలని ఇన్నర్ రింగ్‌రోడ్ ఎఫ్ఐఆర్ నమోదు చేశారని టిడిపి నేతలు మండిపడ్డారు ఆరాచక వైకాపా పాలనపై తెదేపా తలపెట్టిన జనచైతన్యకార్యక్రమాలు ఏ ఒక్కటీ ఆగవని, ఎన్ని అడ్డంకులు కల్పించినా యువగళం ఆగదని, ధర్మం టిడిపి వైపు ఉందని , న్యాయపోరాటంలో విజయంసాధిస్తామని టిడిపి ఎంపిలు, నేతలు ధీమా వ్యక్తంచేశారు.. ఏపిలోజరుగుతున్న కక్షసాధింపు రాజకీయం జాతీయ స్థాయిలోఎండగట్టాలని, మనవైపు న్యాయం ఉందని, ఏ తప్పు చేయలేదని అనటానికి ఆధారాలు ఉన్నాయన్నారు.. వీటిని జాతీయ స్థాయిలో అందరికీ తెలిసే విధంగా పోరాడాలని లోకేష్ ఎంపిలకు మార్గనిర్దేశం చేశారు.. జగన్‌ప్రభుత్వం పెడుతున్న తప్పుడు కేసులు, నిజాలు వివరిస్తూ టిడిపి తయారు చేసిన పుస్తకాలు పంపిణీ చేసి జాతీయ మీడియా, జాతీయ నాయకులకు ఎపిలో జరుగుతున్న ఆరాచక పాలన గురించి వివరించాలని లోకేష్ ఎంపిలతో అన్నారు.

## అసెంబ్లీలో ఫైబర్‌నెట్ స్కామ్‌పై చర్చ



విజయవాడ,సెప్టెంబరు26, ప్రభాతవార్తప్రతినిధి: చంద్రబాబు హయంలో ఏపీ ఫైబర్ నెట్ స్కామ్‌లో రూ.114 కోట్లు దోచి దేశారని ఐటీ,పరిశ్రమలు శాఖల మంత్రి గుడివాడ అమర్నాథ్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మంగళవారం శాసనసభలో ఏపీ ఫైబర్‌నెట్‌పై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ చర్చలో మంత్రి అమర్నాథ్ పాల్గొంటూ స్కిల్ స్కామ్‌లో రూ.331 కోట్లు అక్రమాలు జరిగాయన్నారు. సీమెన్స్ ఉచితంగా అందించే కోర్సులను ఒప్పించి తెచ్చామని చంద్రబాబు బిల్డప్ ఇచ్చారన్నారు. సీమెన్స్ నుంచి ఒక్క రూపాయి కూడా రాష్ట్రానికి పెట్టుబడి రాలేదన్నారు. చంద్రబాబు అనుకూలవ్యక్తులకే ఫైబర్‌నెట్ టెండర్ కట్టబెట్టారన్నారు. టెర్రా కంపెనీల ద్వారా మనీ ట్రాన్స్‌ఫర్ చేసుకున్నారు,హెరిటేజ్‌లో పనిచేసే వారే టెరాసాఫ్ట్‌లో డైరెక్టర్లుగా పనిచేస్తున్నారు. 2016లోనే చంద్రబాబు అవినీతిని ప్రతిపక్షనేతగా వైఎస్ జగన్ శాసనసభలో ఎండగట్టారు, దెందులూరు ఎంఎల్ఏ కొఠారు అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ చంద్రబాబు స్కిల్ స్కామ్ మదర్ ఆఫ్ ఆల్ స్కామ్స్‌గా మారిందన్నారు. లోకేష్ విదేశాల్లో చదివి స్కాంపై సెటిల్మెంట్ చేసాడన్నారు. షేల్ ఎంపోయిలు ఎలా చేయాలో లోకేష్ బాగా నేర్చుకున్నాడన్నారు. టీడీపీ జనగణనపై అసెంబ్లీలో చర్చ జరిగింది.పలువురు శాసనసభ్యులు ఈ చర్చలో పాల్గొంటూ కులాల వారీగా జనగణన జరగాలన్నారు. సమున్నత నిర్ణయాలు తీసుకునేందుకు జనగణన చేయాల్సిందేనన్నారు.ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం తగిన రీతిలో స్పందించాలన్నారు.

## దుర్గమ్మకు దీపారాధన కుందులు బహూకరణ

### దుర్గమ్మ హుండీలు లెక్కింపు

ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త: ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో మంగళవారం రక్షక సిబ్బంది, బ్యాంకు అధికారులు ఎండోమెంట్ అధికారులు, దేవస్థానం సిబ్బంది సమక్షములో ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, ఛైర్మన్ కర్నాటి రాంబాబు స్వీయ పర్యవేక్షణలో హుండీలు లెక్కించగా 22 రోజులకు గాను రూ. 2,92,28,842/-లు నగదుగాను, 740 గ్రాములు బంగారం రూపకంగాను, 6 కేజీల 950 గ్రాములు వెండి రూపకం గాను, విదేశీ కరెన్సీ యుఎస్ఏ డాలర్లు -1822, హాంకాంగ్ డాలర్లు -110, కెనడా డాల్లరు-75, ఆస్ట్రేలియా డాలర్లు-70,యూరోలు-75, సింగపూర్ డాలర్లు-4, యుకే-5 పౌండ్స్, ఇంగ్లాండ్-5 పౌండ్స్, మలేషియా-2 రింగెట్లు,ఒమన్-100బైసా,ఖతార్-16రియాల్స్, యుఏఈ-275 దిర్హమ్స్,కువైట్ 200.5దినార్లు,ఇరాక్ 20వేల దినార్లు ఆన్‌లైన్ హుండీ ద్వారా రూ.89,193/-లు లభించిందని ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు. కార్యక్రమంలో వీరితో పాటు ఛైర్మన్ కర్నాటి రాంబాబు, పాలక మండలి సభ్యులు బచ్చు మాధవీ కృష్ణ, దేవదాయ శాఖ అధికారులు ఈవో గ్రేడ్-3 ఎల్.సత్యవతి, ఈవో గ్రేడ్-1 సి.జయప్రకాష్, ఎస్‌పిఎఫ్ మరియు వన్‌టౌన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





ఛైర్మన్‌కు వెండి కుందులు విరాళంగా ఇస్తున్న దాతలు, ఆశీర్వచన మండపంలో కేంద్రమంత్రి

దీపారాధన కుందులు బహుకరణ : ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానమునకు హైదరాబాద్‌కు చెందిన దాత మహేష్ అగర్వాల్ 1048 గ్రాములు బరువు గల రెండు (2) వెండి కుందులను విరాళముగా ఆలయ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ కర్నాటి రాంబాబుకు అందజేశారు. దాతలకు శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం,ప్రసాదము,శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం, వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ప్రముఖులు : ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో కొలువైయున్న శ్రీస్వామి అమ్మవార్ల దర్శనార్థం మంగళవారం కేంద్ర ఉక్కు మరియు గ్రామీణ అభివృద్ధిశాఖ మంత్రి రాగా, వారికి ఆలయ మర్యాదలతో స్వాగతించారు, దర్శనానంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ప్రసాదము, శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం అందజేయగా, వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.



మంగళవారం సచివాలయంలోని తన కార్యాలయంలో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి సబితారెడ్డి

## 23 లక్షల మంది విద్యార్థులకు ఉదయం బ్రేక్‌ఫాస్ట్

### 27,147 స్కూళ్లలో అమలు

### సక్రమంగా అమలు జరిగేలా చూడాలి

### విద్యా అధికారులకు టిఎస్ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశం

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని 23 లక్షల మంది విద్యార్థులకు ఉచితంగా అల్పాహారం (బ్రేక్ ఫాస్ట్)ను అందించనున్నట్లు విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. రాష్ట్రంలో దసరా నుంచి అమలు చేయనున్న ముఖ్యమంత్రి అల్పాహారం పథకంకు సంబంధించిన ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని విద్యాశాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. పథకం అమలుపై మంత్రి మంగళవారం సచివాలయంలోని తన కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో సీఎంవో కార్యదర్శి స్మిత సభర్వాల్, విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, పాఠశాల విద్య డైరక్టర్ శ్రీదేవసేన తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు దసరా పండుగ రోజు నుంచి ముఖ్యమంత్రి అల్పాహారం పథకం ప్రారంభిస్తున్నట్టు మంత్రి తెలిపారు. ఇందుకు సంబంధించిన మెనూను త్వరగా నిర్ణయించి అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రి ఆదే శిం చారు. పథకానికి సంబంధించిన విధి విధానాలను రూపొందించాలని అధికారులకు సూచించారు. దేశంలో పాఠశాలల్లోని విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్న రెండవ రాష్ట్రంగా తెలంగాణ నిలిచిపోనుందన్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతోపాటు వారికి చదువుపట్ల ఏకాగ్రతను పెంచే దిశగా చేపట్టిన ఈ పథకంలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా చూడాలని అధికారులను మంత్రి సబిత ఆదేశించారు. పథకం అమలును జిల్లా అదనపు కలెక్టర్లు పర్యవేక్షించాలని సూచించారు. పథకంకు సంబంధించి అవసరమైన వంట పాత్రలను సమకూర్చే ఏర్పాట్లను ప్రారంభించాలని మంత్రి సబిత అధికారులను ఆదేశించారు.

## రాజకీయాలకు నెలవుగా టిఎస్ రాజ్‌భవన్

### కోలేటి దామోదర్ ఎద్దేవా

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి దోహదపడాల్సిన గవర్నర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని బలహీనపరిచే మెకానిజంగా మారిపోయిందని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ ఆరోపించారు. రాజకీయాలకు అతీతంగా, స్వతంత్రంగా, రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాల్సిన రాజ్‌భవన్ పార్టీల వ్యక్తులకు నెలవుగా మారాయని ధ్వజమెత్తారు. ఈమేరకు మంగళవారం ఇక్కడ విడుదల చేసిన ప్రకటనలో ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలను తోసిపుచ్చే అవకాశం లేదనీ, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ స్పష్టం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మంత్రి మండలి నిర్ణయాన్ని గవర్నర్ ఎట్టిపరిస్థితుల్లోనూ పాటించాల్సిందేననీ, రాజ్యాంగంలో పొందుపర్చినప్పటికీ తెలంగాణ గవర్నర్ అందుకు విరుద్ధంగా వ్యవహరించడం సమాఖ్య స్ఫూర్తికి గొడ్డలిపెట్టు అని విమర్శించారు. రాజకీయ నేపథ్యం ఉందన్న సాకుతో దాసోజు శ్రవణ్, సత్యనారాయణ పేర్లను తొలగించడం బాధాకరమని పేర్కొన్నారు. రాష్ట్రంలో రాజకీయాలను అదుపుచేసే సాధనంగా గవర్నర్ మారడం శోచనీయమనీ, తక్షణం గవర్నర్ తన నిర్ణయాన్ని పున:సమీక్షించి మంత్రి మండలి నిర్ణయాన్ని గౌరవించి ఎమ్మెల్సీ అభ్యర్థులను నామినేట్ చేయాలని కోలేటి దామోదర్ డిమాండ్ చేశారు.

## నిమ్స్ ఆసుపత్రిని సందర్శించిన బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** పంజాగుటన్న నిమ్స్ ఆసుపత్రిని బ్రిటీష్ డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్ సందర్శించారు. ఆసుపత్రిలో గత రెండురోజులుగా ప్రముఖ బ్రిటన్‌వైద్యులు దన్నపనేని రమణ, నిమ్స్ కార్డియో థెరాసిక్ విభాగాధిపతి అమరేశ్వరరావు సారథ్యంలో చిన్నారులకు కొనసాగుతున్న గుండె ఆపరేషన్‌లను ఆయన పరిశీలించి వారికి అందుతున్న సేవలపై ఆరాతీశారు. పుట్టుకతో గుండె సమస్యలతో బాధపడుతున్న చిన్నా రులకు ప్రభుత్వ సహకారంతో ఉచితంగా సేవలందించడం అభినంద నీయ మన్నారు. ఎంతోమంది చిన్నారులకు కొత్తజీవితాలు ప్రసాదిస్తున్న ఈ కార్యంలో బ్రిటన్‌వైద్యులు పాలు పంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. డాక్టర్ దన్నపనేని రమణ మాట్లాడుతూ బ్రిటన్ నుంచి తీసుకువచ్చిన వైద్య బృందంతో రెండురోజుల్లో ఆరు శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేశామన్నారు.

## ఎంఐఎం రజాకర్ల వారసత్వ పార్టీ

### టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి రియాజ్

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** ఎంఐఎం రజాకర్ల వారసత్వ పార్టీ మాత్రమే కాకుండా బిజెపికి అన్ని రాష్ట్రాల్లో బి టీమ్‌గా పనిచేస్తుందని టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి రియాజ్ విమర్శించారు. మంగళవారం గాంధీభవన్‌లో మీడియాతో మా ట్లాడుతూ రాహూల్‌గాంధీకి ఎక్కడ నుంచి పోటీ చేసి గెలిచే సత్తా వుందని నీవు హైదరాబాద్ వదలి మరెక్కడికైనా వెళ్లి పోటీచేసి నీ సత్తా ప్రదర్శించుకోవాలని ప్రతి సవాల్ చేశారు. బిజెపికి లబ్ధి కలిగించేందుకు రాహూల్ విమర్శిస్తున్నావు అని అన్నారు. దొరలకు వూడిగం చేసే చరిత్ర అసదుద్దీన్‌ది అని ఆయన అన్నారు. పూర్వం నిజామ్‌కు వూడిగం చేసింది ఎంఐఎం ఇపుడు కెసిఆర్‌కు బానిసగగా మారిందని ఆయన దుయ్య బట్టారు. భారత్ జోడో యాత్రతో రాహూల్ ప్రేమను పంచారని హిందు ముస్లిం సఖ్యతకు పూనుకొన్నారని ఆయన అన్నారు. హిందు ముస్లిం మధ్య విభేదాలు సృష్టిస్తున్నావని ఆయన అన్నారు. ముస్లింలు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొన్నారని నీవు నిజమైన సెక్యులర్ అయితే అసదుద్దీన్ కాంగ్రెస్‌తో కలిసి నడవాలని హితవు చెప్పారు.

## వ్యవసాయ కూలీలపై పిడుగు

### ఇద్దరి పరిస్థితి విషమం

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** రోజువారి వ్యవసాయ కూలి పనులకు వెళ్తేగాని పూట గడవని నిరుపేదలు పిడుగుపాటుకు గురి కావటంతో వారి కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన మద్ది వీరయ్య అనే రైతు వ్యవసాయ భూమిలో మిర్చి పంటలో అదే గ్రామానికి చెందిన సుమారు 8 మంది వ్యవసాయ కూలీలకు కలుపు తీస్తుండగా మధ్యాహ్నం భారీ వర్షం కురవటంతో ఒక్కసారిగా కూలీలంతా దగ్గరలో ఉన్న వేప చెట్టు కిందకు వెళ్లారు. అదే సమయంలో ఒక్కసారిగా పెద్ద శబ్దంతో పిడుగు పడటంతో కూలీలంతా సొమ్మసిల్లిపోయారు. దగ్గర్లో ఉన్న రైతులు వారిని గుర్తించి వెంటనే ఖమ్మం ప్రభుత్వం ఆస్పత్రికి తరలించారు. వీరిలో మద్ది వరమ్మ, గోకినపల్లి సావిత్రి పరిస్థితి విషమంగాఉన్నట్లు స్థానికులు తెలిపారు. దమ్మాయిగూడెం సర్పంచ్ ఆలస్యం నాగేశ్వరరావు పిడుగుపాటుకు గురైన కూలీలను పరామర్శించి మెరుగైన వైద్య అందించాలని వైద్యులతో మాట్లాడారు.

# రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి ఆందోళనలు, 14వ రోజుకు చేరిన దీక్షలు





**అమరావతి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధ్యక్షుడు చంద్రబాబుపై అక్రమ కేసులను ప్రభుత్వం పెడుతోందని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా తెదేపా శ్రేణుల ఆందోళనలు14వ రోజుకు చేరాయి. అనంతపురం గ్రామీణ మండలం పాపంపేటలో మాజీ మంత్రి పరిటాల సునీత చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను పోలీసులు భగ్నంచేశారు.. ఉదయాన్నే దీక్షాశిబిరాన్ని చుట్టుముట్టిన పోలీసులు పరిటాల సునీతను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వైద్యపరీక్షల కోసం అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.. స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాల పరిశీలనకు వెళ్తుండగా మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రను పోలీసులు అరస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. దీంతో పోలీసులు,. తెదేపా కార్యకర్తల మధ్య వాగ్వాదం జరిగింది.. నగరిలో గిలి భాను ప్రకాష్ ఆధ్వర్యంలో నగరి నుంచి తిరుత్తణి వరకు పాదయాత్ర నిర్వహించారు.. రాజమహేంద్రవరం రూరల్ మండలం రాజవోలులో ఉన్నచెరువులో రూరల్ మండల తెదేపా అధ్యక్షుడు మత్సెటి ప్రసాద్ ఆధ్వరనయంలో రాజమహేంద్రవరం రూరల్ నియోజవర్గ తెదేపా శ్రేణులు జలదీక్ష చేపట్టారు. అర్ధనగ్న ప్రదర్శనతో తమ నిరసన వ్యక్తంచేశారు.. ఆదోని నియోజవర్గం మాజీ ఎమ్మెల్యే , పార్టీ ఇన్‌చార్జి మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద రోడ్డుపైన న్యాయదేవతను ఏర్పాటుచేసి ఈ రాష్ట్రంలో దేశంలో ఏ తప్పుచేయని చంద్రబాబు అరెస్టుకు జైలులోపెట్టినందుకు న్యాయదేవత చంద్రబాబును కాపాడాలంటూ రోడ్డుపై నిరసన చేపట్టారు. కొత్తపేట నియోజకవర్గం రావులపాలెంలో ఇన్‌చార్జి సత్యానందరావు అంబేద్కర్ రాజ్యాంగ పాలన మానేసి రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తున్నాంటూ జగన్ దున్నపోతు నిద్రమాని మేల్కొవాలని జగన్ మేలుకొని ప్రతిపక్షాలపై అక్రమ అరెస్టులు ఆపాలని దున్నపోతుకు వినతిపత్రాన్ని సమర్పించి వినూత్న నిరసన చేపట్టారు. ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం బోజీ చౌక్ సెంటర్ నుంచి యర్రవరం ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయం వరకు తెదేపా నియోజకవర్గ ఇన్‌చార్జి వరుపుల సత్య ప్రభ రాజా ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టారు. మండపేట నియోజకవర్గం కేశవరం గ్రామానికి చెందిన వల్లూరి శ్రీవాణి 25వ తేదీ నుంచి పాదయాత్ర మొదలుపెట్టారు. రెండు జిల్లాలు పర్యటించి చంద్రబాబు అరెస్టుగురించి ప్రజలకు వివరిస్తున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచ్‌ల సంఘం ఆధ్వర్యంలో అనంతపురం టవర్ క్లాక్ నుంచి జడ్పీ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల నాగభూషణ, మరియు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ సభ్యులు దేగల కృష్ణమూర్తి వేలూరు రంగయ్య, ఆలం వెంకట నరసనాయుడు, ముత్యాల నాయుడు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఉరవకొండ నియోజకవర్గ వాల్మీకి బయలు ర్యాలీ నిర్వహించారు. ఉరవకొండ వాల్మీకి బోయలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. జడీ నెల్లూరు నియోజకవర్గంలో ఇన్‌చార్జి థామస్ ఆధ్వర్యంలోచేతలకు బేడీలు వేసుకుని నిరసన తెలిపారు. మడకశిర నియోజకవర్గం గుడిబండమండలంలో ఇన్‌చార్జి గుండుమల తిప్పేస్వామి 10 కి.మీ మేర పాదయాత్ర చేపట్టారు. కాకినాడ రూరల్ మండలం వలసపాకల్ సెంటర్‌లో రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో ట్రాక్టర్లతో ర్యాలీ చేపట్టారు. అనంతరం రైతులతో పోస్ట్‌కార్డు ఉద్యమం చేపట్టారు. ఆయా నిరసన కార్యక్రమాల్లో పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడినడ, కాల్వ శ్రీనివాసులు, నక్కా ఆనంద్‌బాబు, ఎండి షరీఫ్, బొండా ఉమామహేశ్వరరావు, ఎన్ఎండి ఫారూక్, కొల్లు రవీంద్ర, గుమ్మడి సంధ్యారాణి, పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, జ్యోతుల నవీన్, కెఎస్ జవహార్, గన్ని వీరాంజనేయులు,కొనకళ్ల నారాయణరావు, నెట్టం రఘురామ్, తెనాలి శ్రావణ్‌కుమార్, జీవి ఆంజనేయులు,ఏలూరి సాంబశివరావు, బికె పార్థసారథి,మల్లెల లింగారెడ్డి, గల్లా నరసింహాయాదవ్, పులివర్తి నాని,నియోజకవర్గపార్టీ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

## బడుగు, బలహీనవర్గాలు చాకలి ఐలమ్మ పోరాటపటిమను స్ఫూర్తిగా తీసుకోవాలి

### ● బిజెపి ఎంపి లక్ష్మణ్

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణవ్యాప్తంగా బడుగు, బలహీన వర్గాలు చాకలి ఐలమ్మ పోరాట పటిమను స్ఫూర్తిగా, ప్రేరణగా తీసుకోవాలని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ పేర్కొన్నారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా.లక్ష్మణ్ చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆలె భాస్కర్‌తోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ కులవృత్తి మీద ఆధారపడి జీవించిన చాకలి ఐలమ్మ తెలంగాణ నిరంకుశ నిజాంపాలనకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. ఆధిపత్య, పెత్తందారి విధానాలకు వ్యతిరేకంగా ఆత్మగౌరవ పోరాటం చేశారన్నారు. నిజాం తాబేదారుగా వ్యవహరించిన విసునూరు రాంచంద్రారెడ్డి ఆగడాలు, ఆకృత్యాలు, దొరల పెత్తందారి తనంపై తిరగబడి దౌర్జన్యాన్ని ధైర్యం ఎదుర్కొన్నారు. వ్యవసాయాన్ని నమ్ముకున్న పేద వర్గాలకు అండగా, కులవృత్తులవారికి మద్దతుగా నిలిచారన్నారు. దేశంలోని కులవృత్తులను, చేతవృత్తులను బలోపేతం చేయటానికి ప్రధానమంత్రి నరేంద్రమోడి పిఎం విశ్వకర్మ యోజనలాంటి బృహత్తరమైన పథాలు తీసుకొచ్చాయన్నారు. హస్తకళా నైపుణ్యాలు, సాధనాలను ఉపయోగించి వారి సాంప్రదాయ నైపుణ్యాలను పెంపొందించేలా శిక్షణ కార్యక్రమాలు ఇస్తూ ఇక అమూ ల్యమైన అవకాశాన్ని కల్పిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో బిసిలే ప్రధాన పాత్ర వహించా లన్నారు. రానున్న రోజుల్లో బిజెపి ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో కాంగ్రెస్, బిఆర్ ఎస్ పార్టీలు బిసిలకు చేసిన అన్యాయాన్ని ఎండగడుతూ, నరేంద్రమోడీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, ఫలాల గురించి ప్రజలకు వివరిస్తామన్నారు. రాజ్యాధికారంలో బిసిలకు తమవంతు వాటా దక్కిననాడే పరిపూర్ణ న్యాయం జరుగు తుందన్నారు.



మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న ఎంపి లక్ష్మణ్

### జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో

## ఘనంగా చాకలి ఐలమ్మ 128వ జయంతి వేడుకలు

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 128వ జయంతి వేడుకలను జిహెచ్ఎంసి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ వీరనారి చాకలి ఐలమ్మ చరిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాటంలో చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. చాకలి ఐలమ్మ అన్నివర్గాల హక్కుల సాధన కోసం పోరా టం చేసిన ధీరవనిత, ప్రజాస్వామ్యవాది అని కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు స్నేహ శబరీష్, సరోజ, విజయలక్ష్మి, యాదగిరి రావు, జయరాజ్ కెనడి, ఎస్టేట్ మేనేజర్ భాషా, యుసిడి చంద్రకాంత్‌రెడ్డి, సిపిఆర్ఓ ముర్తుజా, జాయింట్ కమిషనర్ జయంత్‌లు పాల్గొన్నారు.

**జలమండలిలో..**

తెలంగాణ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను జలమండలిలో ఘనంగా నిర్వహించారు. జలమండలి ఎండి దానకిషోర్ ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్లు వాసుదేవనాయుడు, రవికుమార్, మహ్మద్ అబ్దుల్ ఖాదర్, అమరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## వైల్డ్‌లైఫ్ స్టాండింగ్ కమిటీ ఏర్పాటు

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** వైల్డ్ లైఫ్ సంరక్షణ కోసం స్టాండింగ్ కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. అటవీశాఖ మంత్రి వైఎస్ చైర్‌పర్సన్‌గా ఉండనున్నారు. ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్, చీఫ్ వైల్డ్‌లైఫ్ వార్డెన్ మెంబర్ సెక్రటరీగా నియమించారు. ఒక సభ్యులుగా స్పెషల్ చీఫ్ సెక్రటరీ/ప్రిన్సిపల్ సెక్రటరీ/ సెక్రటరీతో టూ గవర్నమెంట్, పిసిసిఎఫ్, వరల్డ్ వైల్ ఫండ్ చైర్మన్ అనిల్‌కుమార్‌ఈపూర్, ఫ్రెండ్స్ ఆఫ్ స్నేక్ సొసైటీ జనరల్ సెక్రటరీ అవినాష్ విశ్వనాథన్, సిసిఎంబి సీనియర్ సైంటిస్ట్ డా.కార్తికేయన్, పిజెటిఎస్ఏయు సైంటిస్ట్ డా.వాసుదేవరావు,గ్రీన్‌ఇండియా ఛాలెంజ్ కోఫౌండర్ ఎస్.రాఘవేందర్, ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కోవ లక్ష్మి ఉన్నారు.


## రేవంత్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:**టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో మంగళవారం నాగర్ కర్నూల్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరినారు. జూబ్లిహిల్స్ నివాసంకు వైస్ ఎంపిపి నిర్మల, ఎంపిటిసి కృష్ణయ్య, శ్రీను, రాజు, మల్లయ్య, మాజి ఎంపిటిసిలు, రమాణారావు, శాంతయ్య, సర్పంచ్‌స్వామి, ఉపసర్పంచ్ భగవంత్‌గౌడ్, పిఏసిసి డైరెక్టర్లు, రామచంద్రరావు, తిరుపతయ్య, మాజి సర్పంచ్‌లు నర్సింహా,బుచ్చన్న, కుర్మయ్య, కౌన్సిలర్ శ్రీనివాస్‌లు వారి అనుచరులతో వచ్చి రేవంత్‌ను కలిశారు. నాగర్‌కర్నూల్ అభివృద్ధి జరుగాలంటే కాంగ్రెస్‌తో మాత్రమే సాధ్యమని ఆరు గ్యారెంటీలు ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డ వారిని కోరారు. కర్నాటక తరహాలో తెలంగాణలో అధికారం వస్తుందని ఆయన జోస్యం చెప్పుకున్నారు.

**జిహెచ్ఎంసిలో బిఆర్ఎస్‌కు షాక్**

**మాణిక్ ఠాక్రేను కలిసిన మాజీ ఫ్లోర్ లీడర్ ప్రకాష్‌గౌడ్**

కాంగ్రెస్ పార్టీలోకి అధికార పార్టీ నుంచి వలసలు పెరిగిపోతున్నాయి. బిఆర్ఎస్ నేత జిహెచ్ఎంపి మాజీ ఫ్లోర్ లీడర్ వజీర్ ప్రకాశ్ గౌడ్ మంగళవారం మాణిక్‌రావ్ ఠాక్రే, మధుయాష్కీగౌడ్‌ను కలిశారు. వజీర్ ప్రకాశ్‌గౌడ్ తర్వలో బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరేందుకు సన్నాహాలు చేసకుంటున్నారు. గత కొంత కాలంగా బిఆర్ఎస్‌లో అసంతృప్తిగా వున్న ప్రకాశ్ తన అనుచరులతో కలిసి నిర్ణయం తీసుకుంటారు.



## వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజామేనిఫెస్టో రూపకల్పన

### విద్య, వైద్యం, ఉపాధికల్పనకు అధిక ప్రాధాన్యం

### టిజెఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరాం

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** త్వరలో జరుగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల కోసం ప్రజా మేనిఫెస్టో రూపొందించనున్నట్లు టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొ.కోదండరాం అన్నారు. ఈ మేనిఫెస్టోలో విద్య, వైద్యం, ఉపాధి కల్పనకు అధిక ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు వెల్లడించారు. మంగళవారం హైదరాబాద్ నాంపల్లిలోని టీజేఎస్ రాష్ట్ర కార్యాలయంలో సోషల్ డెమోక్రటిక్ ఫోరం తరపున మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి ప్రొ.కోదండరాంతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా టీజేఎస్ మేనిఫెస్టోలో చేర్చవలసిన అంశాలపై నోట్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రొ.కోదండరాం ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ విద్య, వైద్యం విషయంలో సోషల్ డెమోక్రటిక్ ఇచ్చిన అమూల్యమైన విషయాలను తప్పకుండా మేనిఫెస్టోలో చేరుస్తామని స్పష్టం చేశారు. తెలంగాణలో అవినీతిని ఎట్లా నిర్మూలించాలి ? విద్య ఎలా ఉండాలి ? వైద్య ఆరోగ్య సేవలు ఏ విధంగా ఉండాలి ? వ్యవసాయం ఎట్లుండాలి ? కులగణన ఏవిధంగా చేయాలి ? ఉద్యోగాల భర్తీ...ఉపాధి కల్పన ఏ విధంగా చేయాలి ? అనే అంశాలపై చర్చించినట్లు వెల్లడించారు. సమాజం బాగుండాలంటే విద్యకు పెద్ద పీట వేయాలనీ, రూ.65 వేల కోట్లు ఖర్చు చేస్తే పిల్లలకు నాణ్యమైన విద్య అందించవచ్చన్నారు.

కొఠారి కమిషన్ 20 శాతం అడిగితే, తాము 13 శాతం అడిగామన్నారు. వ్యవసాయం కమిషన్‌ని రాజ్యాంగబద్ధంగా ఏర్పాటు చేయా లన్నారు. కౌలు రైతులను రైతులుగానే చూడాలనీ, అవినీతిని తగ్గించేందుకు కమిషన్‌ను ఏర్పాటు చేయాలని అభిప్రాయపడ్డారు.

మాజీ ఐఏఎస్ అకునూరి మురళి మాట్లాడుతూ చాలా మంది ప్రొఫెసర్లు, నిపుణులు కూర్చుని ఈ విషయాలను తయారు చేసినట్లు ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.

## అధికార పార్టీకి కొమ్ముకాస్తున్న పోలీసులపై చర్యలు తీసుకోండి

### భారీ ర్యాలీతో ఎస్పీకి రామరాజు వినతి

**నల్లగొండటౌన్ సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:** నల్లగొండ నియోజకవర్గవ్యాప్తంగా నా కార్యక్రమాలకు అడ్డుపడుతూ నా ఫ్లెక్సీలను చించివేయిస్తూ దాడులకు ఉసిగొలు పుతున్న స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ 8వ వార్డు కౌన్సిలర్, ఆర్‌కెఎస్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ నేత పిల్లి రామరాజు యాదవ్ మంగళవారం తన అనుచరులతో రామాల యం నుండి ఎస్పీ ఆఫీస్ వరకు నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తూ భారీర్యాలీ నిర్వహించి జిల్లా ఎస్పి కె.అపూర్వ రావుకు వినతిపత్రం అందజేశారు. వినాయక మండపాల వద్ద డిజె వాహనాలను అడ్డుకొని డిజెలను తీసుకెళుతున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నవేళ నల్లగొండ నియోజకవర్గంలో అన్ని పార్టీలకు సంబంధించిన నాయకులు అనేకమంది ప్రజలకు, యువకులకు విగ్రహాలు ఇప్పించారు. స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి కూడా




విగ్రహాలు ఇప్పించారు. విగ్రహాల వద్దకు పూజా కార్యక్రమాలకు పిలిచినప్పుడు నేను నా కార్యకర్తలతో కలిసి పాల్గొంటున్నాను. ఈ సందర్భంలో ఎమ్మెల్యే డైరెక్షన్‌లో పోలీసులు అనేక అవాంతరాలు కలిగిస్తూ వినాయక చవితి ప్రారంభమైన నాటినుండి ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, పోలీసులు నన్నే టార్గెట్‌గా చేసుకొని అడ్డుపడు తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కార్యకర్త లతో కలిసి ఈ నెల 21న కనగల్ మండలం దర్వేశిపురానికి వెళ్లినపుడు ఎస్ఐ అంతిరెడ్డి డిజె వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తీసుకువెళ్లి కేసులు పెట్టాడని దాంతో మరుసటిరోజు నల్లగొండ డీఎస్పీకి ఫిర్యా దు చేశామన్నారు. 25న సాయంత్రం గొల్లగూడ పెద్దబండలో వినాయక విగ్రహం వద్దకు వెళ్లినపుడు అక్కడ యువకులు డిజె ఏర్పాటు చేసుకుంటే పోలీసులు అక్కడకు వచ్చి డిజె వాహనాన్ని తీసుకుపోయారన్నారు.గణేశ శోభాయాత్రకు సంబంధించి నల్లగొండలో ఫ్లెక్సీలు కడుతున్న సమయంలోనూ టుటౌన్ ఏఎస్ఐ ప్రవీణ్ పర్మిషన్ ఉందా అంటూ కార్యకర్తలను బెదిరించాడని పేర్కొన్నారు. సోమవారం రాత్రికి రాత్రి భూపాల్‌రెడ్డి అనుచరులు ఫ్లెక్సీలను వరుసబెట్టి అన్నింటిని చించివేశారన్నారు.ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డిపై, వారి అను చరులపై వారికి సహకరిస్తున్న పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,తమకు రక్షణకల్పించాలని ఎస్పీకి ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు.

## నాసిరకం పనులతో పెచ్చులూడిన డబుల్‌బెడ్ ఇంటి శ్లాబ్

**రామయంపేట,సెప్టెంబరు 26,ప్రభాతవార్త:** కోట్లాది రుపాయలను ఖర్చు చేసి, బడుగు బలహీనవర్గాల వారికి మౌలిక వసతులను కల్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రెండు పడకగదుల గృహ సముదాయంలో (డబుల్ బెడ్ ఇళ్లు), నాణ్యత ప్రమాణాలు లోపించడంతో ప్రభుత్వంపై విమర్శలు వస్తున్నాయి.... తాము ఎన్నికల సంర్భంగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడం కోసం ప్రభుత్వం కొన్ని పథకాలను ప్రవేశపెట్టడం జరిగింఇ. అందులో భాగంగానే డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణ పథకం... పేద ప్రజలకు ఈ పథకం బాగానే ఉన్నా, ఇండ్ల నిర్మానంలో సంబం ధిత కాంట్రాక్టర్‌లు తమకు గిట్టుబాటు కావడం లేదని భావించాడేమో, లేదా కాసులకు కక్కుర్తిపడి సరైన నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం వల్ల ఇండ్లు దెబ్బతిం టున్నాయి. ఇలాంటి వాటిలో రామాయంపేటలో నిర్మించిన రెండు పడక గదుల నిర్మాణంలో స్లాబ్ పెచ్చులూడి పడటంతో ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెద్ద తప్పిపోయింది. వివరాల్లోకి వెళితే.. గత ఏప్రిల్ 5వ తేదిన రాష్ట్ర మంత్రి తన్నీరు హరిష్‌రావు, మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి చేతుల మీదుగా రామాయంపేట పట్టణంలో నూతనంగా నిర్మించిన 304 డబుల్ బెడ్ రూం ఇండ్లను ప్రారంభించారు. అయితే ఇండ్లు నిర్మించి ఏడాది అవుతున్న కొన్ని పనుల కారణంగా ప్రారంభోత్సవం జరగలేదు. శాసనసభ ఎన్నికలు దగ్గర పడుతుండటంతో అధికార యంత్రాంగం నామ మాత్రంగా ఇండ్ల నిర్మాణం పనులను పూర్తి చేసి లబ్ధిదారులకు కేటాయించారు. 19 కోట్ల61లక్షల 39వేల రుపాయలతో సుమారు 250 ఇండ్లను పేదవారికి కేటాయించారు. ఇంత వరకు బాగానే ఉన్నా.... లబ్దిదారులు గృహప్రవేశాలు చేసుకొని ఆరు నెలలు కూడ కాకముందే స్లాబ్ పెచ్చులూడి పడటంతో మిగతా వారు భయాందోళనకు గురవుతున్నారు. 32 బ్లాక్‌లోని జీ ఇల్లును రామాయంపేటకు చెందిన సిహెచ్ సునిత- రమేష్‌లకు కేటాయించారు. సోమవారం సాయంత్రం అదృష్టవశాత్తు ఇంట్లో ఎవరూ లేని సమయంలో స్లాబు పై పెచ్చులు ఊడిపడ్డాయి. రెండు పడక గదుల నిర్మాణం విషయంలో సంబంధిత పంచాయతీ రాజ్ అధికారుల నిర్లక్ష్యం, సంబంధిత కాంట్రాక్టర్ నాణ్యతా లోపం కారణంగానే ఇండ్లు పటిష్టంగా లేవన్నారు. స్లాబ్ నుండి పై పెచ్చులు ఎప్పుడు నెత్తి మిద పడుతాయో అని తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు.



నాణ్యతా లోపంతో పైనుండి పెచ్చులు ఊడిపడిన దృశ్యం

# బంగ్లాదేశ్‌పై న్యూజిలాండ్ విజయం

## సిరీస్ కైవసం!

**మిర్పూర్:** వన్డే ప్రపంచకప్ ముందు బంగ్లాదేశ్ పర్యటనను న్యూజిలాండ్ విజయంతో ముగించింది. మూడు వన్డేల సిరీస్‌ను 2,0తో సొంతం చేసుకుంది. మంగళవారం జరిగిన ఆఖరి వన్డేలో న్యూజిలాండ్ 7 వికెట్ల తేడాతో ఆతిథ్య బంగ్లాదేశ్‌ను చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 34.3 ఓవర్లలో 171 పరుగులకు కుప్పకూలింది. కెప్టెన్ నజ్ముల్ హొస్సెన్ షాంటో ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించగా మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. న్యూజిలాండ్ బౌలర్లలో ఆడమ్ మిల్నే నాలుగు వికెట్లతో బంగ్లాదేశ్ పతనాన్ని శాసించగా, కోల్ మెక్‌కోనిక్, ట్రెంట్ బౌల్ట్ రెండేసి వికెట్లు తీసారు. లూకీ ఫెర్గూసన్, రచిన్ రవీంద్ర తలో వికెట్



తీసారు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన న్యూజిలాండ్ 34.5 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 175 పరుగులు చేసి సునాయాసంగా విజయాన్నందుకుంది. విల్‌యంగ్, హెన్రీ నికోల్స్ హాఫ్ సెంచరీలతో రాణించారు. బంగ్లాదేశ్ బౌలర్లలో షోరిపుల్ ఇస్లామ్ రెండు వికెట్లు తీయగా నసుమ్ అమ్మద్ తలో వికెట్ తీసారు. హాఫ్ సెంచరీతో పాటు రెండు కీలక క్యాచ్‌లు అందుకున్న విల్ యంగ్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ దక్కగా హెన్రీ నికోల్స్‌కు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డు వరించింది. ఈ సిరీస్ తొలి వన్డే వర్షం కారణంగా రద్దవగా రెండో వన్డేలో న్యూజిలాండ్ 86 పరుగుల తేడాతో గెలుపొందింది. బంగ్లాదేశ్ నుంచి నేరుగా న్యూజిలాండ్ వన్డే ప్రపంచకప్ కోసం భారత్‌కు రానుంది. శుక్రవారం హైదరాబాద్‌లోని ఉప్పల్ మైదానం వేదికగా పాకిస్థాన్‌తో ప్రపంచకప్ వామప్ మ్యాచ్ ఆడనుంది. ఉప్పల్‌లో జరగనున్న ఈ మ్యాచ్‌కు ప్రేక్షకులకు అనుమతి లేదు. వినాయక నిమజ్జనం నేపథ్యంలో సెక్యూరిటీ కల్పించలేమని పోలీసులు సమాచారం ఇవ్వడంతో హెచ్‌సిఎ ప్రేక్షకులు లేకుండా మ్యాచ్ నిర్వహించేందుకు సిద్ధమైంది. కేన్ విలియమ్సన్ సారథ్యంలోనే న్యూజిలాండ్ వన్డే ప్రపంచకప్ బరిలోకి దిగనుంది. బంగ్లాదేశ్ పర్యటనకు దూరంగా ఉన్న అతను భారత్‌లో జట్టుతో కలవనున్నాడు. న్యూజిలాండ్ వరల్డ్ కప్ టీమ్: కేన్ విలియమ్సన్, ట్రెంట్ బౌల్డ్, మార్క్ చాప్‌మన్, డెవాన్ కాన్వే, లాకీ ఫెర్గూసన్, మ్యాట్ హెన్రీ, టామ్ లాథమ్, డారిల్ మిచెల్, జిమ్మీ నీషమ్, గ్లేన్ ఫిలిప్స్, రచిన్ రవీంద్ర, మిచెల్ సాంట్నర్, ఇష్ సోదీ, టీమ్ సౌథీ, విల్‌యంగ్.




# ఆసియా క్రీడల్లో భారత్‌కు మరో స్వర్ణం

## ఈక్వస్ట్రియన్‌లో బంగారు పతకం

**హాంగ్‌ఝౌ:** ఆసియా క్రీడల్లో ఈక్వస్ట్రియన్ విభాగంలో భారత్ బంగారు పతకం సాధించింది. 41 యేళ్ల తర్వాత తొలిసారి ఈక్వస్ట్రియన్‌లో భారత్ బంగారు పతకం కైవసం చేసుకోవడం గమనార్హం. సుదీప్తి హాజెలా, హృదయ్ విపుల్, అనూష్ గార్వాలా, దివ్యకృతి సింగ్‌లతో కూడిన భారత బృందం ఈక్వస్ట్రియన్‌లో భారత్‌కి నాలుగో గోల్డ్‌మెడల్. మిగిలిన మూడు బంగారు పతకాలు 1982 ఆసియా క్రీడల్లో గెలుచుకోవడం విశేషం. మరోవైపు సెయిలింగ్‌లో భారత్ పతకాలవేట కొనసాగుతోంది. ఇప్పటికే సెయిలింగ్‌లో నేహా ఠాకూర్ రజత పతకం గెలుచుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు సెయిలింగ్‌లోనే మరో రెండు పతకాలు భారత్ ఖాతాలో చేరాయి. పురుషుల విభాగంలో రెండు కాంస్య పతకాలు దక్కాయి. ఎబాద్ అలీ ఆర్‌ఎస్ ఎక్స్ కేటగిరీలో విష్ణు శరవణన్ ఐఎల్‌సిఎ విభాగంలో విష్ణు శరవణన్ కాంస్య పతకాలు సాధించారు. భారత బాక్సర్ సచిన్ అదరగొట్టేశాడు. దీంతో రెండో రౌండ్‌లోకి ఎంటరయ్యాడు. 57 కేజీల విభాగంలో ఇండోనేషియాకు చెందిన అస్రి ఉదిన్‌పై 5,0 ఆధిక్యంతో విజయం సాధించాడు. ఇక 92 కేజీల విభాగంలో 16వ రౌండ్‌లో కర్గిస్తాన్ బాక్సర్ ఒమురిబెక్‌తో భారత బాక్సర్ నరేంద్ర తలపడేందుకు సిద్ధమవుతున్నాడు. మరోవైపు ఈ స్పోర్ట్స్‌లో భారత ద్వయం అయాన్ బిస్వాస్, మయాంక్ అగర్వాల్ స్ట్రీట్ ఫైటర్ నాకౌట్ రౌండ్ల నుంచి ఎలిమినేట్ అయ్యారు. టెన్నిస్‌లో సుమిత్ నగల్ మూడో రౌండ్‌లో తలపడుతున్నారు.

# వన్డే ప్రపంచకప్ జట్టును ప్రకటించిన శ్రీలంక

## స్టార్ ఆల్‌రౌండర్ దూరం

**కొలంబో:** శ్రీలంక ఎట్టకేలకు వన్డే ప్రపంచకప్ జట్టును ప్రకటించింది. మరో రెండు రోజుల్లో గడువు ముగుస్తుందనగా డాసున్ శనక కెప్టెన్‌గా 15 మందితో కూడిన జట్టు వివరాలను వెల్లడించింది. కుశాల్ మెండిస్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. చమిక కరుణరత్నెను ట్రావెలింగ్ రిజర్వ్‌గా ఎంపిక చేశారు. తొడ కండరాల గాయంతో బాధపడుతున్న ఆల్‌రౌండర్ వానిందు హసరంగను వన్డే ప్రపంచకప్ జట్టుకు ఎంపిక చేయలేదు. శ్రీలంక ప్రీమియర్ లీగ్‌లో గాయపడిన అతడు త్వరలో శస్త్రచికిత్స చేయించుకునే అవకాశముంది. హసరంగ లేకపోవడం శ్రీలంకకు గట్టిదెబ్బగానే చెప్పవచ్చు. ప్రపంచకప్ క్వాలిఫయర్స్‌లో అతడు 7 మ్యాచుల్లో 22 వికెట్లు పడగొట్టి లంక ప్రపంచకప్‌కు అర్హత సాధించడంలో కీలకపాత్ర పోషించాడు. పేసర్ దుష్మంత చమీరా భుజం గాయం నుంచి ఇంకా కోలుకోకపోవడంతో వరల్డ్ కప్‌కు దూరమయ్యాడు. ఇదిలా ఉండగా ప్రపంచకప్‌లో పోటీపడే 10 జట్లతో ఇప్పటివరకు శ్రీలంకతో కలిపి తొమ్మిది దేశాలు తమ జట్లను ప్రకటించాయి. బంగ్లాదేశ్ ఒక్కటే ఇంకా జట్టును ప్రకటించలేదు. సెప్టెంబరు 28 వరకు గడువు ఉంది. డాసున్ శనక, కుశాల్ మెండిస్, కుశాల్ పెరీరా, పాథుమ్ నిశాంక, దిముత్ కరుణరత్నె, సదీర సమరవిక్రమ, చరిత్ అసలంక, ధనంజయ డి సిల్వా, దుషన్ హేమంత, మహీశ్ తీక్షణ, దునిత్ వెల్లలాగె, మతీశా పతిరన, లహిరు కుమార, దిల్షాన్ మధుశంక.

# నం.1 ర్యాంక్‌తో మాకు కొమ్ములు రాలేదు

## - కెప్టెన్ రోహిత్ శర్మ

**రాజ్‌కోట్:** వన్డే ప్రపంచకప్ ముందు టీమిండియా నెంబర్ వన్ ర్యాంక్ అందుకోవడం సానుకూలాంశమని కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు. అయితే ఈ నెంబర్ వన్ ర్యాంక్‌తో జట్టుకు ఒరిగేదేమే లేదని, ప్రస్తుత కాలంలో ఉంటూ మంచి క్రికెట్ ఆడితేనే విజయం దక్కుతుందని అభిప్రాయపడ్డాడు. నెంబర్ వన్ ర్యాంక్‌తో తమకు ఏం కొమ్ములు రాలేదని పరోక్షంగా వెల్లడించాడు. ఆస్ట్రేలియాతో మూడో వన్డే నేపథ్యంలో మంగళవారం మీడియాతో మాట్లాడిన రోహిత్ శర్మ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. ప్రస్తుతం తమ జట్టులో 13 మంది ఆటగాళ్లే అందుబాటులో ఉన్నారని చెప్పిన రోహిత్ శర్మ అనారోగ్యం, వ్యక్తిగత కారణాలతో చాలా మంది ఆటగాళ్లు చివరి వన్డేకు దూరమయ్యారని తెలిపాడు. మా జట్టులో కొందరు అస్వస్థతకు గురయ్యారు. మరికొందరు వ్యక్తిగత కారణాలతో ఇంటికివెళ్లారు. కొందరికి ప్రపంచకప్ నేపథ్యంలో రెస్ట్ ఇచ్చాం. దాంతో మూడో వన్డేకు 13 మంది ఆటగాళ్లు మాత్రమే అందుబాటులో ఉన్నారు. రవిచంద్రన్ అశ్విన్ సీనియర్ ప్లేయర్. అతని అనుభవాన్ని ఉపయోగించుకునేందుకు మేం ఎప్పుడూ సిద్ధం ఉంటాం. అతను అద్భుతంగా బౌలింగ్ చేస్తున్నాడు. బౌలింగ్‌లో వేరియేషన్స్ కూడా చూపిస్తున్నాడు. అవకాశం ఉంటే అతను ప్రపంచకప్ జట్టులోకి రావచ్చు. ప్రపంచకప్ టోర్నీకి బ్యాకప్స్ కూడా సిద్ధంగా ఉండటం మాకు కలిసొచ్చే అంశం. మెగా టోర్నీకి ముందు నెంబర్ వన్ ర్యాంక్ అందుకోవడం టీమిండియాకు సానుకూలాంశం. అయితే దీని వల్ల జట్టుకు ఒరిగేదీ ఏం లేదు. ప్రస్తుత కాలంలో ఉంటూ మంచి క్రికెట్ ఆడితేనే విజయం దక్కుతుంది. నెంబర్ ట్యాగ్‌తో వచ్చే ఉపయోగం ఏం లేదు అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు. ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్‌ను



ఇప్పటికే 2,0తో కైవసం చేసుకున్న టీమిండియా క్లీన్ స్వీప్‌పై కన్నేసింది. చివరి వన్డేలో విజయం సాధించి సిరీస్‌ను 3,0తో క్లీన్ స్వీప్ చేస్తే టీమిండియా అరుదైన ఘనతను సొంతం చేసుకుంటుంది. ఆసీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన జట్టుగా చరిత్రకెక్కుతుంది. తొలి రెండు వన్డేలకు దూరంగా ఉన్న రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి ఈ మ్యాచ్‌తో రీఎంట్రీ ఇవ్వనుండగా శుభ్‌మన్‌గిల్, మహ్మద్ షమీ, శార్దూల్ ఠాకూర్, హార్దిక్ పాండ్యాలకు రెస్ట్ ఇచ్చారు. రుతురాజ్ గైక్వాడ్ సైతం వ్యక్తిగత కారణాలతో ఇంటికి వెళ్లిపోయాడు. దాంతో 13 మంది ఆటగాళ్లు మాత్రమే ఈ మ్యాచ్‌కు అందుబాటులో ఉన్నారు.



# 10 వేల మంది ఉన్న స్టేడియంలో పోయిన ఫోన్

## అయినా కనిపెట్టిన వలంటీర్లు

**హాంగ్‌ఝౌ:** పోగొట్టుకున్న ఫోన్ దొరకడం అంటే చాలా కష్టమే! అదీనూ స్విచాఫ్ చేసిన ఫోన్ రద్దీ ప్రదేశాల్లో పోతే ఇక దానిపై ఆశలు వదులుకోవాల్సిందే. చైనాలోని హాంగ్‌ఝౌలో జరుగుతున్న ఆసియా క్రీడల్లో ఓ క్రీడాకారిణికి ఇలాంటి పరిస్థితే ఎదురైంది. 10వేల మంది ఉన్న స్టేడియంలో ఆమె తన మొబైల్ ఫోన్ పోగొట్టుకుంది. అయితే అదృష్టమేమంటే ఆ ఫోన్ ఆమెకు దొరికింది. ఆసియా గేమ్స్ వాలంటీర్లు ఎంతో కష్టపడి 24 గంటల్లోనే ఆమె ఫోన్‌ను కనిపెట్టేశారు. హాంకాంగ్‌కు చెందిన 12 యేళ్ల చెస్ క్రీడాకారిణి లియు తియాన్ యి హాంగ్‌ఝౌలో జరుగుతున్న ఆసియా క్రీడల్లో పాల్గొంది. టోర్నీలో పాల్గొనేందుకు స్టేడియంకు వచ్చిన లియు తన ఫోన్‌ను పోగొట్టుకుంది. పైగా అది స్విచ్ఛాఫ్ చేసి ఉంది. దీంతో ఈ విషయాన్ని నిర్వాహకులకు చెప్పింది. దీంతో టోర్నీలు పూర్తయిన తర్వాత వలంటీర్లు ఫోన్ కోసం వెతికారు. 10వేల సీట్ల సామర్థ్యం, 5,23000 చదరపు మీటర్ల విస్తీర్ణం గల స్టేడియంలో అణువణువు గాలించారు. సీట్ల వద్ద ఏర్పాటు చేసిన వేలాది వ్యర్థాల బ్యాగుల్లో రాత్రంతా వెతికారు. చివరకు ఓ బ్యాగులో లియు ఫోన్‌ను గుర్తించి ఆమెకు అందచేశారు. ఈ విషయాన్ని ఆసియా గేమ్స్ తన అధికారిక ఖాతాలో వెల్లడించింది. అసాధ్యమనుకున్న ఈ పనిని తమ వాలంటీర్లు 24 గంటల్లోనే పూర్తి చేసి ఆ క్రీడాకారిణి ఫోన్‌ను కనిపెట్టారని వారిని ప్రశంసించింది. ప్రస్తుతం ఈ పోస్టు సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. సెప్టెంబరు 23 నుంచి మొదలైన ఆసియా క్రీడలు అక్టోబరు 8వ తేదీ వరకు కొనసాగనున్నాయి. 45 దేశాల నుంచి దాదాపు 12 వేల మందికిపైగా అథ్లెట్లు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. ఈ మెగా టోర్నీలో భారత్ పతకాల వేట కొనసాగిస్తోంది.

# వాణిజ్యం


# 10వేల కోట్లకుపైగా విదేశీ నిధుల ఉపసంహరణ!

**ముంబై, సెప్టెంబరు 26:** భారత్ ఈక్విటీల నుంచి విదేశీ ఇన్వెస్టర్లు డబ్బులు వెనక్కి తీసుకుంటున్నారు. సెప్టెంబరు మొదటి మూడు వారాల్లోనే విదేశీ పోర్ట్ ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పిఐ) మన మార్కెట్ల నుంచి రూ.10వేల కోట్లకుపైగా నిధులను ఉపసంహరించుకున్నారు. అమెరికాలో వడ్డీ రేట్లు పెరగడం, మాంద్యం భయాలు, దేశీయంగా కంపెనీల షేర్లు ప్రీమియంలో ఉండడం వంటి అంశాలు ఎఫ్‌పిఐ అమ్మకాలకు కారణం. గడచిన ఆరు నెలల్లో మార్చి నుంచి ఆగస్టు మధ్య ఎఫ్‌పిఐలు వరుసగా కొనుగోళ్లను కొనసాగించారు. ఈ మధ్య కాలంలో మొత్తం రూ.1.74 లక్షల కోట్లకు విదేశీ ఇన్వెస్టర్లు పెట్టుబడి పెట్టారు. భారత్ ఆర్థిక వృద్ధిలో అవకాశాలు, షేర్లు ఆకర్షణీయంగా ఉండడం, ప్రభుత్వ సంస్కరణలు విదేశీ పెట్టుబడులకు మద్దతిస్తున్నాయి. ఇటీవల కొంత అమ్మకాల ధోరణి కనిపించినప్పటికీ వచ్చే నెలలో విదేశీ పెట్టుబడులు తిరిగి ఈక్విటీల్లోకి వస్తాయని కూడా గణాంకాలు వెల్లడించాయి. తాజా డిపాజిటరీ గణాంకాల ప్రకారం, సెప్టెంబరులో ఇప్పటి వరకు రూ.10,164 కోట్ల విదేశీ నిధులు బయటకు వెళ్లాయి. గత వారంలో ఎఫ్‌పిఐలు రూ.4,700 కోట్లకుపైగా ఉపసంహరించబడ్డాయి. దీంతో ఈ యేడాది ఇప్పటి వరకు భారత్ ఈక్విటీల్లోకి వచ్చిన మొత్తం నిధులు రూ.1.25 లక్షల కోట్లుగా ఉన్నాయి. డెట్ మార్కెట్లోకి రూ.28,476 కోట్లకు చేరాయి. ముఖ్యంగా విదేశీ ఇన్వెస్టర్లు మైనింగ్, ఎనర్జీ, సర్వీసెస్, ఆయిల్, టెలి కమ్యూనికేషన్ రంగాల నుంచి నిధులు వెనక్కి తీసుకున్నారు. ఫైనాన్స్, కేపిటల్ ఫుడ్స్, కన్స్యూమర్ సర్వీసెస్, ఐటి, రియాల్టీ రంగాల్లో కొనుగోళ్లు జరిగాయి.



# ఎక్స్ డివిడెండ్ స్టాక్‌గా 'మహారాష్ట్ర స్కూటర్స్'!

**ముంబై, సెప్టెంబరు 26:** ఇంతకు ముందు కరోనాతో అనేక వ్యాపారాలు కుదేలైనప్పటికీ, ప్రస్తుతం మంచి రాబడులను ప్రకటిస్తున్నాయి. దీంతో తమ పెట్టుబడిదారులకు కూడా తాము సంపాదించిన లాభాలను చాలా కంపెనీలు పంచుతూ వారిని ధనవంతులుగా మార్చేస్తున్నాయి. ఈ క్రమంలోనే మహారాష్ట్ర స్కూటర్స్ కంపెనీ ఇన్వెస్టర్లకు అతిపెద్ద గుడ్‌న్యూస్ అందించింది. దీంతో ఈ కంపెనీ షేర్లపై పందెం కాసిన ఇన్వెస్టర్లు సంతోషంలో ఉన్నారు. కంపెనీఒక్కో షేరుపై రూ.110 డివిడెంట్ రూపంలో చెల్లించాలని నిర్ణయించింది. రానున్న వారం స్టాక్ మార్కెట్లలో కంపెనీ ఎక్స్ డివిడెంట్ స్టాక్‌గా ట్రేడ్ అవుతోంది. అందుకే చాలా మంది ఇన్వెస్టర్లు ఈ స్టాక్‌పై దృష్టి పెట్టారు. మహారాష్ట్ర స్కూటర్స్ రూ.10 ఫేస్ వాల్యూ కలిగిన ఒక్కో షేరుపై 1100 శాతం డివిడెండ్ చెల్లించాలని నిర్ణయించింది. అంటే అర్హులైన షేర్ హోల్డర్లకు ఒక్కో స్టాక్‌పై రూ.110 డివిడెండ్ అందనుంది. దీనికోసం కంపెనీ సెప్టెంబరు 15, 2023ను రికార్డు తేదీగా ప్రకటించింది. అంటే ఈ తేదీ నాటికి కంపెనీ రికార్డు బుక్‌లో పేరు ఉన్న ఏ పెట్టుబడిదారుడైనా ఒక్కో షేరుపై రూ.110 లాభాన్ని పొందుతారు. గత నెలలో కంపెనీ షేరు ధర దాదాపు 21శాతానికిపైగా పెరిగాయి. అదే 6 నెలల క్రితం ఈ కంపెనీలో షేర్లను కొనుగోలు చేసిన ఎవరైనా పెట్టుబడి దారులు ఇప్పటి వరకు తమ హోల్డింగ్‌లో 82శాతం లాభం పొందారు. ప్రస్తుతం కంపెనీ తన యేడాది గరిష్టస్థాయి అయిన రూ.7,799కి సమీపంలో ట్రేడయింది.




# స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ వేళల్లో మార్పులు!


**ముంబై, సెప్టెంబరు 26:** భారత్ స్టాక్ మార్కెట్లను అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానం చేసే దిశగా అడుగులు పడుతున్నాయి. ఈ క్రమంలో అనేక కీలక మార్పులకు మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబి శ్రీకారం చుడుతోంది. ప్రస్తుతం దేశంలో స్టాక్ మార్కెట్లపై అవగాహన పెరగడంతో చాలా మంది పెట్టుబడులు పెడుతున్నారు. దీనికి తోడు స్టాక్ మార్కెట్లో ట్రేడింగ్ రోజురోజుకు పెరుగుతోంది. కరోనా కాలం నుంచి ట్రేడర్ల సంఖ్య విపరీతంగా పెరిగిన విషయం విదితమే. అందుకే మార్కెట్ రెగ్యులేటర్ స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌లో భారీ మార్పులు చేయడానికి సన్నద్ధమవుతోంది. ఈ క్రమంలో దేశంలోని అతిపెద్ద స్టాక్ ఎక్ఛేంజీ ఎన్ఎస్ఇ తన ఎఫ్అండ్ఒ ట్రేడింగ్ సమయాన్ని పొడిగించే పనిలో ఉంది. ఈ ప్లాన్ అమలైతే ఎఫ్అండ్ఒ ఇన్వెస్టర్లు రోజులో ఎక్కువ గంటలు ట్రేడింగ్ చేయవచ్చు. నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ అర్థరాత్రి వరకు ట్రేడింగ్ అనుమతించవచ్చని తెలుసోతనంది. ప్రస్తుతం మార్కెట్లు ఉదయం 9.15 నుంచి మధ్యాహ్నం 3.30 గంటల వరకు ఈక్విటీ, డెరివేటివ్ సెగ్మెంట్లలో ట్రేడింగ్ జరుగుతున్నాయి. అయితే ఈ వేళల తర్వాత సాయంత్రం 6-9 వరకు



5 గంటల వరకు కొనసాగించేందుకు వీలుగా సెబి ఇప్పటికే నిబంధనలను రూపొందించింది. సాయంత్రం వేళల్లో ట్రేడింగ్ గురించి కొన్ని నెలలుగా బ్రోకర్లు, ఇతరులతో ఎన్ఎస్ఇ చర్చలు జరిపింది. ఈ క్రమంలో సాయంత్రం సెషన్‌లో నిఫ్టీ, బ్యాంకు నిఫ్టీతో పాటు ఎఫ్అండ్ఒను అనుమతించాలని ప్రతిపాదించింది. ట్రేడింగ్ చేయవచ్చని ఎన్ఎస్ఇ సెబి ముందు ప్రతిపాదన ఉంచింది. నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ ప్రారంభ సమయాన్ని అర్థరాత్రి వరకు పొడిగించవచ్చని నివేదికలు చెబుతున్నాయి. అంటే ఎన్ఎస్ఇ ఎఫ్అండ్ఒ ట్రేడింగ్ సెషన్‌లో రాత్రి 11:30 వరకు పొడిగించాలని ఆలోచిస్తోంది. ఎన్ఎస్ఇ తన ప్రతిపాదనను ఆమోదం కోసం సెబికి పంపినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఎఫ్అండ్ఒ ట్రేడింగ్‌ను రాత్రి 11:55 వరకు, స్టాక్ ట్రేడింగ్‌ను సాయంత్రం

# అక్టోబర్‌లో బ్యాంకు సెలవులు ఇవే..

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** బ్యాంకులతో కస్టమర్లకు ఎప్పుడూ ఏదోక పని ఉంటుంది. పెద్ద మొత్తంలో డబ్బులు డిపాజిట్ చేయడం లేదా విత్ డ్రా చేసుకోవడం, ఏదైనా లోన్ తీసుకోవడం, చెక్ డిపాజిట్ చేయడం లాంటి పనుల కోసం బ్యాంకులకు ఖాతాదారులు తప్పనిసరిగా వెళ్లాల్సి ఉంటుంది. ఇలాంటి సమయంలో బ్యాంకులకు ఏ రోజులు సెలవులు ఉంటాయనేది ముందుగానే తెలుసుకోవడం మంచిది. దీని వల్ల ముందే జాగ్రత్త పడి నగదు లావాదేవీలు నిర్వహించుకోవడంతో పాటు సమయం ఆదా అవుతుంది. ప్రాంతాలను బట్టి బ్యాంకు సెలవులు మారుతూ ఉంటాయి. ప్రాంతీయ పండుగలను బట్టి రాష్ట్రాల వారీగా బ్యాంకు సెలవులు వేర్వేరుగా ఉంటాయి. మొత్తం 15 రోజుల పాటు అక్టోబర్‌లో బ్యాంకులు మూతపడనున్నాయి. శనివారం, ఆదివారంతో పాటు గాంధీ జయంతి, దసరా, దుర్గాష్టమి సందర్భంగా బ్యాంకులకు సెలవులు ఉండనున్నాయి. ఏయే రోజులు బ్యాంకులు మూతపడతాయనేది ఇప్పుడు తెలుసుకుందాం. తెలుగు రాష్ట్రాల్లో అక్టోబర్‌నెలలో 10 రోజుల పాటు బ్యాంకులు మూతపడనున్నాయి. అక్టోబర్ 2 గాంధీ జయంతి, అక్టోబర్ 22 దుర్గాష్టమి, అక్టోబరు 24 దసరా సందర్భంగా బ్యాంకులకు సెలవులు ప్రకటించగా, అక్టోబరు 1, 8, 15, 22, 29వ తేదీలు ఆదివారాలు, అక్టోబరు 14 రెండో శనివారం, అక్టోబరు 28 నాలుగో శనివారం సందర్భంగా బ్యాంకులకు సెలవు.




# అకౌంటెంట్ల స్థానాలను భర్తీ చేయనున్న కృత్రిమ మేధ!

**ముంబై, సెప్టెంబరు 26:** ఇటీవల టెక్ రంగంలో ఎక్కువగా వింటున్న పదం కృత్రిమ మేధ( ఏఐ). ముఖ్యంగా ఈ కొత్త టెక్నాలజీ కారణంగా ఉద్యోగాలు పోతాయనే ఆందోళన ఎక్కువ మంది నుంచి వినిపించింది. ఇదే సమయంలో ఏఐ కారణంగా ఉత్పాదకత పెరుగుతుందని, కొత్త ఉపాధి అవకాశాలు ఉంటాయని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నారు. అయితే ఇప్పటివరకు ఏఐ వల్ల కొన్ని రకాల ఉద్యోగాలు ప్రభావితం అవుతాయని నిపుణులు అభిప్రాయపడ్డారు. తాజాగా ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన ఆడిటర్లు, అకౌంటెంట్లు ఏఐ కారణంగా ఉద్యోగాలను కోల్పోయే ప్రమాదం ఉందని కేంద్ర ఆర్థిక కార్యదర్శి టివి సోమనాథన్ తెలిపారు. ఆడిటర్లు, అకౌంటెంట్లు చేసే పనిని ఏఐ వేగంగా చేయగలదని ఆయన పేర్కొన్నారు. వ్యాపార కార్యకలాపాల్లో ఆటోమేషన్‌ను ఏఐ మరింత శక్తివంతంగా మార్చగలదు. కాబట్టి ఆడిటర్లు, అకౌంటెంట్లు చేసే పనిని ఏఐ భర్తీ చేయగలదు. భారత్ ఆర్థికవ్యవస్థలోలన క్రెడిట్ రుణాల విస్తరణ భవిష్యత్తులో పెరగనుంది. ప్రస్తుతం దేశ జిడిపిలో ప్రైవేట్ రంగం 55శాతం క్రెడిట్‌ని కలిగి ఉంది. చైనాలో 180 శాతం ఉంది, అయితే ఇది ఆరోగ్యకరమైనదని చెప్పట్లేదు. జిడిపిలో క్రెడిట్ విస్తరణ పెట్టుబడుల వృద్ధిని వేగవంతం చేస్తుందని సోమనాథన్ వివరించారు. ఈ నేపథ్యంలో క్రెడిట్ విస్తరణ ద్వారా అకౌంటెంట్లకు డిమాండ్ మరింత వేగంగా పెరుగుతుందన్నారు. దేశంలో ఆదాయ పన్ను చెల్లింపుదారుల సంఖ్య పెరుగుతుండడం కూడా దీనికి దోహదం కానుందని ఆయన వెల్లడించారు.




# టాప్‌గేర్‌లో మేడ్ ఇన్ ఇండియా ఐఫోన్స్ విక్రయాలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** కొత్తగా రిలీజ్ అయిన ఐఫోన్ 15 అమ్మకాల్లో ఆపిల్ దూసుకుపోతోంది. భారత్‌లో కూడా తొలిసారిగా మేడ్ ఇన్ ఇండియా ఐఫోన్ విడుదల చేయడంతో సేల్స్ పీక్‌లో ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇదే జోరులో భారత్‌కు ఆపిల్ మరో శుభవార్తను అందించనుంది. ఇండియాలో కొత్తగా ఐఫోన్స్ తయారీ ప్రారంభించిన ఆపిల్, మరో 5 యేళ్లలో తన ఉత్పత్తిని ఐదు రెట్లు పెంచాలని యోచిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. తద్వారా గతేడాది 7 బిలియన్ డాలర్లు ఉన్న ప్రొడక్షన్‌ను ఏకంగా 40 బిలియన్ డాలర్లకు పెంచాలని ప్లాన్ చేస్తున్నట్లు చెప్పాయి. కంపెనీ టాప్ 5 మార్కెట్లలో భారత్ ఒకటి కావడం వల్ల కంపెనీ ఆ దిశగా ఆలోచిస్తూ ఉండవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం భారత్‌లో ఐఫోన్‌లను తయారు చేస్తున్న ఆపిల్, ఐప్యాడ్‌లు లేదా ల్యాప్‌టాప్‌ల ఉత్పత్తికి ప్రస్తుతమైతే ఎటువంటి ఆలోచన లేదని ఓ ప్రభుత్వాధికారి వెల్లడించారు. ఐటి హార్డ్‌వేర్‌కు సంబంధించిన పిఎల్ఐ స్కీమ్‌లో పార్టిసిపేట్ చేసే ప్రణాళికలు ప్రస్తుతం లేవన్నారు. వారి దృష్టి అంతా ఉత్పత్తిని పెంచడంపైనే కేంద్రీకరించినట్లు చెప్పారు. గత ఆర్థిక సంవత్సరంలో ఆపిల్ ప్రపంచవ్యాప్తంగా 191 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్‌లు, 38.36 బిలియన్ డాలర్ల విలువైన ఇతర వేరబుల్, ఇంటి ఉపకరణాలను విక్రయించింది. అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి 9 నెలల్లో ఐఫోన్ల అమ్మకాలు 4శాతం మేర 156.77 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. ఇక మిగిలిన ఇతర విభాగాల్లో కూడా స్వల్ప క్షీణత నమోదైంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.